Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

సోమవారం, డిసెంబర్ 16, 2024 | సంపుటి - 20 | సంచిక 77 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.




## అమెరికాకు మాజీ సీఎం కేసీఆర్!



హైదరాబాద్, డిసెంబర్ 15: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అమెరికా పర్యటనకు తొలిసారి వెళ్లనున్నారు. ఉద్యమ సమయంలోనే కాదు.. పదేళ్ల పాటు ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఏ రోజు ఆయన యూఎస్ వెళ్లిన దాఖలాలు లేవు. 2లో

# చర్చకు సిద్ధమా

## బీఆర్ఎస్ నేతలకు భట్టి విక్రమార్క సవాల్



**తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్, ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక అంశాలపై తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని భట్టి ధ్వజమెత్తారు.**

ఖమ్మం: బీఆర్ఎస్ పాలనలో రూ.7,11,911 కోట్ల అప్పులను తెలంగాణ ప్రజలకు మిగిల్చారని భట్టి ఆరోపించారు. వారి హయాంలో చేసిన అప్పులపై తాము ఎక్కడైనా చర్చకు సిద్ధమంటూ భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. పదేళ్లు దోచుకున్నారు.. గత ప్రభుత్వం చేసిన అప్పులకు సంబంధించి ఇప్పటివరకూ రూ.66,722 కోట్లు బ్యాంకులకు చెల్లించినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క వెల్లడించారు. మీరూ అప్పులు చేస్తున్నామని బీఆర్ఎస్ నేతలు మమ్మల్ని అంటున్నారు, వాళ్లు దోచుకోటానికి అప్పులు చేస్తే తాము ప్రజల కష్టాలు తీర్చేందుకు అప్పులు చేస్తున్నా మని ఆయన చెప్పారు. పదేళ్ల పాటు దోచుకున్న బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు తమ ప్రభుత్వంపై నేడు ఆరో పణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో ప్రభుత్వ హాస్టళ్లను పట్టించుకోలేదు కాబట్టే నేడు అవి దయనీయ పరిస్థితులు ఎదుర్కొంటున్నా ఓయని భట్టి మండిపడ్డారు. అది కాకుండా రూ.30 వేల కోట్లు.. రైతులకు ఇచ్చిన ప్రతి ఒక్క మాటనూ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని డిప్యూటీ సీఎం చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రైతులు ధాన్యం పండించారని వాటిని కొనుగోలు చేస్తున్నట్లు ఆయన చెప్పు కొచ్చారు. ఒక పక్క బీఆర్ఎస్ చేసిన అప్పులు కడుతూనే మరో పక్క రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ నేతలు రైతు బీమా పదేళ్లపాటు కట్ట కుండా వదిలేశారని, తాము ప్రతి ఒక్క రైతుకూ బీమా కట్టినట్లు చెప్పుకొచ్చారు. 2లో



## భక్తులతో పోటెత్తిన యాదగిరిగుట్ట

### స్వామివారి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు

### స్వామివారి నిత్యరాబడి రూ.57.65 లక్షలు

యాదాద్రి: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు రోజు కావడంతో శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి భక్తులు భారీగా తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆదివారం యాదగిరికొండ నిండిపోయింది. యాదగిరి కొండపైన, కొండ కింద పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా భక్తుల సందడి కనిపించింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రీసత్యనారాయణస్వామి వారి వ్రత పూజలలో భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. మిగతా 2లో

## డిగ్రీ అర్హతతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం

**సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్‌లో ఖాళీల భర్తీ**

**వివిధ విభాగాల్లో 179 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్**

**జనవరి 12 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచన**

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ సంస్థ సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ (సిడబ్ల్యుహెచ్‌సి)లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. మేనేజ్‌మెంట్ ట్రైనీ, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి సిడబ్ల్యుహెచ్‌సి దర ఖాస్తులు ఆహ్వానిస్తోంది. మొత్తం 179 పోస్టులను భర్తీ చేయనున్నట్లు సంస్థ ఈ సందర్భంగా తెలియజేసింది. 2లో

## తబలా వాయిద్య కారుడు జకీర్ హుస్సేన్ కన్నుమూత



హైదరాబాద్ : తబలా వాయిద్య కారుడు జకీర్ హుస్సేన్ (73) ఆదివారం కన్నుమూశారు. అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో లో గల ఓ దవాఖాన ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసీయూ) లో గుండె సంబంధ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మరణించారు. బీపీతో జకీర్ హుస్సేన్ బాధ పడుతున్నారని ఆయన మేనేజర్ తెలిపారు. ప్రముఖ తబలా వాయిద్యా కారుడు ఉస్తాద్ అల్లా రఖా పెద్ద కుమారుడే జకీర్ హుస్సేన్. 2లో

## కుంభమేళా భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు

ప్లాస్టిక్ రహితంగా కుంభమేళాగా జరుపుకోవాలి

యూపీ ప్రభుత్వ ఆహ్వానం మేరకు తాను పాల్గొంటాను 2లో

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

# తెలంగాణ అన్నీ రంగాల్లో తిరోగమిస్తోంది

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**తెలంగాణ ఆర్థికాభివృద్ధి తెలిపేందుకు రవాణా శాఖ ఆదాయం ఒక ముఖ్యమైన సూచీ అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజల ఆర్థిక పరిస్థితులు బాగుంటే బైకులు, కార్లే కాక ఇతర భారీ వాహనాల అమ్మకాలు, రిజిస్ట్రేషన్లలో వృద్ధి కనిపిస్తుందని ఆయన చెప్పారు.**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం అన్నీ రంగాల్లో తిరోగమిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కేసీఆర్ పాలనలో పదేళ్ల పాటు రాష్ట్రం అద్భుతంగా పురోగమించిందని ఆయన గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం నేడు సీఎం రేవంత్ రెడ్డి అనుభవరాహిత్యం, అసమర్థత, అవినీతి పాలన కలగలిసి రాష్ట్రం తిరోగమిస్తోందని కేటీఆర్ అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ప్రస్తావిస్తూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. కాంగ్రెస్ విఫలమైంది.. తెలంగాణ ఆర్థికాభివృద్ధి తెలిపేందుకు రవాణా శాఖ ఆదాయం ఒక ముఖ్యమైన సూచీ అని కేటీఆర్ చెప్పారు. ప్రజల ఆర్థిక పరిస్థితులు బాగుంటే బైకులు, కార్లే కాక ఇతర భారీ వాహనాల అమ్మకాలు, రిజిస్ట్రేషన్లలో వృద్ధి కనిపిస్తుందని ఆయన చెప్పారు. కానీ తెలంగాణలో నేడు రిజిస్ట్రేషన్లు తగ్గి, ఆదాయం తిరోగమనంలో ఉందని ఆయన చెప్పుకొచ్చారు. పొరుగున ఉన్న ఐదు రాష్ట్రాలూ ఈ ఏడాది రవాణా శాఖ ఆదా యంలో 8 నుంచి 32 శాతం వృద్ధిని నమోదు చేశాయని కేటీఆర్ తెలిపారు. 2లో

# బిఆర్ఎస్ పాలనకు చరమగీతం

## ప్రజా పాలనకు పట్టం

## టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్




**నాటి పెత్తందారు బిఆర్ఎస్ ప్రభుత్వంతో విసిగిపోయిన ప్రజలు వారి పాలనకు చరమగీతం పాడినా కెసిఆర్‌లో గానీ, ఆయన కుటుంబ సభ్యులు, పార్టీ నేతల్లో కానీ, ఎలాంటి మార్పు రాలేదని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు.**

హైదరాబాద్: ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడితే ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు అసత్యాలను ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇదే పంథాలో సాగితే ప్రజలు మీకు తగిన సమయంలో తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలపై స్పష్టత ఇచ్చేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు ఆదివారం మహేశ్‌కుమార్ గౌడ్ బహిరంగ లేఖ రాశారు. తిమ్మిని బమ్మిని చేసిసిఎంగా అందల మెక్కారు తెలంగాణలో మొదటి ముఖ్యమంత్రిగా దళితు డిని చేస్తానని చెప్పి తిమ్మిని బమ్మిని చేసి మీరే సిఎంగా అందలమెక్కారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదం తో ఉద్యమించిన మీరు పీఠమెక్కాక మాయ మాటలతో పాలించారు. కుటుంబ పాలన సాగిస్తూ రాష్ట్రాన్ని మీ కుటుంబ సభ్యుల కబంధ హస్తాల్లో బంధించి, మీరు చేసిన అరాచకాన్ని ప్రజలు ఎన్నటికీ మరవలేరు. జాబ్ క్యాలండర్ ఇచ్చిన ఘనత మాదే.. 2లో

# పాట ఉన్నంత కాలం గద్దర్ సజీవంగా ఉంటారు

## సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



హైదరాబాద్ : పాట ఉన్నంత కాలం గద్దర్ సజీవంగా ఉంటారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో గద్దర్ రచనల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హరీశ్‌రావు హాజరై మాట్లాడుతూ.. గద్దర్ అన్నది అర్ధ శతాబ్దపు పోరాట మన్నారు. పదవులకోసం ఆశ పడకుండా తన తండ్రి పోరాటాన్ని, చరిత్రను రేపటి భావి తరానికి అందించ డానికి మంచి ప్రయత్నాన్ని సూర్యం తీసుకున్నారని అభినందించారు. దశాబ్దాల్లో జరిగిన ప్రతి పోరాటంలో గద్దరన్న ఉన్నారన్నారు. విప్లవ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం, దళిత ఉద్యమం ప్రతి దాంట్లో న్యాయం వైపున నిలిచి అన్యాయాన్ని ప్రశ్నించారన్నారు. మలిదశ ఉద్యమంలో గద్దర్ అన్నను కలిసే అదృష్టం కలిగిందని.. వంద ఉపన్యాసాల సారం గద్దరన్న ఒక్క పాట ద్వారా చెబుతారన్నారు. మిగతా 2లో

# తెలంగాణ అన్నీ రంగాల్లో తిరోగమిస్తోంది

కానీ తెలంగాణ ఒక్కటే గతేడాది కంటే తక్కువ వృద్ధిని నమోదు చేయడం రాష్ట్రంలోని విఫల ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతోందని మాజీ మంత్రి అన్నారు. రేవంత్ రెడ్డి ఉద్దేశం అదే.. సీఎం రేవంత్ రెడ్డి పాలన గాలికొదిలేసి కక్షసాధింపు చర్యలకే పూర్తి సమయం కేటాయించారని ఆరోపించారు. అలాంటప్పుడు ఫలితాలు ఇలా కాక మరెలా ఉంటాయంటూ ఆయన మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి మానసికస్థితి రోజురోజుకూ దిగజారుతోందని మాజీ మంత్రి కేటీఆర్ చురకలు అంటించారు. బ్యాగు నిండా నోట్ల కట్టలతో పట్టుబడి జైలు జీవితం అనుభవించిన తర్వాత, అందరూ అదే అనుభవించాలనే ఉద్దేశంతో ఆయన ఉన్నారని కేటీఆర్ చెప్పారు. జైలుకు పంపిస్తారా? గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన పథకంపైన, తమ కంపెనీ కార్యకలాపాలపైన ఆ పథకం ప్రభావాన్ని వ్యక్తపరిచినందుకు ఎల్ అండ్ టీ సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ని జైలుకు పంపిస్తానంటూ రేవంత్ రెడ్డి మాట్లాడటాన్ని కేటీఆర్ ఖండించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన సంస్థల అధిపతులను జైలుకు పంపిస్తానంటూ ముఖ్యమంత్రి బెదిరింపులకు పాల్పడటం ఏంటని మాజీ మంత్రి ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంలో చేసిన వ్యాఖ్యలు దిగజారుతున్న ఆయన మానసిక స్థితికి అద్దం పడుతున్నట్లు కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇలాంటి నిర్లక్ష్యమైన వ్యాఖ్యలతో పరిశ్రమలకు ఆయన ఏ సందేశం పంపుతున్నారని ప్రశ్నించారు. ఇదేనా రాహుల్ గాంధీ దేశంలో పెట్టుబడులను ఆకర్షించడానికి తమ పార్టీ ముఖ్యమంత్రులకు నేర్పించిన గొప్ప వ్యూహం అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు.

# చర్చకు సిద్ధమా

రైతు రుణమాఫీ కాకుండా రూ.30 వేల కోట్లు ఇప్పటికి వరకూ ఖర్చు చేసినట్లు భట్టి వెల్లడించారు. విద్యుత్ బిల్లులు చెల్లించలేదు..! రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ కోసం ప్రతి నెలా రూ.11,270 కోట్ల బిల్లులు కడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యుత్ బిల్లులు కట్టకుండా వదిలేశారని, నిబద్ధత కమిట్మెంట్‌తో తాము పని చేస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. డిసెంబర్ 28న భూమిలేని నిరుపేదలకు రూ.12 వేలు అందజేయబోతున్నట్లు భట్టి వెల్లడించారు. వారిలా గాలి మాటలు మాట్లాడి ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు తాము మాట్లాడమని అన్నారు. వారు తమ సోషల్ మీడియాలో తప్పుడు రాతలు రాసినంత మాత్రానా ప్రజలు నమ్మరని ఆయన చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల కింద ప్రతి ఇంటికీ రూ.5 లక్షలు ఇవ్వబోతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి వెల్లడించారు.

# పాట ఉన్నంత కాలం గద్దర్ సజీవంగా ఉంటారు

చాలా సామాన్య పదాలతో ప్రజల హృదయాలల్లోకి చేరే విధంగా గద్దరన్న పాటలు ఉంటాయన్నారు. గద్దరన్న భౌతికంగా మన మధ్య లేకపోయిన పాట ఉన్నన్ని రోజులు గద్దరన్న సజీవంగానే ఉంటారని.. పొడుస్తున్న పొద్దుమీద పాట తెలంగాణ ఉద్యమాన్ని, సమాజాన్ని ఉద్రుతలూగించి ప్రజల్లో చైతన్యాన్ని నింపిందన్నారు. 2008లో తెలంగాణ కోసం రాజీనామా చేసిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎంపీలపై తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి అభ్యర్థులను పెట్టాలని నిర్ణయిస్తే అది తప్పని వాదించిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి, కేసీఆర్‌కు అండగా గద్దర్ నిలబడ్డారనన్నారు. తూప్రాన్‌లో నీళ్లులేవు, హల్దీ వాగులో నుంచి వాటిక చెరువుకి లిఫ్ట్ పెట్టాలని గద్దర్ కోరితే ఎనిమిది నెలల్లోనే పూర్తి చేసి.. ఆయనతోనే ప్రారంభించామన్నారు. తెలంగాణ వచ్చాక జీహెచ్ఎంసీ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని గద్దర్ లేఖ రాస్తే వారికి వెంటనే ఒక్క సంతకంతో జీతాలు కేసీఆర్ పెంచారని.. అది గద్దర్‌కు కేసీఆర్ ఇచ్చిన గౌరవమన్నారు. సిద్దిపేటలో గద్దరన్న విగ్రహం పెట్టడం మాకు చాలా గౌరవమని.. పెట్టించే బాధ్యత నాది అంటూ హామీ ఇచ్చారు. గద్దరన్న జీవిత చరిత్ర పైన ఒక డాక్యుమెంటరీ తీస్తే తాను సహకారం అందిస్తానన్నారు. స్వతంత్రం వచ్చి ఇన్ని ఏళ్లు అవుతున్నా ఇంకా సమాజంలో అసమానతలు ఉన్నాయన్నారు. అవి చెరిపేయాలంటే గద్దరన్న ఆలోచలు ముందుకు తీసుకోవాలన్నారు. ఎప్పటి వరకైతే ప్రభుత్వం ప్రజల ఆలోచలను తీసుకవెళ్లదో, అణిచివేత్త ఉంటదో అక్కడ ప్రభుత్వ అవార్డులకు అర్థం లేదనే మాట ఆ రోజు గద్దర్ చెప్పారని.. నేడు నందిని సిధారెడ్డి తిరస్కరించి చూపించారన్నారు. తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తెలంగాణ తల్లి చేతిలో బతుమ్మను మాయం చేసిన రేవంత్ రెడ్డి అవార్డు ఇస్తే తృణప్రాయంగా తిరస్కరించిన నందిని సిధారెడ్డి అని.. ఆయన మన సిద్ధిపేట బిడ్డ కావడం నిజంగా గర్వకారణమన్నారు. త్వరలోనే గద్దర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని ఒక భారీ బహిరంగ సభను సిద్దిపేటలో నిర్వహించుకుందామన్నారు.

# కుంభమేళా భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు




హైదరాబాద్‌: దేశం నుంచే కాకుండా పలు ఇతర దేశాల నుంచి కూడా భారీ సంఖ్యలో పాల్గొనే కుంభమేళాలో భక్తుల కోసం కేంద్ర తరపున ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఈసారి కుంభమేళా జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరుగుతుందని చెప్పారు. దాదాపు 30 కోట్ల మందికి పైగా భక్తులు పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వ ఆహ్వానం మేరకు తాను కూడా కుంభమేళాలో పాల్గొంటున్నానని తెలిపారు. ఆదివారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్లాస్టిక్ రహితంగా కుంభమేళాను జరుపుకునేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన వేడుకల్లో మహా కుంభమేళా ఒకటని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి 12 ఏళ్లకు ఒకసారి వస్తుందని తెలిపారు. భారతదేశం నుంచి మాత్రమే కాకుండా ప్రపంచ నలుమూలల నుంచి కోట్లాది మంది భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. పవిత్ర నదుల్లో వందలాది సంవత్సరాలుగా కుంభ మేళా లు జరుగుతున్నాయని తెలిపారు. సాధారణ ప్రజలతో పాటు వేలాది మంది సాధు సంతులు ఈ కుంభ మేళాలో పాల్గొననున్నారని ఆయన పేర్కొన్నారు. పెద్ద ఎత్తున హిందువులు ఈ కుంభ మేళాలో పుణ్య స్థానాలు చేయడాన్ని పవిత్ర మైన రోజులు గా హిందువులు భావిస్తారన్నారు. ఆరు పుణ్య దినాల్లో గంగానదిలో చేయాలని చెబుతారని, అవి జనవరి 13,14,29, ఫిబ్రవరి 3,12,26 తేదీల్లో మంచి రోజులు అని చెప్పారు. తెలంగాణ నుండి భారీగా భక్తులు పాల్గొని పుణ్య స్నానం ఆచరిస్తారని అన్నారు. ప్రయాగ్ ఘాట్లో స్నానం చేస్తే ఎంతో మంచిదని భక్తులు విశ్వసిస్తారని చెప్పారు.

# 2047 విజన్ డాక్యుమెంట్ ఒక చారిత్రాత్మక నిర్ణయం

## ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు

అమరావతి : రాష్ట్రంలో కూటమి తరఫున సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 2047 విజన్ డాక్యుమెంట్ ఒక చారిత్రాత్మక నిర్ణయం అని ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా విడుదల చేశారని తెలిపారు. కూటమి మంచి ఆలోచనతో ముందుకు వెళ్తోందన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అసత్యపు పాలన, అవినీతి గొడుగు కింద రాష్ట్రంలో పాలన కొనసాగించారని విమర్శించారు. గతంలో సీఎం చంద్రబాబు విజన్ 2020 పెట్టారని.. గతంలో తాము విమర్శించాము కానీ అది 2020 విజన్ నిజం అని తెలుసుకున్నామని చెప్పుకొచ్చారు. 2047 ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శక్తిగా ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. సాగునీటి నుంచి వైద్యం వరకు ఏపీ అభివృద్ధి చెందిన లక్ష్యంతో చంద్రబాబు నాయుడు విజన్ 2047 ఏర్పడిందన్నారు. జగన్ ఇష్టానుసారంగా మాట్లాడకుండా ప్రతిపక్ష నాయకుడి హోదా కాపాడుకోవాలని హితవుపలికారు. ఏపీలో కావాల్సిన వనరులు ఉన్నాయన్నారు. ప్రజల అందరినీ దృష్టిలో పెట్టుకొని విజన్ 2047 తీసుకొచ్చారన్నారు. కేంద్రంలో మోడీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నారన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం చీకటి జీవోలు ఇచ్చిందని విమర్శించారు. మాఫియా రాజ్యం పక్కకు వెళ్లి అధికార వికేంద్రీకరణ రాష్ట్రంలో జరుగుతోందన్నారు. ఏపీలో చక్కటి పాలన జరుగుతోందన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందని ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయుడు పేర్కొన్నారు.

# భక్తులతో పోటెత్తిన యాదగిరిగుట్ట

ఆదివారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. అనంతరం ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం, నిత్యకల్యాణం, నిత్యబ్రహ్మోత్సవం, వెండి జోడి సేవ, స్వర్ణపుష్పార్చన పూజలలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి, అమ్మవార్ల శీఘ్రదర్శనం 5 గంటలు, అతిశీఘ్రదర్శనం 4 గంటల సమయం పట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు. యాదాద్రి కొండపైన దర్శన క్యూలైన్లతో పాటు ప్రసాద విక్రయ కేంద్రం, శివాలయం, పలు కూడళ్లలో భక్తుల సందడి నెలకొంది. కార్తీకమాసం సందర్భంగా యాదగిరిగుట్ట కొండపైన కొలువైన శ్రీపర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం యాదగిరిగుట్ట అనుబంధ ఆలయమైన పాతగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని భక్తులు దర్శించుకొని తరించారు. శ్రీనారసింహుడి నిత్యరాబడి.. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి నిత్యరాబడిలో భాగంగా ఆదివారం రూ.57,65,859 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.7,24,300, బ్రేక్ దర్శనం ద్వారా రూ.3,62,100, వీఐపీ దర్శనం ద్వారా రూ.5,20,350, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.7,00,000, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.97,000, ప్రసాద విక్రయం ద్వారా రూ.21,79,740, కల్యాణకట్ట ద్వారా రూ.1,10,000తో పాటు వివిధ శాఖలు, పాతగుట్ట ఆలయం ద్వారా ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. యాదగిరీశుడి సేవలో హైకోర్టు జడ్జి.. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ ఎస్వీ శ్రవణ్‌కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనానికి వచ్చిన ఆయన ముందుగా శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజలలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ శ్రవణ్‌కుమార్‌కు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో భాస్కర్‌రావు స్వామి వారి ప్రసాదం, జ్ఞాపికను అందజేశారు.

# బిఆర్ఎస్ పాలనకు చరమగీతం

మీ అల్లుడు హరీశ్‌రావు పెట్రోల్ డబ్బాతో, అగ్గిపులతో డ్రామాలు చేసి అమాయక యువతను బలిదానాలవైపు ప్రోత్సహించారన్నది వాస్తవం కాదా? అని కెసిఆర్‌ను లేఖలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మీ కుటుంబ రాజకీయ ఉపాధి కల్పించుకున్నారన్నారు. మీ హయాంలో ఇచ్చిన అరకొర ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్‌లను పూర్తి చేయలేకపోయారన్నారు. నోటిఫికేషన్ ఇచ్చాక మీ అనుచరులతోనే కోర్టుల్లో కేసులు వేయించి ఉద్యోగాల భర్తీ చేపట్టలేదని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. పదో తరగతి మొదలు గ్రూప్-1 పరీక్షల వరకు అన్నింటా అవకతవకలు, గందరగోళమేనని ఆయన ఆ లేఖలో గుర్తుచేశారు. మీ పాలనకు భిన్నంగా అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే ఇచ్చిన మాట ప్రకారం జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని ఆయన స్పష్టంచేశారు. మీ హయాంలో అవినీతిమయమైన టిజిపిఎస్సీని ప్రక్షాళన చేయడమే కాకుండా గ్రూప్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఒక్క ఏడాదిలోనే రాష్ట్రంలో 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి రికార్డు నెలకొల్పామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్, ఆయన అనుచరులకు ఒక ఏటిఎంలా మారిందన్నది అక్షరాల సత్యమని ఆయన స్పష్టంచేశారు. ఇలా మీరు చేసిన దౌర్భాగ్యపు పనులను ఒక్కొక్కటి చక్కదిద్దుటుంటే ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన మీరు మాపై మీ కుటుంబ సభ్యులు, మీ పార్టీ నేతలను ఉసిగొల్పడం సమంజసమానని కెసిఆర్‌ను లేఖలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. కెసిఆర్ ఫాంహౌస్‌కు ఎందుకు పరిమితమయ్యారు అధికారంలో ఉన్న పదేళ్లు పలు మీడియా సమావేశాలు నిర్వహించి కాకమ్మ కథలు చెప్పిన మీరు, ఇప్పుడు మౌనవ్రతం చేపట్టి ఫాంహౌస్ ఎందుకు పరిమితమయ్యారని ప్రజలు ప్రశ్నిస్తున్నారని కెసిఆర్‌కు మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి వచ్చి రాష్ట్ర అభివృద్ధికి మీ సలహాలు, సూచనలు ఇస్తే బాగుంటుందని పిసిసి అధ్యక్షుడు హితవు పలికారు. కానీ మీరు, మీ కుటుంబ సభ్యులు, మీ పార్టీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజారంజక కార్యక్రమాలను విమర్శిస్తూ పోతే ప్రజలు హర్షించరని, తరిమి కొడుతారని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. తెలంగాణ తల్లి రూపురేఖలపై విమర్శలు చేయడం మీ దిగజారుడు తనానికి నిదర్శనమని ఆయన చురకలంటించారు. మూసీ సుందరీకరణపైనా అసత్య ఆరోపణలు చేయడం తగదని ఆయన ఆ లేఖలో వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారన్న వాస్తవాన్ని తెలుసుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టంచేశారు. ప్రజాపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇప్పటికైనా అవాకులు చవాకులు చేయడం మాని ప్రభుత్వానికి సహకరిస్తారని ఆశిస్తున్నట్లు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ.. వరంగల్‌లో రైతు డిక్లరేషన్‌లో భాగంగా రూ.21 వేల కోట్లు రైతు రుణ మాఫీ చేశామన్నారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులు రుణమాఫీ సహాయాన్ని పొందడాన్ని తాము గర్వంగా భావిస్తున్నామన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 66.76 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేసేలా సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది ఆయన తెలిపారు. 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ ల రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మీరు మార్చింది వాస్తవం కాదా? అని ఆయన ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవ సుందరీకరణలో అవినీతి జరిగిందని మీ పుత్రరత్నం గగ్గోలు పెడుతున్నారన్నారు. ఈ ప్రాజెక్టు డిపిఆర్ కోసం రూ.150 కోట్లే ఖర్చు చేశామని, మూసీ కోసం అదనంగా ఖర్చు చేయలేదని మీరు గుర్తించాలని పిసిసి అధ్యక్షుడు సూచించారు.

# అమెరికాకు మాజీ సీఎం కేసీఆర్ !

దీంతో కేసీఆర్ యూఎస్ పర్యటన ఆసక్తి రేపుతోంది. ఆయన విదేశీ పర్యటనపై పార్టీ కేడర్‌లో సైతం జోరుగా చర్చ జరుగుతోంది. కానీ ఇంకా ఆయన ఎప్పుడు వెళ్లేది ఇంకా ఖరారు కాలేదని సమాచారం. అటు కేసీఆర్ బంధువులు, కేటీఆర్ ఫ్యామిలీ నుంచి కానీ కేసీఆర్ పర్యటనను ఇంకా ధృవీకరించలేదు. కానీ పార్టీ వర్గాల్లో మాత్రం భారీ చర్చ జరుగుతోంది. అమెరికాలోనే ఆయన దాదాపు రెండు నెలల పాటు ఉంటారనే ప్రచారం పెద్ద పెట్టున సాగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలైంది. దీంతో నాటి నుంచి కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారు. ఇంకా చెప్పాలంటే.. పార్టీ కార్యక్రమాల్లోనే కాదు.. ప్రజా సమస్యలపై సైతం ఆయన స్పందించిన దాఖలాలు అయితే లేవన్నది రాష్ట్ర ప్రజల ఉవాచ. అయితే ప్రజా సమస్యలపై అయితేనేమీ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పోరాటం అయితేనేమీ కేవలం మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులే చేస్తున్నారు. మరోవైపు కేసీఆర్.. ఫామ్ హౌస్ నుంచే పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నట్లు ఓ చర్చ సైతం సాగుతోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి కేసీఆర్ ప్రజల్లోకి వస్తారంటూ పార్టీలో అంతర్గతంగా ఓ ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ కేసీఆర్.. యూఎస్‌కు ప్రయాణం అవుతున్నట్లు ప్రచారం సాగుతోంది. మరి ఆయన యూఎస్ వెళ్లితే.. రెండు నెలలు ఉంటారని తెలుస్తుంది. మరి ఆయన ఎప్పుడు వెళ్తారనేది మాత్రం ఫిక్స్ కాలేదు. ఇంకోవైపు కేటీఆర్ కుమారుడు హిమాన్ష్ యూఎస్‌లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఈ నేపథ్యంలో మనవడితో కొన్ని రోజులు గడిపేందుకు కేసీఆర్ నిర్ణయించారని.. అందుకోసం యూఎస్‌కు ప్రయాణం కడుతున్నారని ఓ చర్చ సైతం సాగుతోంది. ఇక కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో.. హిమాన్ష్ విరాళాలు సేకరించి.. గచ్చిబౌలిలోని ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా హిమాన్ష్ పై అభినందనలు వెల్లువెత్తిన విషయం విధితమే.

# మొదలైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే

## డిసెంబర్ 31 వరకు పూర్తి

## పలు జిల్లాల్లో మార్గ దర్శకాలను జారీచేసిన కలెక్టర్లు

హైదరాబాద్ : తెలంగాణ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక సర్వే మొదలైంది. శనివారం నుంచి మొదలైన ఈ సర్వే, డిసెంబర్ 31 వరకు జరగనుంది. దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించిన జిల్లా కలెక్టర్లు అందుకు సంబంధించి మార్గ దర్శకాలను జారీ చేశారు. రోజుకు కనీసం 20 దరఖాస్తులను సర్వే చేయాలన్నది ప్రధాన లక్ష్యం. ముఖ్యంగా ప్రతీ 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్ ఉండనున్నారు. పట్టణాల్లో వార్డు అధికారి, బిల్ కలెక్టర్, జూనియర్ అసిస్టెంట్ ఉంటారు. అదే గ్రామాల్లో అయితే గ్రామ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది వివరాలు సేకరించనున్నారు. ఒకరోజు ముందుగానే సర్వే గురించి గ్రామాలు, వార్డులకు సమాచారం ఇచ్చారు. దీనికి సంబంధించి పత్రాలను రెడీ చేయాలని ఇప్పటికే తెలిపారు. ఇక కలెక్టర్లు, హౌసింగ్ శాఖ పీడీలు దిగువస్థాయికి వెళ్లి యాప్‌లో వివరాల నమోదు తీరును గమనిస్తున్నారు. ఇళ్లు కేటాయింపులో తొలుత వికలాంగులకు, అనాథలు, ఒంటరి మహిళలు, వితంతువులు, ట్రాన్స్ జెండర్లు, సఫాయి కార్మికులు, ఆదివాసీలకు ప్రయార్టీ ఇవ్వనుంది ప్రభుత్వం. ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇక దరఖాస్తుదారుడు ఉన్న సొంత ఇల్లు లేదా అద్దె ఇంటి ఫోటోలు తీసి అందులో యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. దీనికితోడు వారికున్న స్థలాల వివరాలు సేకరిస్తున్నారు. ఇలా చేయడం వల్ల అసలైన లబ్దిదారులకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వం ఆలోచన. డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. కేవలం కార్యకర్తలకు మాత్రమే వచ్చాయి. ఈసారి అలా కాకుండా అసలైన లబ్ధిదారులను న్యాయం జరిగేలా చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. ఏడాదికి నాలుగున్నర లక్షల మంది ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఓవరాల్‌గా పరిశీలిస్తే రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఆలోచన చేస్తోంది. ఎన్నికల సమయంలో పార్టీ ఇచ్చిన హామీ నెరవేరుతుందని అధికార పార్టీ భావిస్తోంది.

# డిగ్రీ అర్హతతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం

అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో జనవరి 12 లోగా దరఖాస్తు చేసుకోవాలని సంస్థ సూచించింది. పోస్టులు : మేనేజ్‌మెంట్ ట్రైనీ, జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్, ఖాళీల సంఖ్య : 179,అర్హతలు : పోస్టును బట్టి డిగ్రీ, బికామ్, సిఏ, పిజి, ఎంబిఏ, వయసు : గరిష్ఠంగా 30 ఏళ్లకు మించకూడదు. ఎంపిక ప్రక్రియ : కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, సర్టిఫికేట్ల పరిశీలన, వైద్య పరీక్ష, ఇంటర్వ్యూ, దరఖాస్తు రుసుము : జనరల్/ ఒబిసి పురుష అభ్యర్థులకు రూ. 1350, ఎస్‌సి, ఎస్‌టి, దివ్యాంగులు, మహిళలకు రూ. 500జీతం : నెలకు రూ. 29000 నుంచి రూ. 180000 వరకు.

# తబలా వాయిద్య కారుడు జకీర్ హుస్సేన్ కన్నుమూత

తబలా వాయిద్యంలో తండ్రి వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లిన జకీర్ హుస్సేన్.. దానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకు వచ్చారు. వారం రోజులుగా జకీర్ హుస్సేన్ గుండె సంబంధ ఆరోగ్య సమస్యలతో శాన్ ఫ్రాన్సిస్కో లోని దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పలు ప్రతిష్ఠాత్మక అవార్డులను ఆయన సొంతం చేసుకున్నారు. 1988లోనే పద్మ శ్రీ, 2002లో పద్మ భూషణ్, 2023లో పద్మ విభూషణ్ అవార్డులను గెలుచుకున్నారు. సంగీత నాటక్ అకాడమీ అవార్డుతోపాటు రెండు సార్లు ప్రతిష్ఠాత్మక గ్రామీ అవార్డును సొంతం చేసుకున్నారు. 1951 మార్చి తొమ్మిదో తేదీన మహారాష్ట్రలోని ముంబైలో జకీర్ హుస్సేన్ జన్మించారు. కథక్ నృత్యకారిణి, తన మేనేజర్ అంటోనియా మిన్నెకొలాను పెండ్లి చేసుకున్నారు. ఆయనకు ఇద్దరు కూతుళ్లు అనిషా ఖురేషి, ఇసాబెల్లా ఖురేషీ ఉన్నారు. యూసీఎల్‌ఏలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అనిషా ఒక సినిమా నిర్మాతగా ఉన్నారు. మాన్ హట్టన్ లోని ఇసాబెల్లా నృత్యవిద్యనభ్యసించారు.

# కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతుల పక్షానే

## పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి : కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరిస్తూ.. అండగా ఉంటుందని ఏపీ పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వైసీపీ నేతలపై ట్విట్టర్(ఎక్స్) వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు రైతులకు భరోసాగా నిలుస్తున్నారో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. వైసీపీ పాలనలో గత ఖరీఫ్ సీజన్లో డిసెంబర్ 13నాటికి- 9,40,936 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరణ చేసిందని.. కూటమి ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్లో ఇప్పటి వరకూ 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని వివరించారు. కలెక్టరేట్ల దగ్గరకు బస్తాలు మోసుకువెళ్లి వైసీపీ నేతలు ఫొటోషూట్ చేశారని విమర్శించారు. గత సీజన్లో గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీసం సేకరణ ఎందుకు చేపట్టలేదని అన్నారు. కాగా.. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ధాన్యం కొనుగోలులో అనేక సంస్కరణలు తీసుకువచ్చినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం రైతులకు బకాయిలు చెల్లించకుండా వారిని మోసం చేసిందని ఆయన ఆగ్రహించారు. గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను సైతం చంద్రబాబు సర్కారే చెల్లించినట్లు మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ఈ ఏడాది సంక్రాంతి రాకముందే రైతులు కళ్లల్లో ఆనందం కనపడుతోందని మంత్రి చెప్పారు. రైతులకు అండగా నిలబడకపోతే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లక్షల కోట్ల బడ్జెట్ వృథాగా మారుతుందన్నారు. అందుకే వారిని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తారని తెలిపారు. వారికి మంచి చేయాలనే ఉద్దేశంతో నిరంతరం కష్టపడుతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కంటే కూటమి ప్రభుత్వంలో ధాన్యం దిగుబడి అధికంగాఉందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ధాన్యం అమ్మకాల్లో రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని చెప్పారు. అలా ఆందోళన చెంది దళారులకు తక్కువ ధరకే విక్రయించవద్దని అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర దక్కాల్సిందేనని అన్నారు. అందుకు ప్రభుత్వం అన్నీ చర్యలు చేపట్టిందని... ధాన్యంలో తేమ 20 శాతం వరకు ఉన్నా కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వర్షం వస్తే ధాన్యం తడిసిపోకుండా రైతులకు అందించేందుకు టార్పాన్లు సైతం మొదటిసారి అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. మిల్లర్లకు ఇవ్వాల్సిన బకాయిలను చెల్లించామని అన్నారు. కాబట్టి వారంతా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రైతులను ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. ఉంటే ఏపీలో 2.45లక్షలు ఉండతానికి కారణం జగన్ కాదా అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌లో వ్యవసాయానికి పెద్దపీట

# మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

అమరావతి : స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌లో వ్యవసాయానికి, రైతాంగానికి పెద్దపీఠ వేశామని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డికి రైతు అనే పేరు ఉచ్చరించే అర్హత కూడా లేదన్నారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని మొదటి స్థానానికి తీసుకెళ్లిన ఘనత జగన్ ది అంటూ మండిపడ్డారు. వ్యవసాయ శాఖను చంపేసి, సూక్ష్మ సేద్యం, పోషకాలు, ఇతరత్రా రైతు ప్రోత్సాహకాలు దూరం చేశారన్నారు. జగన్ వల్ల వ్యవసాయ రంగం ఎంత నష్టపోయిందో పులివెందుల రైతులే చెప్తారన్నారు. వ్యవసాయ శాఖపై శ్వేతపత్రం విడుదలకు తాము సిద్ధమని.. జగన్ సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. ప్యాలెస్‌లో గోళ్లు గిల్లుకుంటూ కూర్చుని రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ఏనాడైనా వ్యవసాయ శాఖ సమీక్ష జరిపారా అని ప్రశ్నించారు. ఏ2, ఏ2 వియ్యంకుడి సాయంతో రేషన్ బియ్యం విదేశాలకు పంపి కోట్లు దండుకోవటం ఒక్కటే జగన్ చేశారని ఆరోపించారు.

# ఎస్సారెస్పీ ఆయకట్టు చివరి వరకు సాగునీరు

## - కాలువలు పూడిక తీయించి పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్ రైతులకు ఎస్సారెస్పీ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తా - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలో ఎస్సారెస్పీ కాలువలు పూడికతో నిండిపోయి ఉన్నాయని తొందరలోనే పూడికలను తీయించి ఆయకట్టు చివరి వరకు సాగునీరు అందిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి శివారులోని బండారుకుంట ప్రాంతంలో ఉన్న ఎస్సారెస్పీ డి 83/22ఆర్ నుంచి కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఇదిలాపూర్ వరకు ఉన్న 83 కాలువను స్థానిక నాయకులు, ఎస్సారెస్పీ అధికారులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ డి 83 /22ఆర్ ఎస్సారెస్పీ కాలువలో అక్కడక్కడ పూడికతో నిండిపోయి ఉందని ఈ కాలువల పూడికను తొలగించడంతోపాటు, ఎస్సారెస్పీ కాలువ ఎక్కడెక్కడ డ్యామేజి ఉన్న మరమ్మత్తులు చేయించడం జరుగుతుందని అన్నారు. రాబోయే వేసవిలో ఎస్సారెస్పీ ప్రాజెక్టు చివరి ఆయకట్టు ప్రాంతాలకు కాల్వల మరమ్మతులు చేయించి రైతుల పంటలకు సాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు. గత వేసవిలో కాల్వ శ్రీరాంపూర్ మండలం జాఫరా?న్పేట శివారులో ఎస్సారెస్పీ కాలువ పూటికతో నిండిపోగా స్వయంగా ఎక్స్వేటర్ సహాయంతో సుమారు మూడు కిలోమీటర్ల మేర గురంపల్లి శివారు ఎస్సారెస్పీ కాలువ పూడిక పూడిక తీయించడం జరిగిందన్నారు.కాలువలు పూడిక తీయడంతో పాటు కాలువలు ఎక్కడైనా డ్యామేజి ఉన్న మరమ్మతులు త్వరగా చేపట్టాలని ఎస్ ఆర్ ఎస్ పి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ అధికారులు,కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపిపి సారయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, సింగిల్ విండో చైర్మన్లు నర్సింహా రెడ్డి,రామిడి తిరుపతి రెడ్డి,ఎనగందుల ప్రదీప్, భూతగడ్డ సంపత్,అరె సంతోష్,గజానావేణి సదయ్య,తూముల శుభాష్, ఉప్పు రాజు, కలవేణి మహేందర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దీక్షాపరులకు మార్గదర్శి జనార్ధన గురుస్వామి

## ● రామగుండం మాజీ శాసనసభ్యులు బి.ఆర్.ఎస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని అయ్యప్ప స్వామి వారిదీక్షాపరులకు జనార్ధన్ గురుస్వామి మార్గదర్శకులు అని రామగుండం మాజీ శాసనసభ్యులు బి.ఆర్.ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరు కంటి చందర్ అన్నారు. కే జే జనార్ధన్ గురుస్వామి పదవ వర్ధంతి సందర్బంగా అదివారం గోదావరిఖని శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో జనార్ధన్ గురుస్వామి 2025 ఫోటో క్యాలెండర్ను రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనార్ధనాన్ గురుస్వామి తమ జీవితాన్ని అయ్యప్పస్వామి వారి సేవకే అంకితం చేశారని, వారిని అయ్యప్పస్వామి దీక్షపరులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ గుమ్మడి కుమారస్వామి, ధర్మశాస్త్ర నిత్య అన్నదాన వేదిక వ్యవస్థాపకుడు కౌటం బాబు గురుస్వామి దేవాలయం గురుస్వామి హనుమంతరావు, చల్లా రవీందర్ రెడ్డి సురేష్ రాకేశ్ ఆలయ అర్చకులు రామకృష్ణ పాల్గొన్నారు.

# బాల్య మిత్రుల ఐదవ వార్షికోత్సవ సమ్మేళనం





**ఇల్లందకుంట డిసెంబర్ 15 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట జడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి (1983- 84 బ్యాచ్ ) బాల్యమిత్రుల వార్షిక సమ్మేళనాన్ని ఇల్లందకుంట మండల కేంద్రంలో నిర్వహించారు. పదవ తరగతి చదువుకొని 40 సంవత్సరాలు అవుతున్న శుభ సందర్భంలో, కలుసుకున్న బాల్య మిత్రులు ఆటపాటలతో గడిపారు. గత స్మృతులను గుర్తు చేసుకున్నారు.ఐదు సంవత్సరాలలో బాల్య మిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో కరోనా సమయంలో ఆహార పొట్లాల పంపిణీ,ఇల్లంతకుంట రామాలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని,సామాజిక కార్యక్రమాలను మున్ముందు నిర్వహించేందుకు నిర్ణయించు కున్నామని బాల్యమిత్రుల సేవా సమితి సమావేశంలో నిర్ణయించారు. సమ్మేళనంలో నూతన బాల్యమిత్రుల సేవాసమితి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా ముకిరాల సంపత్ రావు కోకన్వీనర్ గా మంద వెంకటరెడ్డి కోశాధికారిగా గుండా సురేందర్. ఆర్గనైజర్ గా బత్తిని సాంబయ్య , వట్టపల్లి ప్రకాష్ మరియు వాసుదేవరెడ్డి ,గౌరవ సలహాదారుడుగా గుడిమల్ల బలరాం సహాయ సలహాదారుడుగా రావికంటి అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పకడ్బందీగా జరుగుతున్న గ్రూప్-2 పరీక్షలు

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

**పెద్దపల్లి, డిసెంబర్ 15 ( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం పెద్దపెల్లి జిల్లాలోని 18 పరీక్ష కేంద్రాల్లో జరిగిన గ్రూప్ 2 పరీక్షలో 9018 మంది అభ్యర్థులకు గాను ఉదయం సెషన్ కి 4410 మంది హాజరు కాగా, 4608 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం పరీక్షకు 4450 మంది అభ్యర్థులు హజరు కాగా, 4568 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని అదనపు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# హనుమాండ్ల తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు

## - ప్రజా జీవన యాత్రలో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తన కుటుంబ సభ్యులు,స్నేహితులు మరియు అభిమానులందరికీ తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం పస్తం సాంబ ఆధ్వర్యంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పస్తం సాంబ మాట్లాడుతూ..ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మీ ప్రజాజీవన యాత్రలో మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ప్రజలందరి చల్లని ఆశీస్సులతో మరిన్ని విజయాలతో ప్రజాసేవలో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. అనంతరం హనుమాండ్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ....ఈ ప్రత్యేకమైన రోజున తనకు శుభాకాంక్షలు తెలిపిన పస్తం సాంబ కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.మీలో ప్రతి ఒక్కరి నుండి చాలా ప్రేమ, ఆప్యాయతతో చుట్టుముట్ట బడినందుకు నేను చాలా కృతజ్ఞుడను అని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఇది నిజంగా మరపురాని జన్మదిన వేడుకను మాటల్లో చెప్పలేనంతగా హత్తుకుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు సదాశివరావు, యాదగిరి, కాంగ్రెస్ నాయకులు పెద్దగని సోమయ్య, సోమరాజశేఖర్,నర్కుటి గజ,ప్రవీణ్,తొర్రూర్ ఎస్జి సూపర్ మార్కెట్ అధినేత టేకు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేత



**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలకేంద్రంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా జిల్లా స్థాయికి ఎంపికైన మండలకేంద్రానికి చెందిన క్రీడాకారులకు కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ హిసామోద్దీన్ టిషర్ట్స్ అందజేయగా కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్ అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో గాజుల శ్రీనివాస్,గుర్రం శ్రీనివాస్, బండారి తిరుపతి, వొంగోజు సంపత్, మొలంగూరి సదానందం, కొత్తపల్లి రవి, మహమ్మద్ చాంద్ పాషా, మహమ్మద్ షారుఖ్, గుర్రంవిరస్వామి, మరియుక్రీడాకారులు గ్రామయువకులుతదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ రోడ్ నెంబర్ 1 పేరిట బోర్డుల ఏర్పాటు



**కరీంనగర్ టౌన్,డిసెంబర్15(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 10వ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్లో రోడ్ నెంబర్ 1 పేరిట, రోడ్డుకు ఇరువైపులా బోర్డులను ఏర్పాటు చేశారు. కీ.శే. పెరుక బుచ్చి రాజయ్య పటేల్, నరసయ్య పటేల్ దాతల సహకారంతో హనుమాన్ నగర్ లో ఏర్పాటు చేసిన బోర్డులను స్థానిక కార్పొరేటర్ కాసర్ల ఆనంద్ ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ ఆనంద్ ను కాలనీ అసోసియేషన్ బాధ్యులు సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో 50 డివిజన్ మాజీ కార్పొరేటర్ జక్కని ఉమాపతి, కాలనీ అధ్యక్షులు బండ అనంతరెడ్డి, కార్యదర్శి బైరెడ్డి మధుసూదన్ రెడ్డి, అనంతరెడ్డి, పేరుక రవీందర్ పటేల్, నరసింహారెడ్డి, బాల్ రెడ్డి, ఈశ్వరయ్య, గంప రమేష్, వీరేశం, హను మాండ్లు, లక్ష్మయ్య, లతోపాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి తోడ్పడండి..



**వీణవంక డిసెంబర్ 15 (ది క్రైమ్ న్యూస్):** వీణవంక మండలం లక్ష్మక్క పల్లి గ్రామంలో త్రాగునీరు కోసమే మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, కొన్ని సీసీ రోడ్లు డ్రైనేజీల సమస్య ఉందని అవి త్వరగా పూర్తి చేయాలని హుజురాబాద్ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా మా గ్రామ అభివృద్ధికి సహకరించాలని వినతి పత్రాన్ని అందజేసిన నాయకులు మద్దుల ప్రశాంత్, పోతరవేణ సతీష్ కుమార్ యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లో భాగంగా వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామ బీసీ ముద్దుబిడ్డ పోతరవేన సతీష్ కుమార్ మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడతల ప్రణవ్ బాబు ఘనంగా సన్మానించి కాంగ్రెస్ పార్టీలో మండలంలో యూత్ లో చురుగ్గా పనిచేసే కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన మీ యూత్ ద్వారానే గ్రామంలో గడపగడపకు మన పథకాలను తీసుకువెళ్లాలని అలాగే రాబోయే మండల బాడీ ఎలక్షన్లో చురుగ్గా పాల్గొని యువతకే అవకాశం ఇస్తా అని ప్రణయ్ బాబు గారు సూచించారు ఈ కార్యక్రమంలో హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్,ఉపాధ్యక్షులు ధర్మముల శ్రీకాంత్,మద్దుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన రైతు రక్షణ సమితి

**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో రైతు రక్షణ సమితి కమలాపూర్ మండలం ప్రధాన కార్యదర్శి పంగిడిపల్లి గ్రామానికి చెందిన తిప్పారపు సుధాకర్ వారి భార్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కి. శే. తిప్పారపు కరుణ(45). వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మరియు హన్మకొండ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు హింగే భాస్కర్ మరియు రైతులు రజ్జి బాపూరావు శ్రీనివాసరావు దయాకర్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## విపత్తు నిర్వహణకు పటిష్ట వ్యవస్థ అవసరం !

వయనాడ్‌లో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే 300మందికపైగగా మృత్యువాత పడ్డట్లు, మరో 300కు పైగా గల్లంతు అయినట్లు వార్తలు వస్తున్నాయి. నిజంగా ఇదో జాతీయ విపత్తు. దేశం యావత్తూ మృతుల కుటుబాలకు అండగా ఉండాల్సిన అవసరం ఉంది. జాతీయ విపత్తులు సంభవించి నప్పుడు తోణ సాయంతో పాటు పునరావాసం కూడా ముఖ్యం. సర్వస్వం కోల్పోయిన వారికి అండగా ఉండి వారు తిరిగి జీవనం సాగించేలా చూడాలి. ఇది జాతి బాధ్యతగా గుర్తించాలి. విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు, అగ్నిప్రమాదాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వరమే సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక సుశిక్షిత సిబ్బంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. అలాగే దీనికి ప్రత్యేకంగా నిధుల కేటాయింపులు కూడా జరగాలి. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. ఈ దిశగా ఆలోచనలు చేసి ఆచరణకు సిద్దపడాలి. అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసర మని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్దంగా ఉండేలా చూడాలి. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంస నీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా ప్రకటిత పటిష్ట వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణం గా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్ట పరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించ వచ్చు. అలాగే వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు. అలాగే పునరావాసం, సహాయం కూడా విపత్తుల్లో భాగం కావాల్సి ఉంది.

# ఏటా లంక గ్రామాల్లో ప్రజల విలవిల




### శాశ్వత పరిష్కారంపై దృష్టిలేని ప్రభుత్వం

### వరదలు వస్తున్నా శాశ్వత చర్యలు శూన్యం

రాజమహేంద్రవరం : ఏటా గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో లంకగ్రామాలు విలవిల్లాడు తున్నాయి. గతేడాది ఇలాంటి ఉపద్రవమే వచ్చినా ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోలేదు. నాలుగైదు రోజులుగా కోనసీమ జిల్లాలోని లంకలు వరద నీటిలో నానుతున్నాయి. ధవళేశ్వరం వద్ద కాటన్ బ్యారేజీ నుంచి నీరు దిగువకు వదలడంతో వైనతేయ, వశిష్ట, వృద్ధ గౌతమి నదులు ఉప్పొంగి ప్రవహిస్తుంటాయి. కోనసీమ జిల్లాలో తొమ్మిది మండల్లాలోని 30 గ్రామాలపై వరద ప్రభావం తీవ్రంగా పడుతోంది. ఆయా లంక గ్రామాల్లో నివసించే వేలాది కుటుంబాలు ప్రతియేటా వరదల సమయంలో తీవ్రంగా నష్టపోతున్నారు. వరదల్లో ప్రాణాలు కోల్పోవడమే గాకుండా, సర్వం కోల్పోయి, కట్టుబట్లతో బయటపడుతున్నారు. ఇలాంటి వారికి ఏటా కలుగుతున్న సమస్యలపై ప్రభుత్వం ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోవడం లేదు. వరద బారిన పడ్డవారు జీవనం కోసం పట్టణ కేంద్రాల్లో కూలి పనులు, వివిధ వృత్తులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. చాలామంది గ్రామాల నుంచి బయటకు వెళ్లే పరిస్థితులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంతెనలు నిర్మించడం ద్వారా కొంత ఊరట లభించే అవకాశాలు ఉన్నా... దశాబ్దాల కాలంగా వీటి నిర్మాణ హామీ కాగితాలకే పరిమితమైంది. దీంతో, ఏటా ముంపు తప్పటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పి.గన్నవరం మండలంలో బూరుగులంక, అరిగెలవారి పాలెం, గంటి పెదపూడి లంక, కనకాయలంక, జొన్నలంక, కె.ఏనుగుపల్లి, ఏనుగుపల్లి లంక, కండాలపాలెం, నాగుల్లంక, శివాయలంక, కాట్రగడ్డ, కె.ముంజవరం గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. మామిడికుదురు మండలం అప్పనపల్లి, పెదపట్నం, పెదపట్నం లంక, దొడ్డవరం, పాశర్లపూడి, పాశర్లపూడి బాడవ గ్రామాలు, అప్పనపల్లి కాజ్‌వేపైకి వరద పోటెత్తినప్పుడు వీరి బతుకులు ఛిద్రం అవుతున్నాయి. వాకలగరువులో కరకట్ట దిగువన ఫిషర్మెన్ పేటలో సుమారు వంద కుటుంబాలకుపైగా జీవిస్తున్నారు. ఏటా వరదల సమయంలో ఒడ్డు కోతకు పలు ఇళ్లునదీ గర్భంలో కలిసిపోతున్నాయి. మూడు లంక గ్రామాలకు ఆర్ అండ్ బి రహదారిలో పాశర్లపూడిలో కరకట్ట దిగువ కాజ్‌వే ఎత్తు చేస్తే వరదల సమయంలో రాకపోకలకు అంతరాయం ఉండదని అంటున్నారు. 600 మీటర్ల మేర కాజ్‌వే వద్ద ఐదడుగుల ఎత్తులో బ్రిడ్జి నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయి. ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక స్థాయి వరద నీరు వస్తే లంక గ్రామాలు ముంపునకు గురవు తున్నాయి. రాకపోకలు నిలిచిపోతుండడంతో ఉపాధికి దూరమవుతున్నారు. ఏటా ఇదే పరిస్థితి. వరద ఉంటే ఆ రోజు పస్తులే అన్నట్టుగా వారి పరిస్థితి తయారైంది. కరకట్ట ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు పడిన సమయంలో మురుగు నీటిని నదిలో మళ్లించేందుకు బ్రిటిష్ వారి హయాంలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌లు నిర్మించారు. నేటికీ వీటినే వాడుతున్నారు. ప్రస్తుతం ఇవి శిథిలావస్థకు చేరుకున్నాయి. వరదల సమయంలో లీకుల ద్వారా వరద పోటెత్తి పంటలకు నష్టం వాటిల్లుతోంది.కాలనీలను ముంచెత్తుతోంది. ఈ దృష్ట్యా స్లూయిజ్‌లను పటిష్ట పర్చాల్సి ఉంది. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం నుండి ఎటువంటి సాయమూ అందక ఆయా లంక గ్రామాల ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. మండలంలోని కనకాయలంక, పెదలంక, బాడవ, యలమంచిలి లంక, లక్ష్మీపాలెం, అబ్బిరాజుపాలెం, గంగడపాలెం, దొడ్డిపట్ల గ్రామాల వరద బాధితుల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. గతంలో వరదల సమయంలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, సాయంత్రం భోజనాలు, తాగునీరు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేదని బాధితులు వాపోతున్నారు. పునరావాస కేంద్రాలకు వస్తేనే భోజనాలు ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నారు. లంక గ్రామాల ప్రజలు మాత్రం తమ ఇళ్లను, పశువులు, మేకలు, కోళ్లను వదిలి ఎక్కడో దూరప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లడానికి నిరాకరిస్తున్నారు. దీంతో, వారిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. చిన్నపిల్లలు, వృద్ధులు, బాలింతలకు అధికారులు కనీసం తాగునీరు, పాలు వంటి వాటిని కూడా అందించలేదు. పడవల్లో బయటకు వెళ్లి నిత్యావసర సరుకులు తెచ్చుకొనే పరిస్థితి లేక పేదలు ఆకలితో అలమటిస్తున్నారు. గత పది రోజులుగా ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తమను భోజనాలు, తాగునీరు వంటివి అందించి ఆదుకో వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. పీకల్లోతు మునిగిపోయినా ఇప్పటి వరకు మమ్మల్ని పట్టించుకున్న నాథుడే లేడు. వరద బాధితుల గోడు ప్రభుత్వానికి పట్టకపోవడం చాలా బాధ కలిగిస్తోంది.

# స్వాతంత్ర్య పోరాట యోధుడు.. జాతీయ పతాక రూపకర్త పింగళి

విజయవాడ : జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య.. మహాత్మాగాంధీ సమకాలికుల్లో ఒకరు..పింగళి 1876,ఆగస్టు 2న కృష్ణా జిల్లా భట్ల పెనుమర్రులో జన్మించారు.పింగళి వెంకయ్య స్వాతంత్ర్య సమరయోధుడే గాకుండా ...మన జాతీయ పతాక రూపకర్త. మన త్రివర్ణ పతాకం గాంధిజీ ప్రోద్బలంతో పుట్టింది మన తెలుగు నేలమీదే. కాషాయ రంగు హిందువులకు చిహ్నమని, ఆకుపచ్చ ముస్లిములకు అని పేర్కొనడముతో ఇతర మతాలకు కూడా ప్రాధాన్యత ఇస్తూ గాంధీజీ సూచనలపై ఆకుపచ్చ, కాషాయ రంగులతో పాటు తెలుపును కూడా చేర్చి త్రివర్ణపతాకాన్నిపింగళి రూపొందించాడు. మధ్యలో ఉండే రాట్నము గ్రామీణ జీవితాన్ని రైతు కార్మికత్వాన్ని స్ఫురింపచేస్తుందని అయన భావన. మన ఆశయాలకు భారతదేశంఅవలంబించే సత్యం, అహింసలకు చిహ్నమే మన త్రివర్ణ పతాకం. అప్పట్లో ఈ జెండాను పింగళి కాంగ్రెస్ పార్టీకి స్వాతంత్యోద్యమములో రూపొందించాడు 1947 జులై 22 న భారత రాజ్యాంగ సభలో నెహ్రు జాతీయ జెండా గురించి తీర్మానం చేస్తూ త్రివర్ణ పతాకములోని రాట్నము స్థానములో మన పూర్వ సంస్కృతికి చిహ్నమైన సారనాథ్ స్తూపంలోని ఆశోకుని ధర్మచక్రాన్ని చేర్చారు ఈ మార్పు తప్పితే పింగళి రూపొందించిన జెండాకు మన జాతీయ జెండాకు తేడా ఏమి లేదు.ఆ విధముగా మన జాతీయ జెండా రూపకర్తగా పింగళి వెంకయ్య గారు మన చరిత్రలో స్థానము సంపాదించుకున్నారు.1963 జులై 4 న కన్ను ముశారు అయన చివరి కోరిక అయన మృత దేహంపై జాతీయ జెండాను కప్పి శ్మశాన వాటికలో దగ్గర్లో ఉన్న రావి చెట్టుకు ఆ జెండా కట్టవలసినది కోరాడు. హైదరాబాదులో ట్యాంక్ బండ్ మీద ప్రభుత్వమూ అయన కాంస్య విగ్రహాన్ని ప్రతిష్టించి అయన దర్శన భాగ్యము ప్రజలకు కలుగజేశారు. జాతీయ పతాకం ఎగురుతున్నంత కాలం గుర్తుంచు కోవలసిన మహనీయుడు పింగళి వెంకయ్య అనడంలో సందేహం లేదు.





# జిల్లా వ్యాప్తంగా విషజ్వరాలు


### ప్రైవేట్ ఆస్పత్రుల్లో దోపిడీ

నిజామాబాద్ : విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. సీజనల్ వ్యాధులు పంజా విసురు తున్నాయి. దీంతో నిజామాబాద్ జిల్లాలోని దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో రోగుల సంఖ్య పెరుగుతున్నది. ఇదే అదనుగా ప్రైవేట్ ఆస్పత్రుల దందా కూడా మొదలయ్యింది. డెంగ్యూ, గున్యాల భయంతో ప్రజలు ప్రైవేట్ చికిత్సలకు వెళుతున్నారు. ఇదే అదనుగా పరీక్షల పేరుతో వేలల్లో గుంజేస్తున్నారు. దీంతో జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ దవాఖానలతో పాటు ప్రైవేట్ దవాఖానలకు రోగుల తాకిడి పెరిగింది. వాతావరణ మార్పులతో పాటు నీటి నిల్వ కారణంగా దోమలు పెరిగి వ్యాధులు విజృంభిస్తున్నాయి. జిల్లా ఆస్పత్రిలో ప్రత్యేకంగా ఫీవర్ వార్డు ఏర్పాటు చేయగా రోగుల తాకిడి పెరిగింది. ప్రస్తుత పరిస్థితులను ప్రైవేట్ దవాఖానలు సొమ్ము చేసుకుంటున్నాయి. విచ్చలవిడిగా బిల్లులు వేస్తూ దండుకుంటున్నాయి. మరోవైపు, ప్రభుత్వ దవాఖానల్లోనే అంటే జీజీహెచ్‌లో చేయాల్సిన డెంగీ పరీక్ష ఎలిసా టెస్ట్‌లను నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్‌లో చేస్తున్నారు. సాధారణ జ్వరాలను సైతం డెంగీ పేరు చెప్పి, ప్లేట్‌లెట్స్ పడిపోయాయని రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు బిల్లులు వసూలు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన, మెడికల్ కాలేజీలో పని చేసే కొందరు వైద్యులు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు.. ప్రైవేట్‌గా ప్రాక్టీస్ చేస్తున్నారు. జీజీహెచ్‌లో అన్ని వసతులు ఉన్నప్పటికీ సదరు వ్యక్తులు.. బాధితులను తమ సొంత దవాఖానకు తరలించి వారి నుంచి దండుకుంటున్నారు.



# అజ్ఞాన హరణమే.. అంబర అపహరణం

శ్రీమద్భాగవతం శ్రీకృష్ణలీలామృత సాగరం. ఈ లీలలన్నీ అప్రాకృతాలు- అభౌతికాలు, చిన్మయాలు. అధ్యాత్మ తత్త రహస్య భావనాగర్భితాలు. అనంత రస వర్షకాలు. అవి భౌతికాల వలె కనిపించినా చక్కగా విచారణ జరిపితే జీవుల భౌతిక- ప్రాపంచిక వాసనలను, జీవత్వాన్ని పూర్తిగా తొలగించి చిన్మయత్వాన్ని ప్రసాదిస్తాయి. జీవుల కర్మలు కర్తృత్వ బుద్ధి (అహంకారం)తోను, స్వార్థం (మమకారం)తోను కూడి ఉంటాయి. కనుక, అవి బంధకాలు- జన్మ సంసార బంధనాలు కలిగిస్తాయి. కాని, (జన్మకర్మ చ మే దివ్యం- గీత) దేవదేవుని కర్మలు దివ్యములు. కాన మోచకాలు- జీవుల బంధనాలు తొలగిస్తాయి. వీటికి 'లీలలు' అని పేరు. 'లయనం లాతి ఇతి లీలా'- మనస్సును లయింపజేసి ముక్తిని కలిగించేదే లీల. 'మనోనాశో మహోదయః'- మనస్సు నశించుటే మోక్షమని శాస్త్రం. అయితే, బాలకృష్ణుని లీలా విమర్శ చేసేటప్పుడు అతని నామ, రూప, గుణచేష్టలు ప్రాకృతాలు- పాంచభౌతికాలు కావు అన్న విషయం చాలా ముఖ్యం. 'న భూత సంఘ సంస్థానో దేవస్య పరమాత్మనః..' అని మహాభారతంలో వ్యాస వచనం. 'దామోదర భగవంతునిలో 'దేహము- దేహి' అన్న భేదం ఉండదు. ఆయన శరీరం పాంచ భౌతికం కాదు. అలా భూత సముదాయంగా భావించేవారు కర్మాధికారాన్ని కోల్పోతారు. అట్టివారి ముఖం చూసినా సచేల స్నానం చెయ్యాలి'. అంటే, అది అంతగా దోషావహమన్నమాట! భాగవతంలోని నవనీత చౌర్యం, చీర (వస్త్ర) హరణం, రాసలీల- ఇవన్నీ దివ్య చిన్మయి లీలలు. కాని, అధిక ఆక్షేపణకు, అపార్థాలకు గురైన ఘట్టాలు.



ఆధ్యాత్మికం

# పాత పెన్షన్ విధానం కొరకు ఉపాధ్యాయుల ఎదురుచూపులు

## - ఎన్నికల హామీని ముఖ్యమంత్రి నెరవేర్చాలి - సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లాకమిటీ ఎన్నిక

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. జిల్లా నూతన అధ్యక్షుడిగా మారేపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా ప్రకాష్ రెడ్డి, జిల్లా కోశాధికారి మొగరం సుధాకర్, ఉపాధ్యక్షులుగా కటుకోజ్వల సంతోష్, ప్రసుమతి, రాష్ట్ర బాధ్యులుగా దొంతుల కుమార్, లింగం శ్రీనివాస్, కుల్ల రాజేందర్ నియమితు లయ్యారు. సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు దర్శన్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రెండు లక్షల 50వేల పైన ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ పాత పెన్షన్ పునరుద్ధరణకై ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షల మేరకు రాష్ట్రంలో సిపిఎస్ యూనియన్ చాలా క్రియాశీలకమైన పాత్ర పోషిస్తున్నదన్నారు. 2023 ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే మేనిఫెస్టోలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ప్రకటించారని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని పదవి విరమణ తర్వాత ఆర్థిక భద్రతను, భరోసాను కల్పించే పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులుగా ప్రభుత్వానికి సేవ చేసినందుకు పదవి విరమణ తర్వాత ఉద్యోగుల న్యాయమైనటువంటి పెన్షన్ రాకపోవడం బాధాకమన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లెక్కల వీరేశం, రాష్ట్ర కోశాధికారి మారం లింగారెడ్డి, ఉపాధ్యక్షులు మంగ నరసింహులు, కట్కోజ్వల సంతోష్, దొమ్మటి రవి, దావు రాజిరెడ్డి, పోగుల రామయ్య, తూర్పాటి చంద్రశేఖర్, శ్రీవాణి, శైలజ, సతీష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




# మాదిగల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం

**హుజురాబాద్ డిసెంబర్ 15 (ది క్రైమ్ న్యూస్):** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ మరియు మాదిగల సమగ్ర అభివృద్ధి కోసం మాదిగల తక్షణ కర్తవ్యం అనే అంశం పైన మాదిగల ఐక్య వేదిక వేదిక ద్వారా మధువని గార్డెన్స్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మాదిగ జాతి కి ఏం కావాలో ఏం అన్యాయం జరుగుతుందో అని మాదిగ జాతి సోదరులు విశ్లేషణ చేసుకోవడం జరిగింది. ఈ సభ ద్వారా అందాల్సిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలనీ అందరూ ఆకాంక్షించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు వివేక్, కెఆర్ నాగరాజు మరియు రేంజర్ల రాజేష్ లను దలిత సమాజం మరియు మాదిగ సమాజం నుండి బహిష్కరణ, మాలలు యస్సి రిజర్వేషన్ పై వైఖరి మార్చుకోకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మాదిగలను ఓట్లు అడగకూడదు మీమ్మల్ని మా మాదిగలు ఓట్లు అడగరు, మాదిగలు ఏం పార్టీ లో ఉన్న పార్టీలకు అతీతంగా గెలిపించాలి అని మూడు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ సభ నిర్వాహకులు తిప్పారపు సంపత్ సభాధ్యక్షులు రుద్రారపు రాంచందర్ మారపెల్లి శ్రీనివాస్ మాదిగ మహిళా విభాగం సోదరి ఆకినపెల్లి శిరీష మిడిదొడ్డి శ్రీనివాస్ కొండ్ర నరేష్ మొలుగూరి పూర్ణచందర్ పర్లపెల్లి రమేష్ మిడిదొడ్డి రాజు ఏర్ర రవీందర్ ఏర్ర రమేశ్ బోరగాల రాజయ్య సతీష్ మోరె మధు టేకుల శ్రావణ్ కొలుగూరి కిరణ్ మోలుగూరి ప్రభాకర్ వేల్పుల రత్నం బొడ్డు సంజీవ్ వేల్పుల విజయ్ ఏర్ర నాగరాజు అడ్వకేట్ మొలుగూరి సదయ్య తునికి సమ్మయ్య మిడిదోడ్డి స్వామి మునిగాల మధు మేకల రవీందర్ రవీతేజ ఎర్ర శ్రీధర్ ఆరపెల్లి ఎల్లయ్య లంకదాసరి కళ్యాణ్ శనిగరపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# కమీషనరేట్ పరిధిలో జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మొత్తం 9642 కేసులు పరిష్కరించబడినాయి

## - 82 సైబర్ క్రైమ్ కేసులలో బాధితులకు రూపాయలు 858716 తిరిగి అందజేత రామగుండం సిపి ఎం శ్రీనివాస్

**గోదావరిఖని క్రైమ్ ( ది క్రైమ్ న్యూస్ ):** తేది :14-12-2024 రోజున జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిధిలో ఉన్న వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న కాంఫౌండబుల్ ఐపిసి కేసులు 784 డ్రంక్ అండ్ డ్రైవ్ ఎమ్ వి యాక్ట్ యాక్ట్ కేసులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు 3045 డిసస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ కేసెస్ 428 ఇ-పెట్టి కేసులు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన మరియు తదితర పెట్టి కేసులు 5385 మొత్తం కేసులు 9642 పరిష్కరించబడినాయి అని రామగుండము పోలీస్ కమీషనర్ పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారులు కోర్టు సిబ్బంది గత 15 రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని మరియు ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున టార్గెట్ కు మించి కేసులు పరిష్కరించబడినాయి తెలిపారు. కేసుల పరిష్కారానికి కృషి రాష్ట్రంలో మంచి స్థానంలో నిలిచినందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులను సిబ్బందిని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అభినందించారు త్వరలో కోర్టు సిబ్బందికి ప్రతిరోజు మానిటర్ చేసిన అధికారులకు త్వరలో రివార్డ్స్ అందజేస్తామని తెలిపారు కమిషనరేట్ లో వివిధ సమావేశాలు ఏర్పాటు చేస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన రెండు జోన్ ల ప్రధాన న్యాయమూర్తి లకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ప్రతిరోజు శాంతి భద్రతల సమస్యలను పరిరక్షిస్తూ అదేవిధంగా కోర్టు డ్యూటీ విధులను పర్యవేక్షిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషిచేసిన అధికారులు సిబ్బంది తదితరులను సీపీ ప్రత్యేకంగా అభినందించారు.




# భవన నిర్మాణ కార్మికులకు దూరమవుతున్న సంక్షేమ ఫలాలు

- అనర్హులకు లేబర్ కార్డులు మంజూరు
- పక్కదారి పడుతున్న సంక్షేమ పథకాలు
- పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 15:** భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రమే లేబర్ కార్డు వర్తిస్తుందని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. రామగిరి మండల భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో స్వామి మాట్లాడుతూ... లేబర్ కార్డు ఉన్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాల పెళ్ళికానుక 30 వేలు,మెటర్నటీ 30వేలు, ప్రమాద బీమా 6 లక్షలు, శాశ్వత అంగవైకల్యం 4 లక్షలు వస్తాయన్నారు. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు బ్రోకర్ల లేబర్ ఆఫీసర్లతో కుమ్మక్కై డిపార్ట్మెంట్ ఏజెంట్లమని చెప్పుకుంటూ ప్రతి ఇంటింటికి తిరుగుతూ మీరు ఏ పని చేసిన సరే డబ్బులు ఇస్తే మీకు లేబర్ కార్డు ఇస్తామని వారి దగ్గర నుండి డబ్బులు వసూలు చేయడం దినచర్యగా పెట్టుకున్నారు అని అన్నారు. అర్హులకు అందవలసిన సంక్షేమ పథకాలు అనర్హులకు అందుతున్నాయి అన్నారు. జిల్లాలో లేబర్ కార్డు అంటే మూడు పువ్వులు ఆరు కాయలు అనే చందంగా వ్యవహారం నడుస్తుందన్నారు.లేబర్ కార్డు ఇప్పిస్తామని మీ ఇంటికి మీ గల్లీలో కానీ ఎవరైనా వస్తే అలాంటి వారిని తరిమి కొట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఏజెంట్లమని చలామణి అవుతున్న వారిని అధికారులు పట్టుకొని వారిపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే షరీఫ్, సురేష్, శంకర్, రాములు, మల్లయ్య, విష్ణువర్ధన్, సమ్మయ్య, సారయ్య, సంతోష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంలో పదవ తరగతి పరీక్ష విధానం ఉండాలి

## - ఎంఈఓ బుచ్చయ్య



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** శాస్త్రీయ దృక్పథంలో పదవ తరగతి పరీక్ష విధానం ఉండాల్సిన అవసరం ఉందని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో గ్రేడీల విధానం మంచిదా?... మార్కుల విధానం మంచిదా? అనే అంశంపై చర్చ గోష్టి నిర్వహించారు. ఫోరం జిల్లా ఇంచార్జ్ దొనికెన కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన చర్చా గోస్ట్ లో పలువురు వక్తలు ప్రసంగించారు. చర్చ గెస్ట్ లో ఏరియా హాస్పిటల్ సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు, విద్యావేత్త సుందర్ రాజు, పెద్ద వంగర ఎంఈఓ బుధారపు శ్రీనివాస్, హెచ్ఎం తండా ప్రభాకర్ , వేణు మాధవరెడ్డిలు ప్రసంగించారు. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా విద్యను అందించాలని, అందుకు అనుకూలమైన కరీక్యులం తయారు చేయాలని వక్తలు కోరారు. ఒత్తిడి లేని విద్యా విధానం, ప్రశ్నల స్వరూపం ఉండాలని సూచించారు. భవిష్యత్తులో స్థిరపడడానికి కావలసిన విద్య విద్యార్థులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రేడింగ్ విధానం రద్దు చేయడం మంచిది కాదని, అంతర్గత మార్కుల తొలగింపుతో వారిపై పని భారం తగ్గుతుంది అన్నారు. మార్కుల విధానంతో విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతుందన్నారు. చదువులో ప్రతిభ కొలమానంగా మారడం అభివృద్ధికి అవరోధంగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాష్, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, జ్యోతిబాపూలే బీసీ గురుకులం ప్రిన్సిపాల్ అక్కెర శంకర్, ప్రతినిధులు తాళ్లపల్లి రమేష్ ఎంఎస్ భాను, స్థానికులు స్వప్న మొగుల రజిత రవీంద్రనాథ్ నాగమల్లయ్య బుచ్చి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేత్ర దానంతో ఇద్దరికీ చూపు..!




**రామగిరి(ది క్రైమ్ న్యూస్) డిసెంబర్ 15:** కమాన్ పూర్ మండల కేంద్రంలోని కేశవ నగర్కు చెందిన ఓరగంటి రాజమ్మ అనే వృద్ధురాలు శనివారం మృతి చెందింది. ఛత్రపతి శివాజీ యువసేన మండల అధ్యక్షులు, మనవడు జంగపిల్లి సతీష్ ప్రత్యేక చొరువతా వారి అమ్మమ్మ రాజమ్మ నేత్రాలను లయన్స్ క్లబ్, సదాశయ పౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలను దానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశయ పౌండేషన్ మండల అధ్యక్షులు బొజ్జ నర్సింహాచారి, ఛత్రపతి శివాజీ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు జంగపెల్లి శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షులు జంగవెల్లి అజయ్, జంగవెల్లి చిన్న శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీతో పని చేస్తే ప్రజల్లో గుర్తింపు

- రైతు సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట
- యాసంగిలోనూ సన్నవడ్లకు రూ. 500 /- బోనస్
- పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందని నిజాయితీతో పనిచేసే వారికి ప్రజల్లో గుర్తింపు వస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లారెడ్డి, పాలకవర్గ సభ్యులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం: పెద్దపల్లి శాసనసభ్యులు. చింతకుంట విజయ రమణారావు సమక్షంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గంచే మార్కెట్ రీజనల్ డైరెక్టర్ పద్మావతి ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లా రెడ్డి, పాలకవర్గం సభ్యులుగా ఆళ్ల సుమన్ రెడ్డి (పోత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ), కొమ్ము కర్ణాకర్ (గౌరెడ్డిపేట),సోమ చంద్రయ్య (రాగినేడు), మాడగోని శ్రీనివాస్ గౌడ్ (గుర్రాంపల్లి), కొలిపాక కనకయ్య (కనగర్తి), వేగోళపు పెద్ద రాజేశం (తుర్కల మద్దికుంట), పిట్టల కొమురయ్య (పిట్టల ఎల్లయ్యపల్లి కనగర్తి), గౌస్ మియా (అందుగులపల్లి), గోపతి సదానందం (ఓదెల), కొల్లూరి రాంచంద్రం (కొలనూరు), తిప్పారపు ప్రభాకర్ (గూడెం), సరోత్తం రెడ్డి (పెద్ద బొంకూర్), ఎడ్ల మహేందర్ (పెద్దపల్లి) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం? పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. గత బీ ఆర్ ఎస్ పాలనలో రైతులు అరిగోస పడ్డారని, ధాన్యం కోతల పేరుతో రైతుల సొమ్ములు దోచుకున్నారని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఎలాంటి కోతలు



లేకుండా మద్దతు ధరకు రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేశామని, సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 /-బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. యాసంగిలో కూడా సన్నవడ్లకు రూ. 500/- బోనస్ చెల్లిస్తామని రైతులు ధైర్యంగా ఉండాలని సూచించారు. మరో వారంలో ధాన్యం కొనుగోళ్ళు పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మార్కెట్లలో సౌకర్యాలు మరింత మెరుగు పరిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే ద్వేయంగా ముందుకు సాగుతున్నానని అలాగే పెద్దపల్లి పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పెద్దపల్లిలో బైపాస్ రోడ్డు నిర్మాణం మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. ప్రజల చిరకాల వాంఛ బస్ డిపో ఏర్పాటు, రూ.80 కోట్లతో మానేరుపై రూపు నారాయణపేట వద్ద హైలెవల్ వంతెన నిర్మాణం, రూ. 80 కోట్లతో పెద్దపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించానని చెప్పారు. హాస్టల్లో నాణ్యమైన ఆహారం అందించేందుకు మెస్ చార్జీలు 40 శాతం పెంచడం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి



నిదర్శనమని అన్నారు. చేసిన పనులను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కష్టపడే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. పెద్దపల్లిలో పార్కు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. 6 గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తామన్నారు. పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, ఉన్నత శ్రేణి మార్కెట్ కార్యదర్శి పృధ్వీరాజ్ , మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, తిరుపతి రెడ్డి, విండో చైర్మన్లు నరసింహ రెడ్డి, చింతపండు సంపత్, నాయకులు గోపగాని సారయ్య గౌడ్, నూగిల్ల మల్లయ్య, బండారి రాంమూర్తి, జడల సురేందర్, మస్రత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, బూతగడ్డ సంపత్, నాయకులు కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటే విధంగా ప్రణాళికలు

- బూత్ కమిటీల్లో మహిళలకు ప్రాధాన్యత - బిజెపి జిల్లా ఎన్నికల పరిశీలకులు భూమన్న..



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటేలా కార్యకర్తలు ప్రణాళికలు సిద్ధం చేయాలని పెద్దపల్లి జిల్లా బిజెపి ఎన్నికల పరిశీలకులు అయ్యన్నగారి భూమన్న అన్నారు. పెద్దపల్లి అసెంబ్లి సాధారణ, క్రియాశీల సభ్యత్వ జాబితాలను ఆదీవారం నాడు పరిశీలించిన ఆయన, అనంతరం జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, పోలింగ్ బూత్ వారిగా కమిటీలు వేయాలని స్పష్టం చేశారు. జిల్లాలోని 838పోలింగ్ బూత్ లలో అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ద 31మంది సభ్యులతో కమిటీలు ఎన్నుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని, మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం కల్పించాలని పేర్కొన్నారు. ఇప్పటికే రామగుండం అసెంబ్లీలో పోలింగ్ బూత్ కమిటీ ఎన్నికలు ప్రారంభించామన్న ఆయన, త్వరలో పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లో సైతం పోలింగ్ బూత్ కమిటీలు వేయనున్నామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా సభ్యత్వ ప్రభారి ఆరుముళ్ళ పోచం, జిల్లా ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారులు క్యాతం వెంకటరమణ, పోల్సాని సంపత్ రావు, నాయకులు తంగెడ రాజేశ్వరరావు, మేకల శ్రీనివాస్ యాదవ్, కావేటి రాజగోపాల్, వేల్పుల రాజన్న, శ్రీకాంత్, కారంగుల శ్రీనివాస్, ఒల్లె తిరుపతి యాదవ్, సిలివేరి సంపత్, కూకట్ల నాగరాజు, కందుల శ్రీనివాస్, నల్లవేణి శంకర్, చర్లపల్లి రాజు, అనిల్ రావు, కారంగుల నవీన్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# విటిసిలో నేర్పినటువంటి భద్రతా నియమాలను పాటించాలి

- సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలి
- విటిసిలో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు







**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 15:** సింగరేణి వ్యాప్తంగా ఈనెల 9 నుండి 21 వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని విటిసి ని భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ కోటిరెడ్డి, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా విటిసి అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ కోటిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ముందుగా విటిసి శిక్షణ నుంచే భద్రత, క్రమశిక్షణ పై అవగాహణ కల్పించడం జరుగుతుందని, అనుక్షణం భద్రతాతో విధులు నిర్వహించాలని అన్నారు. తదుపరి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విటిసిలో నేర్పినటువంటి భద్రతా నియమాలను పాటిస్తూ, అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం తనిఖీ బృందం సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజియం బండి సత్యనారాయణ, మేనేజర్ సుర్జిత్, ఎస్ఈ ఎ.శ్రీనివాస్, తనిఖీ బృందం సభ్యులు వి.ఎస్.ఇందా, జ్ఞాన సంబంధన్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యల సాధనకై 17న జరిగే బస్సు జాత కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి.జ్యోతి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 15:** మంథని సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 17న పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వస్తున్న ఆశ వర్కర్ల బస్సు జాతాను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి జ్యోతి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశా వర్కర్లకు హామీ ఇచ్చిన విధంగా 18 వేల రూపాయ లు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని , పిఎఫ్ ఈఎస్ఐ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని, అధిక పని భారాన్ని తగ్గించాలని పెండింగ్ సర్వే బిల్లులను చెల్లించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు )రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర బస్సు జాత కార్యక్రమంలో మంథని మండలంలోని ఆశ వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బూడిదగణేష్నాయకులుఆర్లసందీప్అశోక్మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జూలపల్లిలో ఉచిత వైద్య శిభిరం

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 15:** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని యాదవ కమ్యూనిటి ఆధ్వర్యంలో యాదవ సంఘం భవనంలో సోమవారం మెడికవర్ కరీంనగర్ ఆసుపత్రి వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుందని యాదవ సంఘం నాయకులు తెలియజేశారు. ఈ వైద్య శిభిరంలో బీపీ, జీఆర్బీఎస్, ఈసీజీ తదితర పరిక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జనరల్ ఫిజీషియేన్ డా, ఆర్. నాగరాజు, ఆర్థోపిడిషియన్ డా, సీ. వేణుగోపాల ఆధ్వర్యంలో రోగులను పరీక్షించనున్నట్లు తెలియజేశారు. గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని యాదవ సంఘం నాయకులు కోరారు.

# గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్





**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** కమీషనరేట్ 66 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్-2 పరీక్ష పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్163 బి ఎన్ ఎస్ ఎస్ 144సెక్షన్అమలు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు పోలీస్ కమీషనర్ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్ -2 పరీక్షల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ పెద్దపల్లి జోన్ పరిధిలోనీ గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల పట్టణం లోని ఆర్ బి హెచ్ వి స్కూల్ ఎస్ ఆర్ ఆర్ జూనియర్ కళాశాల వేంపల్లి తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు రామగుండం కమీషనరేట్ పరిధిలో 66 పరీక్ష కేంద్రాల వద్ద మరియు 15 రూట్స్ లలో 411 మంది సిబ్బంది మరియు అధికారులతో ప్రతి పరీక్షా కేంద్రం వద్ద రూట్స్‌లలో పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం మరియు అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపు కు అర్మడ్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్ గ్రూప్ 2 ఎగ్జామ్ పోలీస్ నోడల్ అధికారి అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్ ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ 2 రవీందర్ మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు లక్షెట్టిపేట్ సీఐ నరేందర్ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ హాజీపూర్ ఎస్ ఐ సురేష్ తదితరులు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఐపీఎస్ పాఠశాలలో పల్లె దంత సేవా కార్యక్రమం..




**సుల్తానాబాద్, డిసెంబర్ 15 ( ది క్రైమ్ న్యూస్):** మనిషి సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా ఉండాలంటే తరచూ దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్,జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఉదయం సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సుల్తానాబాద్ లయన్స్ క్లబ్, తెలంగాణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మణిదీప్ ఆధ్వర్యంలో పల్లె దంత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ పల్లె దంత సేవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, విద్యార్థులు దంత పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి జీవితంలో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులకు చిరుతిళ్ళు అలవాట్లు అధికంగా ఉంటాయి కాబట్టి తల్లిదండ్రులు దంతాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే నోటి వ్యాధులు తలెత్తకుండా ఉండాలంటే తరచు దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని కోరారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన మణిదీప్ ఈ పాఠశాలను ఎంపిక చేసుకుని ఇక్కడ పల్లె దంత సేవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో టి డి ఎస్ ఏ ఉపాధ్యక్షురాలు డాక్టర్ శ్రీజ గజవెల్లి, లయన్స్ క్లబ్ సభ్యులు జూలూరి అశోక్, పిట్టల వెంకటేశం, పూసాల సాంబమూర్తి, దీకొండ భూమేష్, నోముల వేణుగోపాల్, నాగమల్ల ప్రశాంత్ కుమార్, పల్ల అనిల్ కుమార్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించాలి

## - మహా అన్నదానం చేయడం అభినందనీయం - కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి - ఘనంగా ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకలు







**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం అందించాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. పట్టణంలోని ముస్లిం సోదరులతో కలిసి మజీద్ లో ప్రార్థన చేసి కేక్ కట్ చేశారు.మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్, కాంగ్రెస్ నాయకులు తూనం శ్రావణ్ కుమార్ ల ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను ఝాన్సీ రెడ్డి చేతుల మీదుగా కట్ చేసి టపాకాలు కాల్చి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పుట్టినరోజు ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని,సేవా కార్యక్రమాలు నిర్వహించి పుట్టినరోజు ప్రత్యేకత చాటుకోవాలన్నారు.ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని, ఎంతమంది గుండెల్లో స్థానం సంపాదించామన్నది ముఖ్యమని తెలిపారు.ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం మానవత్వం, దైవత్వమని తెలిపారు.అన్నదానం గొప్ప దానాలని, అన్నదానం సాటి మనిషి కడుపు నింపుతుందని, సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన శ్రావణ్ కుమార్ ను ఝాన్సీ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,మున్సిపల్ చైర్మన్ మదనపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ నర్మూటి గజానంద్, ఏఎంసీ డైరెక్టర్ లు కందాడి అచ్చిరెడ్డి, సామ రామ్మూర్తి,కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్, అనుమాండ్ల నరేందర్ రెడ్డి,మెరుగు మల్లేశం గౌడ్,చెవిటి సధాకర్, ధరావత్ సోమన్న,నల్లపు రాజు, గంజి ప్రసాద్ రెడ్డి, నడిగడ్డ శ్రీనివాస్, కిషన్ యాదవ్,వెంకన్న యాదవ్, శ్రీనివాస చారి,రాయపల్లి రాజు,లక్ష్మణ్ రావు, దేవేందర్ రాజు, సురేందర్ రాజు, బండారు వెంకన్న, ఇమ్మడి శ్రీను, ప్రవీణ్, ఎర్ర నాగిరెడ్డి,భూతం భరత్, తండ రవి,చిదిరాల రవి, క్రాంతి, చంటి,వెలుగు మహేశ్వరి,అమల,అనిత,మహేష్, సురేష్, గోపి నాయక్, అశోక్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్టాగ్ వినియోగదారులకు బిగ్ అలర్ట్.. ఇకపై ఒక వాహనానికి ఒకే ఫాస్టాగ్..




నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) టోల్ కనెక్షన్ విధానంలో కీలక మార్పులు చేసింది. గతంలో ప్రకటించిన మాదిరిగానే 'ఒక వాహనం, ఒకే ఫాస్టాగ్ ' విధానాన్ని తీసుకొచ్చింది. ఇది 2024, ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చింది. దీంతో బహుళ ఫాస్టాగ్ ల వినియోగం ఇక కుదరదు. అంటే ఒక వాహనానికి ఒకే ఫాస్టాగ్ ఉండాలన్నమాట. ఒక వాహనానికి ఒకటి కన్నా ఎక్కువ ఫాస్టాగ్ లు, లేదా ఒకటి కన్నా ఎక్కువ వాహనాలకు ఒకటే ఫాస్టాగ్ ఉండేందుకు ఇకపై అనుమతి ఉండదు. పేటీఎం ఫాస్టాగ్ వినియోగదారుల కోసం గడువును మార్చి చివరి వరకూ పొడిగించగా.. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ కొత్త వన్ వెహికిల్, వన్ ఫాస్టాగ్ విధానాన్ని తప్పనిసరి చేసింది. దీని వల్ల ఎలక్ట్రానిక్ టోల్ కనెక్షన్ సిస్టమ్ సామర్థ్యం మెరుగుపడుతుందని, ఫాస్టాగ్ ల దుర్వినియోగం అరికట్టడం సాధ్యమవుతుందని, టోల్ ప్లాజాల వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు కూడా ఈ విధానం ఉపకరిస్తుందని ఎన్ హెచ్ఏఐ చెబుతోంది. ఫాస్టాగ్ అంటే.. మన దేశంలో అమలులో ఉన్న ఎలక్ట్రానిక్ టోల్ సేకరణ వ్యవస్థ ఈ ఫాస్టాగ్. జాతీయ రహదారులపై ప్రయాణించే ప్రతి వాహనం కూడా నిర్దేశిత రుసుమును ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. అందుకోసమే ఈ అత్యాధునిక వ్యవస్థను తీసుకొచ్చారు. దీనిని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తుంది. ప్రస్తుతం 8కోట్ల మంది వినియోగదారులు ఈ ఫాస్టాగ్ లో రిజిస్టర్ అయ్యి ఉన్నారు. ఇది ఒక రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ టెక్నాలజీ. దీని ద్వారా టోల్ చెల్లింపులు ఆటోమేటిక్ గా జరిగిపోతాయి. టోల్ ప్లాజాల వద్ద ఫాస్టాగ్ ల స్టిక్కర్ ను స్కాన్ చేసిన సమయంలో ఫాస్టాగ్ కు లింక్ అయిన బ్యాంక్ ఖాతా నుంచి నగదు ఆటోమేటిక్ గా కట్ అయిపోతాయి. అయితే ఇప్పటి వరకూ ఉన్న కొన్ని సరళతర నిబంధనలతో వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే కొత్త విధానం అయిన ఒకే వాహనం.. ఒకే ఫాస్టాగ్ కాన్సెప్ట్ ను తీసుకొచ్చారు. ఒకే వాహనం.. ఒకే ఫాస్టాగ్ లక్ష్యం ఇదే.. 'వన్ వెహికల్, వన్ ఫాస్టాగ్' కాన్సెప్ట్ ప్రధాన ఉద్దేశం ఫాస్టాగ్ దుర్వినియోగాన్ని అరికట్టడమే. ఒకే ఒకే వాహనం కోసం జారీ చేసిన బహుళ ఫాస్టాగ్ నివేదికలు, అలాగే సరైన కేవైసీ లేకుండా ఫాస్టాగ్ లు పంపిణీ అయినట్లు ఆర్బీఐ తెలపడంతో.. ఆ మేరకు ఆర్బీఐ ఆదేశాలకు అనుగుణంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ చర్యను ప్రారంభించింది. అదనంగా, వాహనాల విండ్షీల్డ్‌లపై ఫ్యాగ్లను అతికించడంలో వైఫల్యం కారణంగా టోల్ ప్లాజాల వద్ద అనవసరమైన జాప్యాలు జరుగుతున్నాయి. ఇది తోటి రహదారి వినియోగదారులకు అసౌకర్యాన్ని కలిగిస్తుంది. దీనిని కూడా తగ్గించడానికి దీనిని తీససుకొచ్చింది. కేవైసీ అవసరం.. మార్గదర్శకాలకు అనుగుణంగా ఫాస్ట్ ట్యాగ్ వినియోగదారులను వారి ఫాస్ట్ ట్యాగ్ల కోసం 'నో యువర్ కస్టమర్' (కేవైసీ) ప్రక్రియను పూర్తి చేయాలని ఎన్ హెచ్ఏఐ కోరుతోంది . ఒక వేళ మీ ఫాస్టాగ్ కేవైసీ అసంపూర్తిగా ఉంటే మీరు ఈ-మెయిల్, ఎస్ఎంఎస్ లేదా జారీ చేసే బ్యాంక్ అప్లికేషన్ ఇంటర్ఫేస్ ద్వారా నోటిఫికేషన్లను స్వీకరిస్తారు. అప్డేట్ కోసం రిజిస్టర్డ్ కమ్యూనికేషన్ ఛానెళ్లను పర్యవేక్షించాలి. ఒక ఫాస్టాగ్ మరో వాహనానికి చేయలేరు.. వాహనం ఆర్సీ కాపీ ఆధారంగా ప్రతి వాహనానికి ఫాస్ట్ ట్యాగ్లు జారీ అవుతాయి. వేరొక వాహనం కోసం ఫాస్టాగ్ ఉపయోగించే ఏ ప్రయత్నమైనా టోల్ ప్లాజాల వద్ద ఈటీసీ సిస్టమ్ ద్వారా గుర్తించబడుతుంది. దీని వలన ఫాస్టాగ్ ని జారీ చేసిన బ్యాంక్ ' బ్లాక్ లిస్ట్ చేస్తుంది. అసౌకర్యాన్ని నివారించడానికి వినియోగదారులు మార్గదర్శకాలను పాటించాలని ఎన్ హెచ్ఏఐ సూచించింది.

## హెల్త్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ను రిజెక్ట్ చేశారా..?

# కారణం ఏంటో తెలుసా?

ఏదైనా అనారోగ్యం సంభవించినప్పుడు ఆస్పత్రుల్లో చికిత్సకు అయ్యే ఖర్చును లెక్కలోకి తీసుకుంటే.. ఆరోగ్య బీమా అవసరం. ఇది ఆసుపత్రి ఖర్చుల వల్ల మీరు ఆర్థికంగా చితికిపోకుండా చేస్తుంది. కుటుంబంలోని ఇద్దరు, ముగ్గురికి సాధారణ వైరల్ లేదా డెంగ్యూ సోకితే, ఆసుపత్రి బిల్లు 2-3 లక్షలు అవుతుంది. గుండె ఆపరేషన్, లేదా కిడ్నీ మార్పిడి అవసరమైతే ఖర్చు రూ.10 నుంచి 15 లక్షలకు చేరుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్య బీమా లేకపోతే, అప్పుల్లో కూరుకుపోవడం ఖాయం. ఒక్కోసారి ఆరోగ్య బీమా ఉన్నా.. మీరు దాని ప్రయోజనాన్ని పొందలేరు. ఎందుకంటే బీమా కంపెనీ క్లెయిమ్‌ను చెల్లించడానికి నిరాకరిస్తుంది. ఒక పాలసీదారుగా, మీరు దీనికి కారణాలను తెలుసుకోండి. కొన్ని కారణాల వల్ల ఆరోగ్య బీమా క్లెయిమ్‌ను కంపెనీ తిరస్కరించవచ్చు. అవేంటో చూద్దాం. క్లెయిమ్ తిరస్కరణ వెనుక ప్రధాన కారణం రాతపని, డాక్యుమెంటేషన్. వాస్తవానికి, ఆరోగ్య బీమాను క్లెయిమ్ చేస్తున్నప్పుడు, కొన్ని డాక్యుమెంట్లను సబ్ మిట్ చేయాల్సి ఉంటుంది. దీనికోసం ప్రత్యేక మార్గదర్శకాలను ఫాలో అవ్వాలి. పేపర్‌వర్క్ తో పాటు డాక్యుమెంట్లను సమర్పించడంలో ఏదైనా పొరపాటు జరిగితే దానివల్ల క్లెయిమ్ ను తిరస్కరించవచ్చు. అటువంటప్పుడు, అవసరమైన అన్ని ఫారమ్‌లను సరిగ్గా ఫిల్ చేయాలి. బీమా కంపెనీ అడిగిన వివరాలు అన్నింటినీ సమర్పించండి. డాక్యుమెంట్లు ఆలస్యంగా ఇచ్చినా లేదా ఏదైనా డాక్యుమెంట్ మిస్ అయినా, క్లెయిమ్ ఆగిపోవచ్చు. దాదాపు అన్ని ఆరోగ్య బీమా పాలసీలలో, ముందుగా ఉన్న వ్యాధులకు సంబంధించి వెయిటింగ్ పీరియడ్ ఉంటుంది. ప్రీ ఎగ్జిస్టింగ్ డిసీజెస్ అంటే.. పాలసీ తీసుకోవడానికి ముందు ఉన్న వ్యాధులు. వీటి కోసం వెయిటింగ్ పీరియడ్ ఉంటుంది. ఈ సమయంలో వ్యాధులు, చికిత్సకు అయ్యే ఖర్చులు కవర్ అవ్వవు. మీకు ప్రీ ఎగ్జిస్టింగ్ వ్యాధి ఉన్నట్లయితే.. వెయిటింగ్ పీరియడ్‌లో మీకు చికిత్స అవసరమైతే.. దానికోసం మీరు క్లెయిమ్ చేసినా దానిని రిజెక్ట్ చేస్తారు. ముందుగా ఉన్న వ్యాధుల కోసం వెయిటింగ్ పీరియడ్ సాధారణంగా 1 నుండి 4 సంవత్సరాల వరకు ఉంటుంది. ఇది పాలసీ, బీమా కంపెనీ నిబంధనలు, షరతులపై ఆధారపడి ఉంటుంది. అదేవిధంగా, తీవ్రమైన వ్యాధులు, కొన్ని ప్రత్యేక వ్యాధుల కోసం వెయిటింగ్ పీరియడ్ కూడా ఉంది. ఇది కాకుండా, మీరు కొత్త పాలసీని తీసుకున్నప్పుడు దానిలో 30 రోజుల వెయిటింగ్ పీరియడ్ కూడా ఉంటుంది. ఈ సమయంలో ప్రమాదం మినహా, ఇతర క్లెయిమ్‌లకు కవరేజీ ఉండదు. ఆరోగ్య పాలసీని కొనుగోలు చేసేటప్పుడు, మీకు ముందుగా ఉన్న ఆరోగ్య పరిస్థితి గురించి నిజాయితీగా బీమా కంపెనీకి తెలియజేయండి. పాలసీ గడువు చూస్తే.. పాలసీ గడువు చూస్తే.. ఆరోగ్య బీమా పాలసీ సాధారణంగా ఒక సంవత్సరం పాటు చెల్లుబాటవుతుంది. మీ పాలసీ గడువు ముగిసినట్లయితే దాని వల్ల ఉపయోగం ఉండదు. ఎందుకంటే అది ల్యాప్స్ అవుతుంది. పాలసీ గడువు ముగిసిన తర్వాత మీరు క్లెయిమ్ చేస్తే దానిని తిరస్కరిస్తారు. ఇలాంటి పరిస్థితిలో, పాలసీ ఎప్పటి నుంచి ఎప్పటివరకు అమల్లో ఉందో చూసుకోవడం, సమయానికి దాన్ని రెన్యువల్ చేయడం చాలా ముఖ్యం. బీమాలో కవరేజీ ఆరోగ్య బీమాలో మినహాయింపులను అర్థం చేసుకోవడం కూడా చాలా ముఖ్యం. పాలసీలో ఏ చికిత్సలు కవర్ అవ్వవు అని తెలుసుకోవడానికి, మీరు బీమా క్లెయిమ్ చేస్తున్నప్పుడు, ఒకవేళ ఉద్దేశపూర్వకంగా ఈ సమాచారాన్ని కంపెనీకి ముందుగా చెప్పకుండా ఉంటే.. వాళ్లు మీ క్లెయిమ్ ను తిరస్కరించవచ్చు. బీమా కవరేజీ ఎంత ఉండాలి? ఆరోగ్య బీమా ఎంత ముఖ్యమో.. బీమా కంపెనీకి మీ గురించి నిజం చెప్పడం కూడా అంతే ముఖ్యం. తమ ఆరోగ్య బీమా ప్లాన్‌కు సరైన కవరేజ్ ఎంతైె ఉండాలి అనేది చాలా మందికి డౌట్. నిజానికి దీని కోసం ప్రజలందరికీ వర్తించే ఏ ఒక్క ప్రత్యేక నియమం లేదు. ఆరోగ్య కవరేజ్ పరిమాణం అనేది.. మీ వయస్సు, కుటుంబ వైద్య చరిత్ర, మీరు చికిత్స చేయించుకోవాలనుకుంటున్న ఆసుపత్రి.. ఇలా వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుంది. ద్రవ్యోల్బణం సమయంలో, మీకు కనీసంరూ.10లక్షల కవరేజ్ ఉండాలి. చిన్న వయసులో హెల్త్ పాలసీని కొనుగోలు చేస్తే తక్కువ ప్రీమియం చెల్లించాలి. ఎందుకంటే చిన్న వయసులో అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు తక్కువ.

# దళితుల ఉద్ధరణకై పాటుపడిన

# మహానుభావుడు పొట్టి శ్రీరాములు

## - ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి

**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** అమరజీవి పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతిని ఆదివారం వైరా మండల మరియు పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా వైరాలో నిర్వహించారు.. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ధారా వెంకట కృష్ణారావు మండల కమిటీ ప్రధాన కార్యదర్శి కొల్లా రాంబాబు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ధారా వెంకట కృష్ణారావు మాట్లాడుతూ భారతదేశంలో అంటరానితనం గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ పోరాడినమహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని తెలిపారు.. అంతేకాక దళితులకు దేవాలయ ప్రవేశం కోసం అందరి తో సంప్రదిస్తూ దళితుల ఉద్ధరణకై పాటు పడ్డారని అదేవిధంగా సబర్మతి ఆశ్రమంలో అజ్ఞాతంలో ఉన్నటువంటి స్వాతంత్ర సమరయోధులకు సేవ చేయటం తో పాటు ఎన్నో సామాజిక సేవలు అందించిన ఇలాంటి మహనీయులను ఒక వర్గానికి, ఒక కులానికి పరిమితం చేయటం అనేది దురదృష్టకరం అని అన్నారు అనంతరం మండల కమిటీ కార్యదర్శి కొల్లా రాంబాబు మాట్లాడుతూ మనమందరం ఆ మహనీయుడు యొక్క గొప్పతనం తెలుసుకోవాలని



పోరాటపటమిని అలవర్చుకోవాలని అన్నారు వారి ప్రాణార్పణ ద్వారా భారత దేశంలో భాషా ప్రయోక్త ఏర్పడిందన్నారు.. ఈ కార్యక్రమంలో జల్లా అవినాష్, చల్లా వెంకటరమణ, వైరా వాసవి క్లబ్ వైభవం బోనాల సాయి నిఖిల్,ఆర్యవైశ్య వైరా మండల మహిళ అధ్యక్షురాలు బొగ్గవరపు సునీత,రాయల రోజా, మిట్టపల్లి పద్మజ, వైరా పట్టణ అధ్యక్షురాలు అనుమోలు కుమారి, మిట్టపల్లి మంజుల, కొణతం గీత, వజినే పల్లి చక్రవర్తి నూకల ప్రసాదరావు, కొణతాలపల్లి నగేష్,బండారు భాస్కర్ రావు, మిట్టపల్లి భాస్కరరావు, పెనుగొండ రామారావు, కొత్తూరి రమణ, మిట్టపల్లి శివ నాగభూషణం, మిట్టపల్లి భాస్కర్ రావు, రాయల వాసు, రాయల జగదీష్, వెంకటేశ్వర్లు, కొదు మూరి రవి, మిట్టపల్లి జగన్, కొణతం శ్రీను, గ్రంధి లక్ష్మీ నరసయ్య, రాయపూడి వెంకటేష్,వనమా వెంకటేష్, అనుమోలు భాస్కరరావు, నాగు బండి రామారావు, కొణతం రాజారావు, కొప్పు రావూరి సత్యనారాయణ, కర్లపాటి కామేశ్వరరావు, గజ్జల మాణిక్యమ్మ,కొదుమూరి భాగ్యలక్ష్మి రాయల అన్నపూర్ణ నూకల అన్నపూర్ణ మిట్టపల్లి మహాలక్ష్మి మిట్టపల్లి కృష్ణవేణి మిట్టపల్లి అరుణ మిట్టపల్లి సుధారాణి మిట్టపల్లి సరిత వజి నేపల్లి సునీత రంగా వాసవి, అనుమోలు రజిత, వైరా మండల మెంబర్షిప్ చైర్మన్ మిట్టపల్లి విజయ్ కుమార్ తెల్లాకుల సందీప్, వేముల కిషోర్ కాజా సైదా రావు మాలే ఉదయ్ తేజ, గుర్రం అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి మ్యారేజ్ బ్యూరో జిల్లా కార్యాలయం ప్రారంభం

## - ఉత్తమ పద్మశాలి ఉద్యోగికి సన్మానం

## - తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 15:** తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం పెద్దపెల్లి జిల్లా కార్యాలయము, మ్యారేజ్ బ్యూరో ఆఫీసును పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్ నగర్ మెయిన్ రోడ్డులో టోల్ ప్లాజా జీడీ నగర్ బస్ స్టాప్ రావి చెట్టు దగ్గర, లక్ష్మీనారాయణ నిలయం నందు ప్రారంభించారు. ప్రతి ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పద్మశాలి వధూవరుల రిజిస్ట్రేషన్ నమోదు చేయబడునని, జిల్లాలోని పద్మశాలీలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని కోరారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బసంతనగర్ కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగి బూర్ల వెంకటేశుని ఉత్తమ ఉద్యోగిగా సత్కారం పొందినందుకు అభినందిస్తూ సంఘం ఆధ్వర్యంలో చేనేత శాలువాతో ఘనంగా సన్మానించి మార్కండేయ దైవం ఫోటోను, సన్మాన ప్రశంస పత్రాన్ని అందజేశారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో



ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, ఉపాధ్యక్షులు తాటిపాముల రమేష్, సహాయ కార్యదర్శులు వేముల సతీష్ కుమార్, కన్నం తిరుపతి ఆర్గనైజింగ్ సెక్రటరీ తాటిపాముల దత్తాద్రి, ప్రాథమిక సభ్యులు బూర్ల వెంకటేష్, ఆడెపు వెంకటేశ్వర్లు, తాటిపాముల కిషన్, తాటిపాముల తిరుపతి, లక్ష్మణ్, పృధ్విరాజు, బూర్ల రవీందర్, చింతకింది కనకయ్య, కన్నం వెంకటేష్, తాటిపాముల తిరుమల, ఆడెపు రాజేశం, బూర్ల వేణుగోపాల్, తాటిపాముల పోషాలు, చింతకింది శ్రీనివాస్, నామని మల్లేష్, ఆడెపు రామకృష్ణ, బూర్ల సందీప్, రామగుండం సీనియర్ కార్పోరేటర్ కొలిపాక మల్లయ్య సుజాత, కుడికాల రవి, మారుతీ, తదితరులు పాల్గొన్నారు.

# మంథని డివిజన్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌ల నూతన కమిటీ ఎన్నిక

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)డిసెంబర్ 15:** మంథనిలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ఐఎన్టీయూసీ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, ఉపాధ్యక్షుడు ముప్పిడి నాగేష్ ల ఆధ్వర్యంలో మంథని డివిజన్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీలో మంథని డివిజన్ కమిటీ అధ్యక్షులు గా మంథని కి చెందిన ఆరుకాల రమేష్, ప్రధాన కార్యదర్శిగా ముత్తారం చెందిన కోట భీమయ్య, ఉపాధ్యక్షులుగా రామగిరి మండలానికి చెందిన ఏంజాల సతీష్, కమాన్పూర్ కు చెందిన పోలుదాసరి రవి, కోశాధికారి గా పుట్టపాక కు చెందిన కొత్త ప్రవీణ్, కార్యదర్శి గా రామగిరి మండలానికి చెందిన కన్నూరి రాజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ఐఎన్టీయూసీ యూనియన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, ఉపాధ్యక్షుడు ముప్పిడి నాగేష్‌లు తెలిపారు.



# ఇలాంటి ఛాతీ నొప్పిని నమ్మితే డేంజర్..!

## అది ప్రాణాంతక గుండె జబ్బులకు సంకేతం కావొచ్చు..!



హార్ట్ ఎటాక్, గుండెపోటు ప్రస్తుతం ఇలాంటి ప్రజల్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ రోజుల్లో చాలా మంది గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. కానీ, మన శరీరంలో ఈ గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన కొన్ని సంకేతాలు ముందుగానే కనిపిస్తాయని, వాటిని మనం పెద్దగా పట్టించుకోకపోవటం వల్లే గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాలు, మరణాలు సంభవిస్తున్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. కానీ, గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాలకు ముందు కనిపించే లక్షణాలు, సంకేతాలలో ఛాతీ నొప్పి ఒకటి. అయితే, మనలో చాలా మందికి ఛాతీ నొప్పి అనిపిస్తుంది.. కానీ, కొన్ని రకాల చాతీ నొప్పి ప్రమాదం అంటున్నారు నిపుణులు. ఇలాంటి చాతి నొప్పి కొన్నిసార్లు అకస్మాత్తుగా చాలా తీవ్రంగా మారుతుంది. ఆ తర్వాత తగ్గిపోతుంది. అలాగే, కొన్నిసార్లు ఇది తక్కువ వ్యవధిలో జరుగుతుంది. తేలికపాటిగా వచ్చిపోతుంది.. నొప్పితో పాటు, కొందరికీ ఛాతీలో మంటగా అనిపిస్తుంది. అయితే, కొన్ని రకాల ఛాతీ నొప్పి గుండె జబ్బులకు సంకేతం కావచ్చు.. దానిని విస్మరిస్తే అది ప్రాణాలకే ప్రమాదం అవుతుంది. ప్రస్తుతం గుండె సంబంధిత వ్యాధుల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. గుండె జబ్బుల విషయంలో శరీరంలో కొన్ని సంకేతాలు కనిపిస్తాయి. ఈ సంకేతాలను గుర్తించడం ద్వారా సమయానికి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు.. అందులో భరించలేనంతగా వచ్చే ఛాతీ నొప్పి చిన్నదే. దీంతో పెద్దగా ముప్పు ఏమీ ఉండదు. కానీ కొన్ని సందర్భాల్లో నొప్పి మెడ, దవడకు, తరువాత వెనుకకు లేదా కిందకి, ఒకటి లేదా రెండు చేతులకు వ్యాపిస్తుంది. మీరు ఈ రకమైన నొప్పిని అనుభవిస్తున్నట్లయితే, దానిని అస్సలు విస్మరించకూడదని వైద్య ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఈ నొప్పి గుండె సంబంధిత సమస్యలకు ప్రత్యక్ష కారణం కావచ్చునని చెబుతున్నారు. వీటిని నిర్లక్ష్యం చేయడం వల్ల గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. అటువంటి పరిస్థితిలో, వివిధ రకాల ఛాతీ నొప్పి, దానితో సంబంధం ఉన్న వ్యాధుల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. గుండె సంబంధిత ఛాతీ నొప్పి.. నిపుణుల ప్రకారం.. ఛాతీ నొప్పి సాధారణంగా గుండె జబ్బులతో ముడిపడి ఉంటుంది. అయితే గుండె జబ్బులు ఉన్న చాలా మంది వ్యక్తులు తేలికపాటి అసౌకర్యాన్ని అనుభవిస్తుంటారు. వారు వాస్తవానికి నొప్పిని వర్ణించలేరు. అటువంటి పరిస్థితిలో గుండెపోటు లేదా ఏదైనా ఇతర గుండె సమస్య కారణంగా ఛాతీ అసౌకర్యానికి గురవుతుంటారు. ఈ క్రింది లక్షణాలు ఉంటే విస్మరించకండి.. వికారం లేదా వాంతులు చల్లని చెమట శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. గుండె వేగంగా కొట్టుకుంటుంది మైకము లేదా బలహీనత ఛాతీలో ఒత్తిడి, భారం, దహనం లేదా బిగుతు వెన్ను, మెడ, దవడ, భుజాలు, ఒకటి లేదా రెండు చేతులను నలిపివేస్తున్నట్టుగా, కత్తితో పొడిచేస్తున్నట్టుగా నొప్పి నొప్పి కొన్ని నిమిషాల కంటే ఎక్కువ ఉంటుంది. చర్యతో మరింత తీవ్రమవుతుంది, కొంతకాలం తర్వాత వెళ్లి తిరిగి వస్తుంది. ఇతర రకాల ఛాతీ నొప్పి.. ఛాతీలో నొప్పి గుండెకు సంబంధించినదా లేక మరేదైనా కారణమా అని చెప్పడం కష్టం. అటువంటి పరిస్థితిలో మీరు దానిని గుర్తించడం ద్వారా నొప్పిని గుర్తించవచ్చు. సాధారణంగా, మీరు ఈ క్రింది లక్షణాలను అనుభవిస్తే గుండె సమస్య కారణంగా ఛాతీ నొప్పి వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది. మింగడానికి ఇబ్బందిగా ఉంటుంది. నొప్పి ఎక్కువ సమయం ఉంటుంది. మీరు మీ శరీర స్థితిని మార్చినప్పుడు తగ్గిపోవటం గానీ, లేదంటే మరింత తీవ్రంగా గానీ, మారుతుంది. పుల్లని రుచి లేదా ఆహారం నోటిలోకి తిరిగి రావడం గుండెల్లో మంట క్లాసిక్ లక్షణాలు రొమ్ము ఎముక వెనుక బాధాకరమైన, మండే అనుభూతి కలుగుతుంది. గుండె లేదా కడుపు సమస్యల వల్ల సంభవించవచ్చు.

# మాంసాహారం ఎక్కువగా తినేవారిలో ఈ క్యాన్సర్ ముప్పు ఎక్కువ!

మాంసం తినేవారికి కొలొరెక్టల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేసే ఒక ముఖ్యమైన సవాలు, వైద్య పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు. పెద్దప్రేగు క్యాన్సర్ జీర్ణవ్యవస్థలోని ప్రధాన అవయవాలను ప్రభావితం చేస్తుంది. ఇది పోషకాలను గ్రహించడంలో, కడుపు నుండి వ్యర్థాలను తొలగించడంలో జోక్యం చేసుకుంటుంది. కొన్ని ప్రమాద కారకాలు ఈ క్యాన్సర్‌తో సంబంధం కలిగి ఉంటాయి. మాంసాహారం ఎక్కువగా తినడం వల్ల పెద్దపేగు క్యాన్సర్ కూడా వస్తుంది. తగినంత వ్యాయామం చేయకపోవడం, స్థూలకాయంగా ఉండటం, ఆల్కహాల్ లేదా పొగాకు తాగడం, పండ్లు, కూరగాయలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం, ఫైబర్, కొవ్వు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం వంటివి పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ముఖ్యంగా రెడ్ మీట్ లేదా ప్రాసెస్ చేసిన మాంసాన్ని దీర్ఘకాలికంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మాంసాలను అధిక ఉష్ణోగ్రతల వద్ద వండినప్పుడు, అవి క్యాన్సర్ కారక రసాయనాలను ఉత్పత్తి చేస్తాయి. సమతుల్య ఆహారం, వ్యాయామం, ఆరోగ్యకరమైన శరీర బరువును నిర్వహించడం, ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండటం వంటి ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా పెద్దప్రేగు క్యాన్సర్‌ను నివారించవచ్చు. పెద్దప్రేగు క్యాన్సర్ లక్షణాలు: మలబద్ధకం, విరేచనాలు, మలంలో రక్తం, మలవిసర్జన సమయంలో కడుపునొప్పి, రక్తహీనత, అలసట, బరువు తగ్గడం వంటివి పట్టించుకోవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పెద్దప్రేగు క్యాన్సర్ లక్షణాలను అర్థం చేసుకోవడం ద్వారా, వ్యాధిని ముందస్తుగా గుర్తించి చికిత్స చేయడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చు.



# పుచ్చగింజల్ని వృద్ధాగా పారేస్తున్నారా? ఈ విషయం తెలిస్తే భద్రంగా దాచేస్తారు..

వేసవిలో పుచ్చకాయలు పుష్కలంగా అందుబాటులో ఉంటాయి. రుచితోపాటు వేసవి తాపాన్ని నివారించడంలో పుచ్చకాయలు ఉపయోగపడతాయి. అయితే పుచ్చ కాయ విత్తనాలు వృద్ధాగా పారేస్తున్నారా? ఇకపై అలా చేయకండి. ఎందుకంటే పుచ్చకాయ మాదిరిగానే దాని గింజల్లో కూడా ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. పుచ్చకాయ గింజలను బయటకు తీసి నీటితో బాగా శుభ్రం చేయాలి. తర్వాత వీటిని పొట్టు తీసి ఎండలో బాగా ఆరబెట్టాలి. ఒలిచిన పుచ్చకాయ గింజలు కూడా మార్కెట్‌లో దొరుకుతాయి. జర్నల్ ఆఫ్ ఫార్మాకోగ్నోసి అండ్ ఫైటోకెమిస్ట్రీలో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. పుచ్చకాయ విత్తనాలను (క్షయవ్యాధి) చికిత్సలో ఉపయోగిస్తారు. ఊపిరితిత్తులలో బ్యాక్టీరియా చేరడం వల్ల దగ్గు సంభవిస్తుంది. మీకు కూడా దగ్గు ఉంటే ఈ గింజలు తీసుకోవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు కూడా పుచ్చ విత్తనాలు ఎంతో మేలు చేస్తాయి. పుచ్చకాయ గింజలు మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచడంలోనూ సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. కిడ్నీలలో ఏర్పడే రాళ్లను నియంత్రిస్తుంది. మూత్రపిండాలపై ఒత్తిడిని నివారిస్తుంది. పుచ్చకాయ గింజల్లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది నరాల, కండరాల సంకోచంలో సహాయపడుతుంది. ఈ పండు గింజలు గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి కూడా సహాయపడతాయి.

# ఇన్‌కమ్ ట్యాక్స్ రిఫండ్ రాలేదా..

## ఆన్‌లైన్‌లో స్టేటస్ చూడండి.. చాలా సులభం..

పరిమితికి మించిన ఆదాయం పొందుతున్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి ఇన్ కమ్ ట్యాక్స్ చెల్లిస్తారు. ఇది అందరికీ తెలిసిన విషయమే. అయితే మీకు వర్తించే పన్ను కన్నా ఎక్కువగా ట్యాక్స్ కడితే ఆ మొత్తం మీకు రిఫండ్ గా తిరిగి వచ్చేస్తుంది. అంటే ఆర్థిక సంవత్సరానికి కట్టాల్సిన పన్ను కంటే అధికంగా చెల్లిస్తే ప్రభుత్వం తిరిగి ఇచ్చేస్తుంది. ఈ అవకాశం ఆదాయపు పన్ను చెల్లిందారులందరికీ ఉంటుంది. దీనిని ఐటీఆర్ ఫైల్ చేసే సమయంలోనే లెక్కిస్తారు. మీ బ్యాంకు ఖాతాలోనే రిఫండ్ సొమ్మును జమచేస్తారు. సక్రమంగా వివరాలు.. మీరు ఇన్ కం ట్యాక్స్ రిటర్న్ (ఐటీఆర్) ఫైల్ చేసే సమయంలో వివరాలన్నీ సక్రమంగా నమోదు చేయాలి. వాటికి సంబంధించిన పత్రాలను కూడా సమర్పించాలి. అప్పుడే ఇన్ కం ట్యాక్స్ రిఫండ్ సక్రమంగా అందుతుంది. ఒక వేళ మోసపూరిత వివరాలతో, తప్పుడు డ్యాక్యుమెంట్లు సమర్పించి రిఫండ్ పొందినట్టు నిర్ధారణ అయితే భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉంది. రిఫండ్ కోసం ఎదురుచూపులు.. ఇప్పటికే చాలామంది సరైన వివరాలు అందజేసి, ట్యాక్స్ రిఫండ్ కోసం ఎదురు చూస్తున్నారు.




వీరందరూ ఆన్ లైన్ లో స్టేటస్ ను తెలుసుకునే అవకాశం ఉంది. చాలా సులభమైన పద్ధతులతో ఆదాయపు పన్ను వాపసు స్థితిని తెలుసుకోవచ్చు. సాధారణంగా ఐటీఆర్ రీఫండ్‌లు దాఖలు చేసిన తర్వాత ఏడు నుంచి 120 రోజులలోపు ప్రాసెస్ అవుతాయి. ఈ సమయాన్ని మరింత తగ్గించడానికి చర్యలు తీసుకుంటున్నారు. తనిఖీ చేసుకోండిలా.. ముందుగా ఇన్ కం ట్యాక్స్ ఇండియా వెబ్ సైట్ లోకి వెళ్లండి. మీ యూజర్ ఐడీ (పాన్ నంబర్), పాస్‌వర్డ్, క్యాప్చా కోడ్‌ను ఉపయోగించి పోర్టల్‌కి లాగిన్ అవ్వండి. వ్యూ రిటర్న్/ఫారమ్స్ ను చూడండి. డ్రాప్ డౌన్ జాబితాలోని సెలెక్ట్ ఎన్ ఆప్షన్ లింక్‌పై క్లిక్ చేయండి. అనంతరం ఆదాయ పన్ను రిటర్న్ లింక్ ను ఓపెన్ చేయండి. అసెస్‌మెంట్ ఇయర్‌ని ఎంటర్ చేసి సబ్‌మిట్‌పై క్లిక్ చేయండి. ఐటీఆర్ రశీదు సంఖ్య మీద క్లిక్ చేసి, మీ రిఫండ్స్ వివరాలు తెలుసుకోండి.ఫారమ్ 26లోని పన్ను క్రెడిట్ స్టేట్‌మెంట్స్‌లో కూడా రీఫండ్ చెల్లింపు స్థితి నమోదవుతుంది. మీ ఐటీఆర్ బ్యాంక్ వివరాలలో సమస్య ఉంటే ఆ విషయాన్నిస్క్రీన్ పై తెలియజేస్తుంది. ఆలస్యానికి కారణాలు ఇవే.. కొన్ని కారణాల వల్ల ఐటీఆర్ రిఫండ్లు ఆలస్యం కావచ్చు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తన ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్)ను ఫైల్ చేసేటప్పుడు సరైన బ్యాంక్ ఖాతా నంబర్, ఇతర బ్యాంక్ సమాచారాన్ని నమోదు చేయడం మరచిపోవచ్చు. అలాగే ప్రయోజనాన్ని పొందడానికి కొంత తప్పుడు సమాచారాన్ని నమోదు చేసి ఉండవచ్చు. ఈ కారణాల వల్ల రిఫండ్ ప్రక్రియలో తిరస్కరణ, ఆలస్యం కలుగుతాయి. వీటిని నివారించాలంటే కచ్చితమైన సమాచారం అందజేయాలి. 26లో క్లెయిమ్ చేసుకున్న టీడీఎస్ రిటర్న్ కు సంబంధించి అసమగ్ర, లేదా తప్పు సమచారం నమోదు చేయడం వల్ల కూడా ఆలస్యం కావచ్చు. పన్ను చెల్లింపుదారులు తమ ఐటీఆర్ ను నివేదించేటప్పుడు కొన్ని వివరాలను నమోదు చేయడం మర్చిపోయి ఉండవచ్చు. అలాగే అదనపు సమాచారం, అవసరమైన పత్రాలను అందజేయకపోయినా ఆలస్యం జరగుతుంది.

## బ్రాండ్ ఒకటే.. ధర కూడా అంతే.. ఆ రెండు కార్ల మధ్య ఎందుకంత పోటీ?

మారుతీ సుజుకి కంపెనీ మొట్టమొదటి స్విఫ్ట్ కారును 2005లో దేశ మార్కెట్లోకి విడుదల చేసింది. ఇది అత్యంత ప్రజాదరణ పొందిన హ్యాచ్‌బ్యాక్‌లలో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు స్విఫ్ట్ సరికొత్త వెర్షన్ 2024 విడుదలైంది. అదే కంపెనీకి చెందిన బాలెనో కూడా ధర పరంగా స్విఫ్ట్‌కు చాలా దగ్గరగా ఉంది. దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఈ రెండు కార్లలో తేడాలు, ప్రత్యేకతలను తెలుసుకుందాం. సరికొత్తగా.. మారుతీ సుజుకి స్విఫ్ట్ కారును సరికొత్త జనరేషన్ సెట్టింగ్ లతో అప్‌డేట్ చేశారు. బయట హెడ్ ల్యాంపులు, బంపర్ల నుంచి డోర్ హ్యాండిళ్ల వరకూ కొత్త ప్యానెళ్లు ఆకట్టుకుంటున్నాయి. అయితే బాలెనో కారు పరిమాణంలో పెద్దదిగా ఉంటుంది. ఈ రెండు కార్లలో ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్‌లు, ఎల్ఈడీ ఫాగ్‌ల్యాంప్‌లు, ఎల్ఈడీ టైల్‌మ్యాంప్‌లు ఉన్నాయి. బాలెనో కారు 16 అంగుళాలు, స్విఫ్ట్ 15 అంగుళాల అల్లాయ్ వీల్స్‌తో వస్తున్నాయి. కొలతలు ఇవే.. కొలతల విషయానికి వస్తే స్విఫ్ట్ 3,860 మిమీ పొడవు, 1,735 మిమీ వెడల్పు, 1,520 మిమీ ఎత్తు కలిగి ఉంది. మరోవైపు బాలెనో 3,990 మిమీ పొడవు, 1745 మిమీ వెడల్పు,1500 మిమీ ఎత్తు ఉంది. కొత్త స్విఫ్ట్ కంటే బాలెనో 20 మిమీ తక్కువ ఎత్తులో ఉంటుంది. ఆకట్టుకునేలా.. స్విఫ్ట్ లో కొత్త ఇంటీరియర్స్ అప్‌డేట్ చేశారు. దీనిలో సరికొత్త డ్యాష్‌బోర్డ్ ఆకట్టుకుంటుంది. 9 అంగుళాల టాబ్లెట్ స్టైల్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ బాగుంది. కలర్ ఎమ్ఐడీ స్క్రీన్‌తో పాటు కొత్త ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంది. బాలెనోలో మాదిరిగానే ఎయిర్ కండిషనింగ్ నియంత్రణలు ఉన్నాయి. స్విఫ్ట్ ఆల్ బ్లాక్ ఇంటీరియర్ లో వస్తుంది. బాలెనోలో బ్లూ, బ్లాక్ కాంబినేషన్‌లో డ్యుయల్ టోన్ ఇంటీరియర్ ఏర్పాటు చేశారు. బాలెనో ఇంటీరియర్‌లో ఎక్కువ స్థలం కనిపిస్తుంది. దీని వీల్ బేస్ 2520 ఎమ్ఎమ్ కాగా, స్విఫ్ట్ వీల్ బేస్ 2450 ఎమ్ఎమ్ మాత్రమే. బాలెనోలో లాంగర్ బూట్ స్పేస్ 318 కాగా, స్విఫ్ట్ లో 265 మాత్రమే ఉంది. ఈ రెండింటిలో 9 అంగుళాల ఇన్ఫర్మేషన్ టచ్ స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఇంజిన్ సామర్థ్యం..




ఈ రెండు కార్లూ ఫీచర్ల పరంగా ఒకేలా ఉన్నప్పటికీ కొత్త స్విఫ్ట్ మాత్రం కొంచెం ఆకట్టుకుంటుంది. దీనిలో 1.2ఎన్ఏ పెట్రోల్ మూడు సిలిండర్ -సిరీస్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. ఇది 80 బీహెచ్ పీ, 111.7 ఎన్ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మరోవైపు బాలెనోలో 1.2ఎన్ఏ పెట్రోల్ నాలుగు సిలిండర్ కే-సిరీస్ ఇంజిన్ ఉంది. దీని నుంచి 88.5 బీహెచ్ పీ, 113 ఎన్ఎమ్ టార్క్ ఉత్పత్తి అవుతుంది. బాలెనో సీఎన్ జీ ఎంపికతో కూడా అందుబాటులో ఉంది. మారుతీ స్విఫ్ట్ కు మాత్రం లేదు. ధరలు.. కొత్త మారుతీ స్విఫ్ట్ ప్రారంభ ధర 6.49 లక్షలు కాగా, బాలెనో రూ. 6.66 లక్షలకు అందుబాటులో ఉన్నాయి. ఇక మోడల్ స్విఫ్ట్ కారు రూ.9.49 లక్షలు కాగా, బాలెనో ఆల్ఫా రూ. 9.88 లక్షలకు లభిస్తున్నాయి. ఇవన్నీ ఎక్స్ షోరూమ్ ధరలు.

## ఎఫ్‌డీ ఖాతాదారులకు గుడ్‌న్యూస్.. స్థిర ఆదాయం కోరుకునే వారికి అదిరే వడ్డీ



ఫిక్స్‌డ్ డిపాజిట్, టైమ్ డిపాజిట్ లేదా టర్మ్ డిపాజిట్‌లు భారతదేశంలో అత్యంత అనుకూలమైన పెట్టుబడి ఎంపికగా నిలుస్తున్నాయి. తక్కువ-రిస్క్ ప్రొఫైల్‌కు విలువ ఇవ్వడంతో ఈ పథకాలు అత్యంత ప్రజాదరణ పొందాయి. చాలా మంది పెట్టుబడిదారులు తమ అదనపు నిధులను నిర్ణీత వ్యవధిలో నమ్మకంగా పెట్టుబడి పెడతారు. అలాగే ఎంచుకున్న వ్యవధిలో లేదా మెచ్యూరిటీ సమయంలో స్థిరమైన వ్యవధిలో స్థిర వడ్డీ చెల్లింపులను పొందుతారు. వివిధ బ్యాంకులు పెట్టుబడి వ్యవధిని బట్టి 3 నుంచి 7.50 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తాయి. ఈ నేపథ్యంలో భారతదేశంలో ప్రముఖ బ్యాంకులు అందించే ఎఫ్‌డీ వడ్డీ రేట్ల గురించి ఓ సారి తెలుసుకుందాం. ఎస్‌బీఐ ఎఫ్‌డీ వడ్డీ రేట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెట్టే కస్టమర్‌లకు వడ్డీ రేట్లు 3 శాతం నుంచి 7.50 శాతం వరకు ఉంటాయి. సీనియర్ సిటిజన్‌లు అదనంగా 50 బేసిస్ పాయింట్లు (బీపీఎస్) పొందుతారు. ప్రత్యేకించి ఒక సంవత్సరంలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలకు బ్యాంక్ 6.80 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. అంతేకాకుండా రెండు సంవత్సరాల నుంచి మూడు సంవత్సరాల కంటే తక్కువ కాల వ్యవధికి, బ్యాంక్ 7 శాతం రేటును అందిస్తుంది. పీఎన్‌బీ అక్టోబర్ 10, 2023 నాటికి పీఎన్‌బీ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను 3.50 శాతం నుంచి 7.50 శాతం వరకు అందిస్తుంది. ప్రత్యేకించి ఒక సంవత్సరంలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం సాధారణ పెట్టుబడిదారులకు వడ్డీ రేటు 6.75 శాతంగా ఉంది. సీనియర్ సిటిజన్‌లు ఒక సంవత్సర ప్రణాళికలో 7.25 శాతం అధిక రేటును అందుకుంటారు. ఐసీఐసీఐ బ్యాంక్ మే 14, 2024 నాటికి ఈ బ్యాంక్ తన ఎఫ్‌డీ పథకాలకు వడ్డీ రేట్లను 3 శాతం నుంచి 7.50 శాతం పరిధిలో అందిస్తుంది. అదే సమయంలో సీనియర్ సిటిజన్‌లు అదనపు 0.5 శాతం వడ్డీని పొందుతారు. దీని ఫలితంగా 7 రోజుల నుండి 10 సంవత్సరాల వరకు వివిధ పదవీకాలాల్లో రేట్లు 3.50 శాతం నుండి 7.50 శాతం వరకు ఉంటాయి. ఒక సంవత్సరంలో మెచ్యూర్ అయ్యే ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం సాధారణ కస్టమర్‌లకు 6.70 శాతం వడ్డీ రేటును అందిస్తారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఒక సంవత్సరం ఫిక్స్‌డ్ డిపాజిట్లకు ఆకర్షణీయమైన వడ్డీ రేటును అందిస్తుంది. సాధారణ పెట్టుబడిదారులు 6.60 శాతం రేటును పొందవచ్చు, అయితే సీనియర్ సిటిజన్లు అటువంటి డిపాజిట్లపై 7.10 శాతం అధిక రేటుకు అర్హత పొందుతారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సాధారణ కస్టమర్లకు 3 శాతం నుంచి 7.75 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. మెచ్యూరిటీ వ్యవధిని బట్టి మారుతూ ఉంటుంది.

## హోమ్‌లోన్ ముందస్తు చెల్లింపుతో బోలెడు లాభాలు.. వడ్డీ బాదుడు నుంచి రక్షణ

సొంతిల్లు అనేది ప్రతి ఒక్కరి చిరకాల కల. ఈ కలను నెరవేర్చుకునేందుకు ఏళ్ల తరబడి దాచుకున్న పొదుపు సొమ్ముతో పాటు హోమ్ లోన్ తీసుకుంటూ ఉంటారు. అయితే కొంతమంది హోమ్‌లోన్ తీసుకున్న వెంటనే ఏదైనా అనుకోని సొమ్ము చేతికందితే ప్రీ పెమెంట్ చేద్దామని అనుకుంటూ ఉంటారు. ముఖ్యంగా మీరు గత ఒకటి లేదా రెండు సంవత్సరాలలో హోమ్ లోన్ తీసుకుంటే వడ్డీ రేట్ల పెరుగుదల మీపై ప్రభావం చూపే అవకాశం ఉంది. కాబట్టి మీరు కష్టపడి సంపాదించిన డబ్బులో కొంత భాగాన్ని ఆదా చేసుకోవాలని చూస్తూ హోమ్ లోన్ ప్రీపేమెంట్ గురించి కూడా ఆలోచిస్తూ ఉండవచ్చు. అదే జరిగితే, ఈ నిర్ణయం తీసుకునే ముందు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. మీరు గృహ రుణం తీసుకున్నప్పుడు రుణానికి సంబంధించి ప్రారంభ సంవత్సరాల్లో ఈఎంఐలో వడ్డీ భాగం ఎక్కువగా ఉండే విధంగా ఇది క్రమబద్ధీకరిస్తారు. కాలక్రమేణా ఇది క్రమంగా తగ్గుతుంది. అంటే వడ్డీ భాగం తగ్గుతుంది. కాబట్టి ఆదర్శంగా మీరు ఎంత త్వరగా రుణాన్ని ముందస్తుగా చెల్లిస్తే అంత మంచిది. ఈ విధంగా మీరు ప్రీపెయిడ్ చేసిన డబ్బు నేరుగా హోమ్ లోన్ యొక్క అసలైన మొత్తాన్ని తగ్గించే దిశగా వెళుతుంది కాబట్టి మొత్తం వడ్డీ ధరపై పెద్ద ప్రభావం ఉంటుంది. హోమ్ లోన్‌ను పూర్తిగా తిరిగి చెల్లించడానికి పెద్ద మొత్తాన్ని ఉపయోగిస్తే, సంభావ్యంగా అధిక వడ్డీ రేటుతో అత్యవసర పరిస్థితిలో మీరు మళ్లీ డబ్బు తీసుకోవాల్సి ఉంటుందని మీరు తెలుసుకోవాలి.చాలా మంది వ్యక్తుల కోసం రుణ వడ్డీ రేట్లు 9 శాతం మించిపోయాయి. ఈ ఎలివేటెడ్ రేటు నిస్సందేహంగా అధిక వడ్డీ ఖర్చుల కారణంగా బడ్జెట్‌లను దెబ్బతీస్తుంది. చాలా మంది సురక్షితమైన రుణ స్థాయిలుగా భావించే దాని కంటే ఈ రేట్లు ఇప్పుడు ఎక్కువగా ఉన్నాయని పరిగణనలోకి తీసుకుంటే ముందస్తు చెల్లింపు ఎంపికను తీవ్రంగా పరిగణించడం మంచిది. గృహ రుణాలు పన్నుల తర్వాత ప్రభావవంతమైన వడ్డీ రేట్లను తగ్గించే పన్ను ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, రుణాన్ని తొలగించే లక్ష్యంతో ఉన్నవారు ఏకమొత్తం మరియు/లేదా కాలానుగుణంగా ముందస్తు చెల్లింపులు చేయడం గురించి ఆలోచించాలి. అయితే ముందస్తు చెల్లింపుల కోసం మీ అత్యవసర నిధిని ఉపయోగించవద్దని నిపుణులు సూచిస్తున్నారు. అత్యవసర పరిస్థితులు ఎప్పుడైనా సంభవించవచ్చు కాబట్టి మీ ఎమర్జెన్సీ ఫండ్‌లోని డబ్బు తాకకూడదని పేర్కొంటున్నారు. మీరు పొదుపు ఖాతాలో మిగులు నగదు లేదా మిగులు ఎఫ్‌డీ వంటి రుణ సాధనాలను కలిగి ఉంటే మీ హోమ్ లోన్‌పై విధించే వడ్డీ కంటే చాలా తక్కువ వడ్డీని పొందాలి. అలాగే ఆ డబ్బును ప్రీపేమెంట్ కోసం ఉపసంహరించుకుని, తిరిగి చెల్లించాలి. ఇది మీ బకాయి ఉన్న అసలు మొత్తాన్ని తక్షణమే తగ్గించి, దానిపై విధించే వడ్డీలో తేడాను కలిగిస్తుంది. మీరు మీ ప్రస్తుత ఆదాయం నుండి కొంత డబ్బును విత్‌డ్రా చేయడం ద్వారా మీ ఈఎంఐను పెంచగలిగితే అది చాలా మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.



# వ్యాపారం

## బజాజ్ నుంచి రూ.లక్షలోపు ధరలో కొత్త ఈ-స్కూటర్.. లాంచింగ్ ఎప్పుడంటే..



ఎలక్ట్రిక్ స్కూటర్లకు మన దేశంలో మంచి డిమాండ్ ఉంది. మహిళలు, పురుషులు కూడా ఈ-స్కూటర్లను ఎక్కువగా వినియోగిస్తున్నారు. అన్ని కంపెనీలు తమ తమ ఉత్పత్తులను లాంచ్ చేస్తున్నాయి. ఇప్పటికే మార్కెట్లో ఉన్న ఎలక్ట్రిక్ స్కూటర్ల ధరలు కాస్త ఎక్కువగా ఉండటంతో మరింత తక్కువ ధరలకు ఈ-స్కూటర్లను అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని టాప్ కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటికే ఓలా ఎలక్ట్రిక్ తమ చవకైన స్కూటర్ ను తీసుకొచ్చింది. ఇప్పుడు మరో ప్రముఖ బ్రాండ్ బజాజ్ ఆటో అనువైన బడ్జెట్లో ఓ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ ను తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. త్వరలోనే బజాజ్ చేతక్ నుంచి చవకైన స్కూటర్ అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.. పెరుగుతున్న అమ్మకాలు.. బజాజ్ ఆటో గత కొన్ని నెలలుగా మంచి అమ్మకాల గణాంకాలను సాధిస్తోంది. ప్రస్తుత ఉత్పత్తి శ్రేణి మార్కెట్లో బ్రాండ్ ను మంచి స్థానంలో నిలిపాయి. ఇప్పుడు, కంపెనీ ఎలక్ట్రిక్ స్కూటర్ శ్రేణిని విస్తరించడానికి సిద్ధమవుతోంది. భారతదేశంలో ఎంట్రీ లెవల్ ఇ-స్కూటర్‌ను పరిచయం చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అయితే ఈ లాంచ్ కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా కంపెనీ విడుదల చేయలేదు. అయితే, కొన్ని నివేదికలు వచ్చే నెలలో విడుదల చేయవచ్చని సూచించాయి. ఆ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాకేష్ శర్మ ఇప్పటికే ఈ వార్తలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కొత్త స్కూటర్ ప్రజలను ఆకట్టుకునేలా ఉంటుందని ఆయన అన్నారు. అంచనా ధర ఇలా.. వస్తున్న నివేదికలను బట్టి రానున్న కొత్త స్కూటర్ కొత్త బ్యాటరీతో వస్తుంది. ఈ స్కూటర్ రూ. 1 లక్ష (ఎక్స్-షోరూమ్) లోపు ఉంటుందని భావిస్తున్నారు. ఇది టెక్-లోడెడ్ అర్బేన్ వెర్షన్ కింద ఉంటుందని అంటున్నారు. రూ. 1 లక్ష ధర పరిధిలో, వినియోగదారులు పరిమిత రంగు ఎంపికలను పొందే అవకాశం ఉంది. ప్రీమియం షేడ్ ఉండదు. వాస్తవానికి, మరింత సరసమైనదిగా చేయడానికి కొన్ని ఫీచర్లు తగ్గించే అవకాశం ఉంది. బ్రాండ్ రాబోయే ట్రీట్‌లో మిశ్రమాలను అందించకపోవచ్చు, ఎందుకంటే దీనికి బదులుగా స్టీల్ వీల్స్‌తో ట్రీట్ చేస్తోంది. వాహనంలో డిస్క్ బ్రేక్‌లు ఉండవని సమాచారం. దీనికి రెండు చివర్లలో డ్రమ్ బ్రేక్‌లు ఉంటాయని చెబుతున్నారు. ప్రీమియం ఫీచర్లు ఉండకపోవచ్చు.. ఫీచర్ల విషయానికి వస్తే, పాత వెర్షన్‌లలో కనిపించే ప్రాథమిక ఎల్సీడీ యూనిట్ కొనసాగే అవకాశం ఉంది. అలాగే రెండు క్యూబీ పాకెట్‌లను పొందుతుందని భావిస్తున్నారు. ఇది రైడర్‌లు ఫోన్‌లు, గాడ్జెట్‌లు లేదా నిక్‌నాక్‌లను నిల్వ చేయడానికి అనుమతిస్తుంది. కంపెనీ ప్రస్తుతానికి పవర్‌ట్రెయిన్ ఎంపికలను వెల్లడించలేదు. అయినప్పటికీ, ఇది అర్బేన్ వేరియంట్ వలె అదే బ్యాటరీ సెటప్‌ను ఖర్చు తగ్గించే పద్ధతిలో ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుత లైనప్.. ప్రస్తుతం బజాజ్ భారతీయ మార్కెట్లో రెండు ఎలక్ట్రిక్ స్కూటర్లను కలిగి ఉంది. అవి అర్బేన్, ప్రీమియం. మునుపటి ధర రూ. 1.23 లక్షలు కాగా, రెండో ధర రూ. 1.47 లక్షలు. ఈ ధరలన్నీ ఎక్స్-షోరూమ్.

## ఆరోగ్య బీమాతో దీమా ఉండదా..? నగదురహిత సేవలను పొందడం సులభమేనా..?



ఆరోగ్య బీమా అంటే తరచుగా నగదు రహిత ప్రయోజనాలను అందిస్తున్నట్లు ప్రచారం చేస్తూ ఉంటారు. అయితే ఇది అన్ని పరిస్థితులలో నిజంగా నగదు రహితం కాదని అర్థం చేసుకోవడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. కొన్నిసార్లు ఆసుపత్రులు బిల్లులను పెంచడానికి అనవసరమైన విధానాలు పాటించకపోవడ వల్ల బీమా చెల్లింపు ఆలస్యం లేదా తిరస్కరణలకు దారి తీస్తుంది. మరోవైపు చికిత్స అవసరమైనప్పటికీ బీమా సంస్థలు సాంకేతికతలు లేదా పాలసీ మినహాయింపుల ఆధారంగా క్లెయిమ్‌లను తిరస్కరించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నగదు రహిత ఆరోగ్య బీమా గురించి వివరాలను తెలుసుకుందాం. కవరేజ్ పరిమితులు ఆరోగ్య బీమా పాలసీలు సాధారణంగా కవరేజీ పరిమితులను కలిగి ఉంటాయి. కొన్ని విధానాలు లేదా చికిత్సలు కవర్ చేయబడవు లేదా నిర్దిష్ట ఆసుపత్రులు లేదా ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు మాత్రమే పరిమితమై ఉంటాయి. చికిత్స లేదా ప్రొవైడర్ మీ బీమా పరిధిలోకి రాకపోతే మీరు జేబులో లేని ఖర్చులను చెల్లించాల్సి రావచ్చు. తగ్గింపులు, సహ-చెల్లింపులు చాలా ఆరోగ్య బీమా పథకాలు తగ్గింపులు, చెల్లింపులతో వస్తాయి. తగ్గింపులు అనేది మీ భీమా కవరేజీని ప్రారంభించే ముందు మీరు తప్పనిసరిగా జేబులో నుంచి చెల్లించాల్సిన మొత్తం, అయితే కొన్ని సేవల కోసం మీరు చెల్లించాల్సిన స్థిర మొత్తాలు కోపేమెంట్‌లు వంటి వివరాలను తెలుపుతుంది. బీమాతో కూడా మీరు ఇప్పటికీ ఈ ఖర్చులను చెల్లించాల్సి ఉంటుంది. నాన్-నెట్‌వర్క్ ప్రొవైడర్లు మీరు మీ ఇన్సూరెన్స్ నెట్‌వర్క్‌లో లేని ఆరోగ్య సంరక్షణ ప్రదాత నుంచి చికిత్స పొందితే మీ భీమా చికిత్స యొక్క పూర్తి ఖర్చును కవర్ చేయకపోవచ్చు. అయితే బీమా చెల్లించాక మిగిలిన వ్యత్యాసాన్ని చెల్లించే బాధ్యత మీపై ఉంటుంది. నగదు రహిత ప్రయోజనాలు సాధారణంగా బీమా సంస్థ నెట్‌వర్క్‌లోని ఆసుపత్రులకు మాత్రమే వర్తిస్తాయి. మీరు నాన్-నెట్‌వర్క్ హాస్పిటల్‌కి వెళితే మీరు చాలావరకు ముందుగా చెల్లించి తర్వాత రీయింబర్స్‌మెంట్‌ను క్లెయిమ్ చేసుకోవాల్సి ఉంటుంది. డాక్యుమెంటేషన్ ఆస్పత్రిలో జాయిన్ అయ్యే ముందు ఆసుపత్రులు మీ బీమా మరియు చికిత్స కవరేజీని బీమా సంస్థతో ధృవీకరిస్తాయి. అసంపూర్తిగా లేదా తప్పిపోయిన పత్రాలు ఆమోదాలను ఆలస్యం చేయగలవు. ప్రారంభంలో బిల్లులను సెటిల్ చేయాల్సి వస్తుంది. ప్రీ-అథరైజేషన్ అవసరాలు కొన్ని చికిత్సలు లేదా విధానాలు కవర్ చేసే ముందు మీ బీమా కంపెనీ నుండి ముందస్తు అనుమతి అవసరం. మీరు ముందస్తు అధికారాన్ని పొందడంలో విఫలమైతే, మీ బీమా కవరేజీని తిరస్కరించవచ్చు. పూర్తి ఖర్చుకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుంది. మినహాయింపులు, పరిమితులు బీమా పాలసీలు తరచుగా కొన్ని చికిత్సలు, విధానాలు లేదా షరతులపై మినహాయింపులు, పరిమితులను కలిగి ఉంటాయి. మీ చికిత్స ఈ మినహాయింపులు లేదా పరిమితులలో ఒకదాని కిందకు వస్తే మీ భీమా దానిని కవర్ చేయకపోవచ్చు. ఆ వ్యత్యాసాన్ని మీరు జేబులో నుండి చెల్లించాల్సి ఉంటుంది. క్లెయిమ్ పరిశీలన బీమా సంస్థలు మీ పాలసీ కవరేజీకి అనుగుణంగా ఉండేలా క్లెయిమ్‌లను జాగ్రత్తగా పరిశీలిస్తాయి. పాలసీలోని వ్యత్యాసాలు లేదా మినహాయింపులు క్లెయిమ్ తిరస్కరణలకు దారితీయవచ్చు.

# చందన

# బాధ్యతను సవాల్‌గా తీసుకుంది



మహిళలు ఇంటి బాధ్యతలను సమర్ధంగా నిర్వహించగలరు. అంతకన్నా సమర్ధతంగా తమ సత్తా ఏంటో నిరూపించగలరు. అసాధ్యాలను సుసాధ్యం చేస్తూ తండ్రి అమ్మాలనుకున్న కంపెనీ బాధ్యతలను చేపట్టి కార్పొరేట్ దిగ్గజాలకు దీటుగా ఏడు వేల కోట్ల రూపాయల వ్యాపార సామ్రాజ్యాన్ని నిలబెట్టిన మహిళ జయంతి చౌహాన్. ఎవరీమే..? అనేవారికి ఆమె ప్రతిభే ఆమెను పరిచయం చేస్తుంది. రెండేళ్ల క్రితం వరకు జయంతి చౌహాన్ తనకు నచ్చిన రంగమైన ఆర్కిటెక్చర్‌కు సంబంధించిన ఓ అంతర్జాతీయ కంపెనీని విజయవంతంగా నడిపిస్తూ ఉండేది. ఆమె తండ్రి భారతీయ బహుళజాతి కంపెనీ అయిన బిస్లరీకి రమేష్ చౌహాన్ చైర్మన్. కూతురిని మొదట ఈ వ్యాపార రంగంలోకి రమ్మని అడిగాడు. కానీ, వ్యాపార రంగంలో ఆసక్తి లేక ఆమె నిరాకరించింది. రమేష్ చౌహాన్ వయసు పై బడుతుండటం, ఎవరి మద్దతూ లేక?ోవడంతో కంపెనీని అమ్మాలని పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీల యజమానులతో చర్చలు జరిపారు. 2022లో చేసిన చర్చలు సఫలం అయ్యాయి. కానీ, డీల్ అమలు కాలేదు. ఆ సమయంలో జయంతి చౌహాన్ తన తండ్రి కంపెనీకి నాయకత్వం వహించడానికి ముందుకు వచ్చింది. బిస్లరీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి కంపెనీలో పెద్ద మార్పు కనిపించింది.ఫ్యాషన్ ఐకాన్.. ఢిల్లీ, ముంబయ్ నగరాలలో జయంతి బాల్యం గడిచింది. ఆ తర్వాత ఫ్యాషన్ రంగం అంటే ఉన్న ఇష్టంతో ఆమె అమెరికాలోని లాస్ ఏంజిల్స్ ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూట్ నుంచి స్టైలింగ్‌లో పట్టా ?ందింది. లండన్ కాలేజ్ ఆఫ్ ఫ్యాషన్‌లో ఫొటోగ్రఫీ, ఫ్యాషన్ స్టైలింగ్‌లో తన నైపుణ్యాలను మెరుగుపరుచుకుంది. తనదైన స్టైల్ మార్క్‌తో ఫ్యాషన్ ఐకాన్‌గా గుర్తింపు ?ందింది. స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్, యూనివర్సిటీ ఆఫ్ లండన్ నుంచి అరబిక్‌లో బిఏ కూడా చేసింది. కొత్త పానీయాల పరిచయం.. బిస్లరీ కంపెనీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తనదైన మార్క్‌ను చూపింది. వాటర్ కంపెనీ నుంచి కార్బొనేటెడ్ డ్రింక్స్‌ను పరిచయం చేసింది. ఈ కొత్త ఉత్పత్తులు సంస్థకు మరింత లాభదాయకంగా మారాయి. డిజిటల్, సోషల్ మీడియా ?ిట్‌ఫారమ్‌ల ద్వారా ప్రచారం కూడా ఉత్పత్తి వృద్ధిని పెంచింది. శీతల పానీయాల పరిశ్రమలోని దిగ్గజ కంపెనీలకు బిస్లరీ ప్రవేశం ఓ సవాల్‌గా మారుతుందని మార్కెట్ నిపుణులు భావించేంతగా కృషి జరిగింది. దీంతో టాటా గ్రూప్‌తో డీల్ కుదిరి, మినరల్ వాటర్ బ్రాండ్‌లలో పెట్టుబడులు పెట్టింది. ఇతర కార్పొరేట్ కంపెనీలతో జయంతి చౌహాన్‌కు చెందిన బిస్లరీ ఇంటర్నేషనల్ ?ోటీపడుతోంది. జయంతి తన 42 ఏళ్ల వయసులో వైస్ చైర్‌పర్సన్ హోదాతో కంపెనీని దిగ్విజయంగా నడిపిస్తోంది. సేల్స్, మార్కెటింగ్ బృందానికి కూడా నాయకత్వం వహిస్తోంది. వ్యాపార రంగంలో తన నైపుణ్యాలను చూపలేనేమో అని సందేహించి తొలుత వెనకడుగు వేసినా, తండ్రి మీద ప్రేమతో తీసుకున్న బాధ్యతను మరింత దిగ్విజయంగా నడిపిస్తూ కార్పొరేట్ దిగ్గజాలకే ఔరా అనిపిస్తోంది. 'సమస్య మనదే, సవాల్ కూడా మనదే' అని నవ్వుతూ సమాధానమిచ్చే జయంతి లాంటి వ్యక్తులు ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తారు.

# ఇంజినీర్ టు క్రియేటివ్ డైరెక్టర్..



నేర్చుకోవాలనే తపన ఉంటే... అదే తపస్సు. ఆ తపస్సు ఫలితాలు ఊరకే పోవు. విజయాలకు బలాన్ని ఇస్తాయి. ఎలాంటి డిగ్రీలు, అనుభవం లేకుండానే ఎంటర్‌టైన్‌మెంట్ ప్రపంచంలోకి అడుగుపెట్టింది స్నేహిల్ దీక్షిత్ మెహ్రా. వేగంగా నేర్చుకోవాలనే తపన ఆమె బలం. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, రైటర్, కంటెంట్ క్రియేటర్, యాక్టర్, క్రియేటివ్ డైరెక్టర్‌గా బహుముఖ ప్రజ్ఞను సొంతం చేసుకుంది. జర్నలిస్ట్ కావాలనుకుంది స్నేహిల్. 'అదేం కుదరదు. ప్రొఫెషనల్ డిగ్రీ ఉండాల్సిందే' అన్నారు తల్లిదండ్రులు. దీంతో భో?ిల్‌లో ఇంజినీరింగ్ చేసింది. చదువు పూర్తయిన తరువాత ముంబైలోని ఒక ఐటీ సంస్థలో పనిచేసింది. ఉద్యోగం చేస్తున్న మాటేగానీ తన మనసంతా టీవీ రంగంపైనే ఉండేది. ఒక ఫైన్ మార్నింగ్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఒక చానల్‌లో ట్రైనీగా చేరింది. తల్లిదండ్రులు ఆందోళన పడ్డారు.'జర్నలిజంలో ఎలాంటి డిగ్రీ లేకుండా నెగ్గుకు రావడం కష్టం' అన్నారు. ఆ తరువాత తల్లి మాత్రం 'ఫరవాలేదు' అన్నట్లుగా మాట్లాడింది. అండగా నిలబడింది. ముంబైలో ఉండే సోదరుడుప్రోత్సహించాడు. కొత్త ప్రయాణంలో స్నేహిల్‌కు ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. 'ఓటమిని దరి చేరనివ్వవద్దు' అని బలంగా అనుకునే స్నేహిల్ ఎప్పుడూ వెనకడుగు వేయలేదు. సవాళ్లను విజయవంతంగా అధిగమిస్తూ వెళ్లింది. సవాళ్లను అధిగమించే శక్తి తనకు త్వరగా నేర్చుకునే నైపుణ్యం నుంచి వచ్చింది. స్టోరీ టెల్లింగ్‌పై ఉన్న ?ిషన్‌తో టెలివిజన్ నుంచి ఓటీటీకి అక్కడి నుంచి సోషల్ మీడియాకు వచ్చిన స్నేహిల్ ప్రతిచోటా తనను తాను నిరూపించుకుంది. ఎన్నో షోలు చేసి రైటర్‌గా, క్రియేటివ్ డైరెక్టర్‌గా మంచి పేరు తెచ్చుకుంది. 'అప్‌హరణ్' వెబ్ సిరీస్‌లో నటించడం ద్వారా నటిగా కూడా మంచి మార్కులు తెచ్చుకుంది. ఇదంతా ఒక్క ఎత్తయితే 'హీరామండీ' కోసం డైరెక్టర్ సంజయ్ లీలా భన్సాలీ టీమ్‌లో చేరడం మరో ఎత్తు. రైటింగ్ విభాగంలో పనిచేసిన స్నేహిల్‌కు సంజయ్ లీలా భన్సాలీ కొన్ని సీన్‌లను డైరెక్ట్ చేసే అవకాశం ఇచ్చాడు. ఆ సీన్‌లు బాగా చేయడంతో 'హీరామండీ' సిరీస్‌కు అడిషనల్ డైరెక్టర్‌గా ప్రమోట్ అయింది. 'ఇది పదిహేడు సంవత్సరాల కష్టఫలితం. భన్సాలీతో పని చేయడం వరంలాంటిది. ఫిల్మ్‌మేకర్,ప్రొడ్యూసర్‌గా ఆయనకు మూడు దశాబ్దాల అనుభవం ఉంది. ఆయన అనుభవాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. ఆయనతో పనిచేయడం అంటే ఫిల్మ్ స్కూల్‌లో చేరి ఎన్నో విషయాలు నేర్చుకోవడంలాంటిది' అంటుంది స్నేహిల్. ఇక ఇన్‌ఫ్లూయెన్సర్‌గా తన అనుభవాన్ని గురించి చెబుతూ... 'కామెడీ అనేది రిస్క్. కొన్నిసార్లు ప్రేక్షకులకు ఏది నచ్చుతుందో, ఏది నచ్చదో ఊహించలేము. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌గా నా వీడియోల నుంచి ఇన్‌స్టంట్ ఫీడ్‌బ్యాక్ తెలుసుకునేదాన్ని. ఫలానా వీడియో అభ్యంతరకరంగా, నొప్పించేలా ఉంది అనే కామెంట్స్ కనిపిస్తే వెంటనే ఆ వీడియోను తొలిగించేదాన్ని. ఎవరినీ నొప్పించకుండా అందరూ హాయిగా నవ్వుకునేలా కంటెంట్‌ను రూ?ందించడం అనేది నిజంగా సవాలే' అంటుంది బహుముఖ ప్రజ్ఞాశాలి స్నేహిల్ దీక్షిత్ మెహ్రా. కలల దారిలో... కలలు కనడం అనేది నాకు చిన్నప్పటి నుంచే అలవాటు. కల కనడం గొప్ప ఉత్సాహాన్ని ఇస్తుంది. అయితే ఉత్సాహం దగ్గర మాత్రమే ఆగిపోకుండా నా కలను సాకారం చేసుకోవడానికి కష్టపడ్డాను. నేర్చుకోవాలనే ఉత్సాహం, నిరంతర కష్టం మనకు విజయాన్ని చేకూరుస్తాయి. %-% స్నేహిల్ దీక్షిత్ మెహ్రా

# అమ్మలకు కునుకు పాట్లు!



వేసవి సెలవులు అమ్మలకు కంటి మీద కునుకును దూరం చేస్తున్నాయి. పిల్లలు ఇంటిపట్టున ఉంటే తల్లులకు సంతోషమే! అయితే, మారిన కాలమాన పరిస్థితుల్లో చాలామంది మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ క్రమంలో పిల్లలు ఇంటిపట్టున ఉండటంతో వారి యోగక్షేమాల గురించి ఆలోచిస్తూ అమ్మలు కుంగిపోతున్నారట. ఉద్యోగాలు చేయని మహిళలు సైతం పనిభారంతో సతమతమవుతున్నారని ఓ అధ్యయనంలో తేలింది. పిల్లలు ఇంట్లోనే ఉండటం, పని పెరగడం ఈ కారణాలన్నీ అమ్మను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయట. ఫలితంగా వారు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవ్వడమే కాక, నిద్రలేమితో బాధపడుతున్నారని సర్వే సారాంశం. సెలవుల కారణంగా పిల్లల నిద్రవేళల్లో మార్పులు కూడా తల్లుల్లో నిద్రలేమికి కారణంగా విశ్లేషిస్తున్నారు. చిన్నారులు వేళ కాని వేళ పడుకోవడం, తక్కువ నిడివి నిద్ర కారణంగా వారి సంరక్షణ బాధ్యత పెరుగుతున్నదట. వారి ఆలనాపాలనా చూస్తూ అమ్మలు ప్రశాంత నిద్రకు దూరమవుతున్నారని స్టడీ చెబుతున్నది. మొత్తంగా ఉద్యోగాలు చేస్తున్న తల్లులకు, ఇంటిపట్టున ఉంటున్న అమ్మలకు వేసవి సెలవులు భారంగానే గడుస్తున్నాయి. అయితే, పిల్లలను వేసవి శిక్షణ తరగతులకు పంపితేనో, ఇతర వ్యాపకాల్లో బిజీగా ఉంచితేనో కొంతలో కొంతైనా సమయం చిక్కుతుందని సర్వేకారులు చెబుతున్నారు.

# చల్లని పానీయాలు!

వేసవి తుదకు వచ్చింది. అకాల వర్షాలు ఓ రెండు రోజులు వాతావరణాన్ని చల్లబరచినా.. మళ్లీ వేడి రాజుకుంటున్నది. రోళ్లు పగిలేంత కాకున్నా.. రోహిణి కార్తె కొద్దికొద్దిగా ముదురుతున్నది. ఈ ఉష్ణతాపానికి విరుగుడు పడకపోతే శరీరం డీహైడ్రేట్ అవుతుంది. ఇందుకోసం నీళ్లతోపాటు పండ్లరసాలు, కాయగూరల సలాడ్లు తీసుకోవడం తప్పనిసరి. భానుడి భగభగల నుంచి తప్పించుకోవడానికి ఈ పానీయాలు ప్రయత్నించండి. హెర్బల్ టీ వేసవి తాపాన్ని చాలావరకు తగ్గిస్తుంది. దీనిలో అనేక రకాల ఫ్లేవర్లు ఉంటాయి. హెర్బల్ టీలో కెఫీన్ ఉండదు. యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్, మినరల్స్ ఉంటాయి. ఇవి కిడ్నీ, లివర్ మీద ఒత్తిడి తగ్గించి అక్కడ పేరుకున్న టాక్సిన్స్‌ని బయటికి పంపేస్తాయి. గ్రీన్ టీ, హైబిస్కస్ టీ ఇందుకు బాగా పనిచేస్తాయి. ఒత్తిడిని తగ్గించి మనసుకు ప్రశాంతతను చేకూర్చుతాయి. సుఖంగా నిద్రపోవడానికి చామోమిల్ టీ, లావెండర్ టీ పుచ్చుకుంటే మంచిది.సబ్జా గింజలను రాత్రంతా నానబెట్టి నిమ్మరసంతో తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన సూక్ష్మపోషకాలు అందుతాయి. ఫైబర్, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న ఈ పానీయం శక్తి స్థాయిలను పెంచుతుంది. జీర్ణక్రియకు సాయపడుతుంది. శరీరంలో నీటి నిల్వలను స్థిరంగా ఉంచుతుంది.పచ్చిమామిడితో తయారుచేసే ఆమ్ పన్నా షర్బత్ శరీరాన్ని ఉత్తేజపరుస్తుంది. తీపి, పులుపు కలగలసిన రుచితో ఉండే దీనిలోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డీ హైడ్రేట్ బారిన పడకుండా కాపాడుతాయి.మజ్జిగ చేసే మేలు అంతా ఇంతా కాదు. ఇది శరీరానికి తేమను అందిస్తుంది. పొట్ట ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. వేడిని నియంత్రిస్తుంది.

# దగ్గడంతో తొడ ఎముక విరిగిపోవడమా?..షాక్‌లో వైద్యులు!





కొంతమందికి పొడి దగ్గులా వచ్చి నాన్‌స్టాప్‌గా వస్తుంటుంది. దీంతో కొందరికి పక్కటెముకల్లో నొప్పి రావడం లేదా ఒక్కోసారి చిన్నగా విరగిన సందర్భాలు ఉన్నాయి. అయితే ఇవి కాస్త సున్నితమైన ఎముకలు కావడంతో చిన్న ప్రమాదానికి గురైన మొదటగా ఈ పక్కటెముకలకే చిన్నగా క్రాక్ రావడం లేదా విరగడం జరుగుతుంది. కానీ ఇక్కడొక వ్యక్తికి మాత్రం ఏకంగా దగ్గినందుకే శరీరంలో అత్యంత బలంగా ఉండే తొడ ఎముక విరిగిపోయింది. వైద్యులు సైతం ఈ కేసును చూసి షాక్‌కి గురయ్యారు. ఈ దిగ్భ్రాంతికర ఘటన ఎక్కడ చోటు చేసుకుందంటే..చైనాకి చెందిన 35 ఏళ్ల వ్యక్తి దగ్గుతో బాధపుడుతున్న సమయంలో తొడ ఎముక ఫ్రాక్చర్‌కు గురయ్యాడు. ఈ తొడ ఎముక అనేది మానవ శరీరంలో అత్యంత గట్టి ఎముక. అలాంటి జస్ట్ దగ్గడం వల్లే ఇరిగిపోడం ఏంటని వైద్యులు ఆశ్చర్యపోయారు. 35 ఏళ్ల వ్యక్తి దగ్గిన తర్వాత నుంచి తోడ భాగం ఒక విధమైన తిమ్మిరితో కూడిన నొప్పితో బాధపడుతూ ఆస్పత్రికి చేరినట్లు వైద్యులు తెలిపార. బాధితుడు తొలుత ఈ విషయం గురించి చెప్పినప్పుడూ షాక్‌కి గురయ్యాం. అని అన్నారు. వెంటనే ఆ రోగిని తాము ఆర్థోపెడిక్స్ విభాగానికి పంపించి చెకప్ చేయగా..అతడి తొడ ఎముక ఫ్యాక్చరయ్యిందని చెప్పారు. అయితే ఇది పడటం వల్లన, ప్రమాదం వల్ల జరిగిన గాయం కాదని కూడా తేల్చారు. దీంతో దీన్ని అత్యంత అరుదైన కేసుగా భావించి..అసలు ఇలా జరగడానికి గల కారణాలపై అధ్యయనం చేయడం ప్రారంభించామని వైద్యులు తెలిపారు. అయితే అతడి నొప్పి తీవ్రతరం కావడంతో ఎక్స్‌రే వంటి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. దీంతో అతని ఆరోగ్యపు అలవాట్లు గురించి కూడా ఆరా తీశారు వైద్యులు. ఎందుకంటే అతడు వయసు పరంగా చిన్న వ్యక్తి కానీ ఎక్స్‌రే తీసినప్పుడూ ఎముకలు ఏకంగా 80 ఏళ్ల వ్యక్తి మాదిరిగా ఎముకలు ఉండటంతో అతని జీవనశైలిపై దృష్టిసారించారు వైద్యులు. అదీగాక ఇంతవరకు ఎలాంటి ఎముకల వ్యాధులతో కూడా బాధపడని వైద్య చరిత్ర కూడా ఆ వ్యక్తికి లేదు. ఐతే అతని జీవనశైలి సంక్రమంగా లేదని వైద్యులు తేల్చి చెప్పారు. మంచినీళ్లు తాగే అలవాటు లేదని, ఎక్కువగా సోడాలు, డ్రింక్‌లతో లైఫ్‌స్టయిల్ ఉందని వైద్యులు చెప్పారు. కార్బోనేటేడ్ పానీయాలు ఎముకలను ప్రభావితం చేస్తాయా..? కార్బోనేటేడ్ పానీయాలు తాగడం వల్ల శరీరం కాల్షియంను గ్రహించకుండా చేస్తాయి. తద్వారా ఎముక సాంద్రతపై ఎఫెక్ట్ ఏర్పడతుంది. నిపుణులు అభిప్రాయం ప్రకారం..కార్బన్‌డయాక్సైడ్ వాయువుతో నింపిన డ్రింక్స్, సెల్ట్‌జర్‌వాటర్, ఫిజీ వాటర్‌ల వల్ల యాసిడ్‌కి గురువ్వుతాం. దీంతో పళ్లపై ఉండే ఎనామెల్ దెబ్బతినడం జరుగుతుంది. కోలా తాగేవారికి అయితే ఎముకలు దారుణంగా క్షీణతకు గురవ్వుతాయి. ఇది కాస్త బోలు ఎముకల వ్యాధికి దారితీస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా దాదాపు 200 మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. నేషనల్ బోలు ఎముకల వ్యాధి ఫౌండేషన్ ప్రకారం..సగం కంటే ఎక్కువ మంది అమెరికన్లు ముఖ్యంగా రుతుక్రమం ఆగిపోయిన స్త్రీలకి బోలు ఎముకల వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువ. కోలా, పెప్సీల్లో ఉండే పాస్పోరిక్ యాసిడ్ కాల్షియాన్ని తటస్థం చేసేలా ప్రయత్నిస్తుంది. ఫలితంగా శరీరం ఆహారంలోని తగినంత కాల్షియం గ్రహించలేని స్థితికి చేరుకుని ఎముకలపై ప్రభావం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల చిన్న వయసులోనే ఎముకలు పట్టుతప్పడం లేదా ఎముకలకు సంబధించిన వ్యాధుల బారిన పడతారని చెబుతున్నారు.



# రోబోటిక్స్ విజేత

"రోబోటిక్స్ రంగంలో బాలురు మాత్రమే రాణిస్తారని ఒకప్పుడు అనుకున్నాను. అది కేవలం అపోహ మాత్రమే. బాలికలు కూడా రాణించగలుగుతారని, బాలురకంటే మెరుగైన ఫలితాలను సాధించగలరని నిరూపించాను" అన్నది ఉషా కుమావత్. పదిహేనేళ్ల ఉషా కుమావత్.గోవా, పంజిమ్ పట్టణంలో పదవ తరగతి చదువుతున్న ఉష గత మార్చి నెలలో దుబాయ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ కోవెడర్ 5.0 ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ రోబో సిటీ చాలెంజ్‌లో విజేతగా నిలిచింది. యునైటెడ్ నేషన్స్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ కాన్సెప్ట్‌లో భాగంగా నిర్వహించిన పోటీల్లో అరవై దేశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో స్టెల్లార్ కంట్రోల్ స్కిల్స్‌లో ఉష ప్రతిభ కనబరిచింది. తన విజయాన్ని తన టీచర్ మాయా కామత్‌కి అంకితమిచ్చింది ఉషా కుమావత్. డియోగేమ్ కూడా తెలియదు.. "మా సొంతూరు రాజస్థాన్‌లోని గుహాలా గ్రామం. నేను పుట్టింది పెరిగింది గోవాలోనే. నాన్న భవన నిర్మాణరంగంలో టైల్స్ అమర్చే పని చేస్తాడు. అమ్మ గృహిణి. కంప్యూటర్‌ను దూరం నుంచి చూడడమే కానీ కనీసం తాకిన సందర్భం కూడా లేదు. అలాంటి నన్ను మా టీచర్ మాయా కామత్ ఒక రోబోటిక్స్ వర్క్ షాప్‌కి తీసుకెళ్లారు. నాకు చాలా ఆసక్తి కలిగింది. ఎన్నో సందేహాలు కలిగాయి. అవన్నీ టీచర్‌ని అడుగుతూ ఉంటే ఆమె కూడా చాలా ఇష్టంగా వివరించేవారు.కోడింగ్ కూడా నేర్పించారు. నాకు వీడియో గేమ్ ఆడిన అనుభవం కూడా లేదు. అలాంటిది రోబోటిక్స్‌లో నైపుణ్యం సాధించగలిగానంటే అంతా మా టీచర్‌ప్రోత్సాహమే. దుబాయ్‌లో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడానికి ముందు గురుగ్రామ్‌లో జాతీయస్థాయి పోటీలకు తీసుకెళ్లారు. పోటీల వేదిక మీద రోబోను ఆపరేట్ చేయడం కొంత బెరుగ్గా అనిపించినప్పటికీ నా ప్రతిభను ప్రదర్శించగలిగాను. ఆ పోటీల్లోనే అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాను. ఆ పోటీల్లో రాణించాలంటే ఇంకా చాలా బాగా సాధన చేయాలని నాకే అర్థమైంది. ఎక్కువ రోజుల్లేవు. నా రోబో పేరు క్వార్కీ. దాంతో ఐదు నిమిషాల సమయంలో మ్యాచింగ్ కలర్స్, జడ్జింగ్ డైరెక్షన్స్, నావిగేటింగ్, సెగ్రిగేటింగ్ వంటి పదకొండు పనులు చేయించి నిరూపించాలి నేను. రోజూ టైమ్ పెట్టుకుని సాధన చేస్తూ ఒక రోజుకంటే మరో రోజు ఇంకా తక్కువ సమయంలో పూర్తి చేస్తూ మొత్తానికి లక్ష్యాన్ని సాధించగలిగాను" అని వివరించింది ఉషా కుమావత్. పేరు మారింది. ఇదిలా ఉండగా... ఉషకు రోబోటిక్స్‌లో శిక్షణ ఇవ్వడం కంటే దుబాయ్ వెళ్లడానికి పాస్‌పోర్టు కోసం పడిన కష్టాలే పెద్దవన్నారు ఉష టీచర్ మాయా కామత్. "పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేయడానికి అవసరమైన పత్రాలను చూస్తే ఒకదానితో మరొకటి సరిపోలడం లేదు. స్కూల్ రికార్డ్సులో ఉషా కుమావత్ అని ఉంది, బర్త్ సర్టిఫికేట్‌లో ఉషా కుమారి అని ఉంది. బర్త్ సర్టిఫికేట్‌ను సరిచేయమని కోరుతూ ప్రభుత్వానికి దరఖాస్తు చేయాల్సి వచ్చింది. ఉష తల్లిదండ్రుల మ్యారేజ్ సర్టిఫికేట్ లేదు. వారి పెళ్లి రాజస్థాన్‌లోని వాళ్ల సొంతూరులో జరిగింది. ఆ సర్టిఫికేట్ కుదరదని పాన్ కార్డు కోసం అప్లయ్ చేశాం. పాన్ కార్డు రావాలంటే ముందు ఆధార్ కార్డులో పేరు సరి చేసుకోవాల్సి వచ్చింది. ఇన్ని ప్రయాసల తర్వాత పాస్‌పోర్టు జారీ అయింది. కానీ ప్రయాణఖర్చులు ప్రశ్నార్థకమయ్యాయి. గోవాలోని పెద్ద వ్యాపార కంపెనీలను అభ్యర్థించి మొత్తానికి అవసరానికి తగిన డబ్బు సమకూర్చగలిగాను. దుబాయ్ వరకు తీసుకెళ్లిన తర్వాత అక్కడ చక్కటి ప్రతిభ ప్రదర్శించి మనదేశానికి గౌరవం తెచ్చింది. ఉష లాగా నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులు ఉంటే నేర్పించి వారిని విజేతలుగా తీర్చిదిద్దడానికి మాలాంటి టీచర్లు సిద్ధంగా ఉంటారు. మా విజయం మా విద్యార్థులే" అన్నారు మాయా కామత్.

## అందం ఆరోగ్యం కలగలిపిన సిరి : కలబంద

ప్రస్తుత కాలంలో కలబంద పేరువినని వారు లేరంటే అతిశయోక్తి కాదు. అలోయి జాతికి చెందిన ఇది ఉష్ణమండలంలో విస్తారంగా పెరుగుతుంది. అలోవెరా ఇతర ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయనేది కూడా చాలామందికి తెలుసు. అందంనుంచి ఆరోగ్యం దాకా కలబందతోలాభాల గురించి తెలుసుకుందాం. చర్మం, దంత, నోటి , జీర్ణ ఆరోగ్యానికి అలాగే బ్లడ్ షుగర్ లాంటి ఎన్నో సమస్యలకు చెక్ పెట్టడంలో సహాయపడుతుందని పరిశోధనలు చెబుతున్నాయి.యాంటీఆక్సిడెంట్ లక్షణాలు సన్‌బర్న్ చికిత్సకు ఉపయోగడతాయి. చర్మం, జుట్టు అందాన్ని కాపాడుతుంది. అందుకే అనేక రకాల బ్యూటీ ప్రొడక్ట్సులో దీన్ని విరివిగా వాడతారు. దీంట్లో ఇంట్లోనే పెంచుకోవడం కూడా చాలా సులువు. కలబందలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. కలబందలో విటమిన్ ఏ, సీ, ఇ , బి-కాంప్లెక్స్, కాల్షియం, మెగ్నీషియం, జింక్, అమైనో ఆమ్లాలు వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఎంజైమ్‌లు, ఫైబర్‌లు జీర్ణ ప్రక్రియను మెరుగు పరుస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కాలిన గాయాలు , అటోపిక్ డెర్మటైటిస్ (1 ట్రస్టెడ్ సోర్స్, 2 ట్రస్టెడ్ సోర్స్) వంటి ఇతర చర్మ రుగ్మతలకు చికిత్సగా పని చేస్తుంది. కలబంద రసం ఆరోగ్య ప్రయోజనాలు.. ఆహారాన్ని జీర్ణం చేస్తుంది. కొవ్వు నిల్వను నిరోధిస్తుంది. బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. షుగర్ బోర్డర్‌లో ఉన్నవారు, ప్రీ డయాబెటిక్ రోగులకు కూడా ఈ కలబంద రసం బాగా పని చేస్తుంది. కలబంద పొట్టను శుభ్రపరుస్తుంది. జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. కలబంద రసం తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కలబంద రసాన్ని తరచుగా తీసుకోవడం వల్ల చర్మం గ్లో పెరుగుతుంది. జుట్టు రాలే సమస్య కూడా దూరమవుతుంది.

# తేనె దివ్యౌషధమే..!

## ఇలా వాడితే విషంతో సమానమట..? తస్మాత్ జాగ్రత్త..



తేనె వల్ల కలిగే ప్రయోజనాల గురించి అందరికీ తెలుసు.. కానీ, దాని ప్రతికూల అంశాల గురించి చాలా మందికి తెలియదు.తేనెలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అవి ఆరోగ్యానికి అవసరమైన అనేక ప్రయోజనాలను కలిగిస్తుంది.అందువల్ల శరీరంలోని అనేక రకాల వ్యాధులను నయం చేయడంలో తేనె ఎంతో మేలు చేస్తుంది. అందుకే తేనెను అమృతంలా భావిస్తారు.ఆయుర్వేదం అనేక విధాలుగా తేనెను ఉపయోగిస్తారు.తేనెలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.ఇది ప్రమాదకరమైన ఇన్ఫెక్షన్లను శరీరం నుండి దూరంగా ఉంచుతుంది. బరువు తగ్గడానికి చాలా మంది తేనెపై ఆధారపడుతుంటారు.చక్కెర తినడం వల్ల బరువు పెరుగుతారు. అందుకే తీపి కోసం చాలా



రకాలుగా తేనెను వినియోగిస్తుంటారు.అయితే తేనె ఎక్కువగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అని ఎంత మందికి తెలుసు.?నమ్మడం కష్టమే కానీ, ఇది నిజమే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. తేనెను ఎక్కువగా తీసుకోవడం వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ ఏంటో ఇక్కడ తెలుసుకుందాం.. 1. తేనెలో చక్కెర, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నందున మీ రోజువారీ ఆహారంలో ఎక్కువ తేనెను తీసుకోవడం వల్ల మీ బరువు వేగంగా పెరుగుతుంది. దానివల్ల శరీరంలో క్యాలరీలు వేగంగా పెరుగుతాయి.కాబట్టి మోతాదుకు మించి తేనెను తీసుకోవడం వల్ల బరువు పెరిగే చాన్స్ ఉందని అధ్యయనాలు తేల్చాయి. 2. తేనె ప్రభావం వేడిని కలిగిస్తుంది..కాబట్టి మీరు మీ ఆహారం, పానీయాలలో చక్కెరకు బదులుగా తేనెను ఉపయోగిస్తే, అది మీ జీర్ణక్రియను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని గుర్తుంచుకోండి.ఇది మీ జీర్ణక్రియ ప్రక్రియను నెమ్మదిస్తుంది. కడుపు నొప్పిని కలిగిస్తుంది.తేనెను అధికంగా తీసుకోవడం వల్ల కడుపులో మంట సమస్య కూడా పెరిగే చాన్స్ ఉందట. మెల్లమెల్లగా జీర్ణ సమస్యలు కూడా వస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. 3. తేనె ఎక్కువగా తినడం వల్ల మీ రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి.దీంతో మధుమేహం బారిన పడే అవకాశం కూడా ఉంది. కాబట్టి అన్ని ఆహార పానీయాలలో తేనెను ఉపయోగించవద్దు.మధుమేహ వ్యాధిగ్రస్తులకు తేనె చాలా హానికరం.తేనె అధికంగా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరుగుతుంది. ఇది ఇన్సులిన్‌ను కూడా తగ్గించదు.రక్తంలో చక్కెర సమస్యలు ఉన్నవారు తేనెను తీసుకోకపోవడమే ఉత్తమం. 4. తేనె ఎక్కువగా తీసుకోవడం వల్ల మీలో హైపర్ టెన్షన్ సమస్య వస్తుంది.ఇది మీకు అలెర్జీ సమస్యలను కూడా కలిగిస్తుంది. తేనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటును అదుపులో ఉంచుతాయి.కానీ దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల వాంతులు, విరేచనాలు కావచ్చు. 5. తేనె మీ దంతాలకు కూడా హానికరం. తేనె తాగేప్పుడు అది మన దంతాలలో అంటుకుంటుంది.దీనివల్ల ఆ ప్రాంతంలో పళ్ల చుట్టూ బ్యాక్టీరియా ఏర్పడుతుంది. ఈ బ్యాక్టీరియా దంతాలు, చిగుళ్ళకు హాని చేస్తుంది. క్రమంగా దంతాలు కుళ్లిపోయే ప్రమాదం ఉంది. అలాగే, ఎక్కువ వేడి నీటిలో తేనె ఎప్పుడు తాగకూడదు. గోరువెచ్చని నీటిలో కలుపుకోవాలే గానీ అలా అస్సలు తాగొద్దని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు

### బ్లడ్ క్యాన్సర్ కేసులు ఎందుకు పెరుగుతున్నాయి..


## ఈ వ్యాధికి చికిత్స ఏమిటి?



గత దశాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా అనేక వ్యాధులు పెరుగుతున్నాయి. వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధుల నివారణ చాలా ముఖ్యం. ఎందుకంటే క్యాన్సర్ కేసులు ఏటా పెరుగుతున్నాయి. ఈ వ్యాధి శరీరంలోని ఏ భాగానైనా రావచ్చు. రక్తంలో క్యాన్సర్ వస్తే దానిని బ్లడ్ క్యాన్సర్ అంటారు. పిల్లల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరిలో బ్లడ్ క్యాన్సర్ కేసులు వస్తుంటాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. గత దశాబ్దంలో బ్లడ్ క్యాన్సర్ కేసులు 20 శాతం పెరిగాయి. బ్లడ్ క్యాన్సర్ రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. వీటిలో రక్తంలో కణాలు వేగంగా పెరగడం, వయసు పెరగడం, ఈబీవీ వైరస్, బెంజీన్‌కు గురికావడం ప్రధానమైనవి. బ్లడ్ క్యాన్సర్‌లో చాలా రకాలు ఉన్నాయి. లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా, మైలోప్రొలిఫెరేటివ్ నియోప్లాజమ్ వివిధ రకాల రక్త క్యాన్సర్. రక్త క్యాన్సర్ లక్షణాలు పదేపదే జ్వరం రావడం చల్లని అనుభూతి స్థిరమైన అలసట బలహీనతజి రాత్రి చెమటలు కడుపు నొప్పి తలనొప్పిజి శ్వాసకోస ఇబ్బంది లుకేమియా చికిత్స మారింగో ఆసియా హాస్పిటల్‌లోని హెమటాలజీ, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ విభాగంలో డాక్టర్ మీట్ కుమార్ మాట్లాడుతూ.. భారతదేశంలో బ్లడ్ క్యాన్సర్ కేసులు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. దాని చికిత్స కోసం బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ కూడా చేస్తారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 2,500 నుండి 3,000 బీఎంటీలు చేస్తున్నారు. వీటి సంఖ్య పెరిగింది. కానీ నేటికీ భారతదేశంలో కేవలం 10% జనాభాకు మాత్రమే రక్త సంబంధిత వ్యాధుల లక్షణాలు, చికిత్స గురించి తెలుసు. రక్త రుగ్మతలు క్యాన్సర్ ప్రాణాంతక రూపాలలో ఒకటి. ఇది జీవిత నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో బోన్ మ్యారో ట్రాన్స ప్లాంటేషన్ ద్వారా ఈ వ్యాధులను శాశ్వతంగా నయం చేయవచ్చని ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. బీఎంటీ ఎలా జరుగుతుంది? బీఎంటీతో అనేక రకాల సమస్యలు నయమవుతాయి. ఇది రక్త క్యాన్సర్, తలసేమియా, కొన్ని స్వయం ప్రతిరక్షక రుగ్మతలను కూడా నయం చేస్తుంది. ఇది కాకుండా బీఎంటీ మెదడు కణితులకు కూడా ఉపయోగించబడుతుంది. బీఎంటీ అవసరమయ్యే రోగులలో 6 నెలల వయస్సు నుండి ప్రతి నెలా రక్తమార్పిడి చేయించుకునే వారు ఉంటారు. ఇది కాకుండా, రక్తహీనత రోగులు, అలసట, నిరంతర జ్వరం లేదా శరీరంపై రక్తస్రావం మచ్చలతో బాధపడుతున్న వ్యక్తులు కూడా బీఎంటీతో చికిత్స పొందవచ్చు.

## శరీరంలోని ఈ ప్రాంతాల్లో వాపు కనిపిస్తే కిడ్నీలు చెడిపోతున్నట్లేనట..! బీకేర్‌ఫుల్..

కిడ్నీల ఆరోగ్యంలో కాస్త తేడా వచ్చినా మొత్తం శరీరం పరిస్థితి మరింత దిగజారుతుంది. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోతే శరీరంలోని అన్ని ప్రధాన అవయవాలు ప్రభావితమవుతాయి. అటువంటి పరిస్థితిలో, మూత్రపిండాలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ప్రస్తుతం చెడు ఆహారపు అలవాట్లు, జీవనశైలి వల్ల కిడ్నీలు దెబ్బతింటున్నాయి. అయితే, మూత్రపిండాలు దెబ్బతినడం ప్రారంభించినప్పుడు, శరీరం అనేక రకాల సంకేతాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది. వాపు కూడా కిడ్నీ దెబ్బతినడానికి ఒక లక్షణం కావచ్చు. మూత్రపిండాల వైఫల్యం కారణంగా, శరీరంలోని అనేక భాగాలలో వాపు ఏర్పడుతుంది. దీన్ని సరైన సమయంలో అర్థం చేసుకుంటే పెను ప్రమాదాన్ని నివారించవచ్చు. కిడ్నీ దెబ్బతినడం వల్ల శరీరంలో ఏయే భాగాలు (వాపు) ఉబ్బిపోతాయో తెలుసుకోండి.. ఈ ప్రాంతాల్లో వాపును విస్మరించకండి.. పాదాలలో వాపు: పాదాలు లేదా చీలమండలలో వాపు ఉంటే, అది కిడ్నీ దెబ్బతినడానికి సంకేతం కావచ్చు. ఎందుకంటే మూత్రపిండాలు సరిగ్గా పని చేయనప్పుడు, కాళ్ళలో ద్రవం (నీరు) చేరడం ప్రారంభమవుతుంది. దాని కారణంగా అవి వాపు ప్రారంభమవుతుంది. కారణం లేకుండా పాదాల్లో వాపు వస్తే వెంటనే అప్రమత్తమై వైద్యుడిని సంప్రదించాలి. ముఖం మీద వాపు: మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల ముఖంలో కూడా వాపు ప్రారంభమవుతుంది. ఈ లక్షణాన్ని కూడా అస్సలూ విస్మరించకూడదు. అయితే, ముఖం మీద వాపుకు అనేక కారణాలు ఉండవచ్చు. అందువల్ల, నిజమైన కారణాన్ని తెలుసుకోవడానికి మీరు సరైన సమయంలో వైద్యుడిని సందర్శించాలి. చేతుల్లో వాపు: చేతుల్లో వాపు, వేళ్లలో నొప్పి తరచుగా ఉంటే.. జాగ్రత్తగా ఉండండి. ఎందుకంటే ఇవి కూడా మూత్రపిండాల వైఫల్యానికి సంకేతాలు కావచ్చు. వేళ్లలో వాపు ఉంటే, వెంటనే డాక్టర్ వద్దకు వెళ్లి సరైన చికిత్స తీసుకోవాలి. కడుపులో వాపు: కిడ్నీలు సక్రమంగా పనిచేయక వాటిల్లో లోపం ఏర్పడినప్పుడు కడుపులో వాపు కూడా రావచ్చు. మీరు చాలా కాలంగా కడుపులో ఒక వైపు వాపు, నొప్పిని అనుభవిస్తున్నట్లయితే వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించి తనిఖీ చేయించుకోవాలి.. కళ్ళ మీద వాపు: కళ్లలో వాపు రావడానికి చాలా కారణాలు ఉండవచ్చు. కానీ తరచూ కళ్ల చుట్టూ వాపు ఉంటే దానిని విస్మరించకూడదు. ఎందుకంటే కిడ్నీ ఫెయిల్యూర్ వల్ల కళ్ల కింద వాపు సమస్య రావచ్చు. దీనిని పెరియోర్బిటల్ ఎడెమా అని కూడా అంటారు. అటువంటి లక్షణాలు కనిపిస్తే, వైద్యుడిని సంప్రదించాలి.



## ఊరగాయ నూనెను ఎప్పుడైనా ఇలా ట్రై చేశారా..

### ప్రయోజనాలు చూస్తే షాక్ అవుతారు..



వేసవి కాలం వచ్చిందంటే చాలు మన ఇండల్లో పెద్దవారు ఎప్పుడేప్పుడు ఊరగాయ పెట్టాలా అని తెగ తొందరపడుతుంటారు. అటువంటి ఊరగాయ పెట్టడానికి కావలసిన పదార్థాలు సేకరించుకొని ప్రత్యేకంగా ఒక రోజు మొత్తం దానికే కేటాయిస్తుంటారు. సరే ఊరాగయ తయ్యారు చేయడం పుర్తి అయింది అనుకుందాం. ఒక్కోసారి ఈ ఊరగాయలో నూనె ఎక్కువ అవుతూ ఉండటంతో కొంతమంది తిరిగి వాడిన నూనెను ఉపయోగించడం ఇష్టంలేకనో, తెలియకనో వ్యర్థపదార్థం అనుకోని దానిని పడేస్తుంటారు. అలా పడేసే నూనెవల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో తెలిస్తే షాక్ అవుతారు. సన్ బర్న్.. ఎక్కువగా బయట ఎండలో తిరిగేవారు, సన్ లైట్?లో పనిచేసేవారు ఎంత సన్?స్క్రీన్ లోషన్స్ వాడినా కూడా సన్ బర్న్ సమస్యలతో బాధపడుతుంటారు. అలాంటి వారు ఒక కాటన్ బాల్ తీసుకుని అందులో ఈ ఊరగాయ నూనెను అద్ది సన్ బర్న్ అయిన చోట లేపనంగా పూస్తే మంచి ఫలితాలు ఉంటాయి. ఇలా తరచూ చేయడం ద్వారా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. కీళ్ల నొప్పులు.. చాలా మంది వ్యాయమం చేసివచ్చిన తరువాత ఒక గ్లాసులో వెనిగర్?, తెనె, ఊరగాయ నూనె కలిపి సేవించడం వల్ల కండరాలలో నొప్పి, జాయింట్ పెయిన్స్, తిమ్మిరి సమస్యలకు ఇట్టే చెక్ పెట్టవచ్చు. గుండెల్లో మంట.. రోజు రాత్రి భోజనానికి ముందు ఒక స్పూన్ ఈ ఊరగాయ నూనెను తీసుకోవడం వల్ల గుండెల్లో మంటను, యాసిడ్ రిఫ్లెక్ట్?ను నిరోధించవచ్చు. బరువు తగ్గడం.. ఒక గ్లాస్‌లో ఊరగాయ నూనెతొ వెనిగర్?ను కలిపి మార్నింగ్ డ్రింక్?లా తీసుకోవడం ద్వారా జీర్ణ వ్యవస్థ బాగా పని చేసి బరువు తగ్గడంలో దోహదపడుతుంది. గొంతు నొప్పి.. మీరు గొంతు నొప్పి, జలుబు వంటి సమస్యలను అనుభవిస్తున్నప్పుడు ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనెను తీసుకోవాడం ద్వారా రసంలోని ఆమ్లాలు కాఫ్ సిరప్?లాగా పనిచేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు.. డయాబెటిస్ ఉన్నవారు ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనె రాత్రి భోజనానికి ముందు తీసుకోవాడం ద్వారా మీ బ్లడ్ షుగర్ సరైన స్థాయిలో నియంత్రింపజేయవచ్చు. హ్యాంగోవర్.. మద్యం తగిన తరువాత హ్యాంగోవర్ నుంచి విముక్తి కోసం ఒక టేబుల్ స్పూన్ ఊరగాయ నూనె సేవించాలి. ఇలా చేయడం వల్ల ఆ జ్యూస్‌లో ఉండే సోడియం పొటాషియం ఖనిజాలు చురుగ్గా పనిచేసి డీహైడ్రేట్ కు గురికాకుండా సహాయపడుతుంది.

## డార్క్ చాక్లెట్‌తో మీకు తెలియని ప్రయోజనాలు ఎన్నో..!



డార్క్ చాక్లెట్.. ఇది మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఇప్పటికే అనేక అధ్యయనాలు వెల్లడించాయి. ఆరోగ్యంతో పాటు అందానికి కూడా డార్క్ చాక్లెట్ మేలు చేస్తుంది. డార్క్ చాక్లెట్ లో ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మన మెదడు పనితీరును, జ్ఞాపకశక్తిని పెంచుతాయి. అంతేకాదు, డార్క్ చాక్లెట్లను తినడం వల్ల ఇంకా ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. డార్క్ చాక్లెట్ ను క్రమం తప్పకుండా తగినంత మోతాదులో తినడం వల్ల ఒత్తిడి చాలా వరకు తగ్గుతుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్ కేలరీలతో నిండి ఉన్నప్పటికీ ఇది బరువు తగ్గడానికి అనుకూలంగా ఉంటుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ లెవల్ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. డార్క్ చాక్లెట్‌లో అధిక మొత్తంలో ఉండే మెగ్నీషియం రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. డయాబెటీస్ పేషెంట్లకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడతాయి. డార్క్ చాక్లెట్ ను తింటే ఆకలి కంట్రోల్ అవుతుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే థియో?బ్రోమిన్ శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తుంది. డార్క్ చాక్లెట్?లో ఉండే మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు శరీర నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఈ చాక్లెట్లను తింటే మన చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. వృద్ధాప్య ఛాయలను కూడా తగ్గించుకోవచ్చు.

### తలనొప్పి ఇబ్బంది పెడుతుంటే..?

## ఈ జాగ్రత్తలు తప్పనిసరి..!




కొంతమందికి శరీరం డీహైడ్రేట్ అయినప్పుడు తలనొప్పిని ఎదుర్కొంటారు. కాబట్టి నీళ్లు ఎక్కువగా తాగాలి. తలనొప్పికి ప్రధాన కారణాలలో ఒకటి డీహైడ్రేషన్. మీరు హైడ్రేటెడ్ గా ఉండటానికి, తలనొప్పిని నివారించడానికి రోజంతా తగినంత నీరు తాగాలని గుర్తించుకోండి. నుదిటికి లేదా మెడ వెనుక భాగంలో కూల్ కంప్రెస్‌ని అప్లై చేయడం వల్ల తలనొప్పి తీవ్రత తగ్గుతుంది. చల్లని అనుభూతి తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది. అసౌకర్యాన్ని ఉపశమనం చేస్తుంది. ఇది నుదుటికి రక్త ప్రసరణను పెంచుతుంది.ఇది తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. వేసవిలో ఆహారం మార్చుకోండి. నీరు అధికంగా ఉండే పండ్లు, కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలి.శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఇది గొప్ప మార్గం. ప్రకాశవంతమైన లైట్లు, వేడి తలనొప్పిని పెంచుతుంది. కాబట్టి, విశ్రాంతి తీసుకోవడానికి నిశ్శబ్దమైన, చీకటి గదిలో విశ్రాంతి తీసుకోండి. లైట్లు డిమ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గుతుంది. లావెండర్ ఆయిల్ తలనొప్పి నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీని కోసం, టిష్యూ పేపర్‌పై కొన్ని చుక్కల లావెండర్ ఆయిల్ పోసి, దాని సువాసనను పీల్చుకోండి. పిప్పరమింట్ ఆయిల్ తలనొప్పిని తగ్గించడంలో సహాయపడే కూలింగ్ గుణాలను కలిగి ఉంటుంది. సున్నితంగా, మీ నుదిటిపై కొన్ని చుక్కల పిప్పరమెంటు నూనెను మసాజ్ చేయడం వల్ల రిఫ్రెష్ అనుభూతిని అందిస్తుంది. నొప్పిని తగ్గిస్తుంది. అల్లం తలనొప్పి నుండి ఉపశమనం కలిగించే ఏకైక మసాలా. దీని కోసం, అల్లం రసం, నిమ్మరసం సమంగా కలుపుకుని తాగటం వల్ల కూడా వేడి కారణంగా తలెత్తిన తలనొప్పి తగ్గిపోతుంది. హెర్బల్ టీలు తాగడం వల్ల కూడా తలనొప్పిని నివారించవచ్చు.




# భారత్‌లో ప్రసారం లేకుండా.. మరోమారు ఓటిటిలోకి అన్నపూరణి

అగ్ర కథానాయిక నయనతార ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'అన్నపూరణి' నీలేశ్ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాల విషయంలో వివాదం తలెత్తడంతో ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ నుంచి దీనిని తొలగించిన విషయం తెలిసిందే. దాదాపు ఏడు నెలల తర్వాత ఇప్పుడీ చిత్రం తిరిగి ఓటీటీ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. సింప్లీ సౌత్ అనే ఓటీటీ ప్లాట్‌ఫామ్ వేదికగా ఆగస్టు 9 నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సదరు సంస్థ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టింది. 'అన్నపూరణి ఈజ్ బ్యాక్. భారతదేశాన్ని మినహాయించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులకు ఆగస్టు 9 నుంచి ఇది అందుబాటులో ఉండనుందని పేర్కొంది. అయితే, ఇక్కడ రిలీజ్ చేయకపోవడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. నయనతార 75వ చిత్రంగా 'అన్నపూరణి' విడుదలైంది. 'ది గాడెస్ ఆఫ్ ఫుడ్' అనేది ట్యాగ్ లైన్. లేడీ ఓరియెంటెడ్ మూవీగా తెరకెక్కిన ఈ చిత్రంలో సత్యరాజ్, జై కీలక పాత్రలు పోషించారు. సంప్రదాయ కుటుంబంలో జన్మించిన అమ్మాయి.. చెఫ్‌గా ఎదగాలనే తన కలను ఎలా సాకారం చేసుకుంది? అనే కథాంశంతో దీనిని రూపొందించారు. థియేటర్లలో మిశ్రమ స్పందనలు సొంతం చేసుకొంది. జనవరి నెలలో నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కాగా.. ఇందులోని కొన్ని సన్నివేశాలు మత విశ్వాసాలను దెబ్బతీసేలా ఉన్నాయంటూ పలువురు అభ్యంతరాలు వ్యక్తంచేశారు. నయనతారతోపాటు చిత్రబృందంపై ముంబయి, మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌లో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలోనే చిత్ర నిర్మాణసంస్థ ఓటీటీ నుంచి తొలగించింది. మరోవైపు, నయనతార సైతం ఈ విషయంపై స్పందించారు. అన్నపూరణి సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మంచి ఆలోచనతో రూపొందించాం. సంకల్ప బలం ఉంటే ఏదైనా సాధించవచ్చని తెలియజేసేందుకు తెరకెక్కించాం. ఈ ప్రయత్నంలో మాకు తెలియకుండానే కొందరి మనసులను గాయపరిచాం. సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిన సినిమాను ఓటీటీ వేదిక నుంచి తొలగిస్తారని ఊహించలేదు. మా చిత్రబృందం, నేను ఎవరి మనోభావాలను దెబ్బతీయాలని అనుకోలేదు. నేను ఉద్దేశపూర్వకంగా ఇలా చేయలేదు. మీ మనోభావాలను గాయపరిచినందుకు క్షమించండి అని పేర్కొన్నారు.






## ఆనందోబ్రహ్మకు సీక్వెల్

తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడు సీక్వెల్స్‌కు, ఫ్రాంఛైజీలకు మంచి సీజన్ నడుస్తోంది. ప్రస్తుతం తెలుగులో పలు సీక్వెల్స్ సెట్స్ మీద వున్నాయి. ఇందులో ఈ భాగంగానే తాప్సీ కథానాయికగా నటించిన విజయవంతమైన హారర్ కామెడీ థ్రిల్లర్ ఆనందో బ్రహ్మకు సీక్వెల్ రాబోతుంది. ఇంతకు ముందు ఆనందో బ్రహ్మ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శక నిర్మాత మహి.వి.రాఘవ ఈ సీక్వెల్‌ను రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నాడు.ప్రస్తుతం ఆనందో బ్రహ్మకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ మొదలయ్యాయి. అయితే ఈ చిత్రం మొదటిభాగంలో నటించిన కథానాయిక తాప్సీని ఒప్పించే పనిలో వున్నాడు మహి. ఈ సీక్వెల్ కోసం ఆమెను సంప్రదించి ఒప్పించినట్లు తెలిసింది. అంతేకాదు ఈ సినిమలో ఓ యంగ్‌హీరో కూడా ముఖ్యపాత్రలో కనిపించబోతున్నాడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని చేయాలనే ఆలోచనలో వున్నారు దర్శక నిర్మాతలు. ఆనందో బ్రహ్మను తమిళంలో పెట్రోమాక్స్‌గా రిమేక్ చేయగా.. ఇందులో తమన్నా కథానాయికగా నటించింది.

## అఖిల్ అక్కినేనికి కలసిరాని కాలం

### ఓ మంచి సినిమా కోసం తండ్రి నాగ్ యత్నాలు

హీరోగా అఖిల్ అక్కినేనికి కలిసి రావడం లేదు. చిన్నప్పుడు చేసిన 'సిసింద్రీ', గెస్ట్ అప్పీరియెన్స్ ఇచ్చి 'మనం' మినహా.. అఖిల్‌కు చెప్పుకోవడానికి సరైన హిట్ ఇంత వరకు పడలేదనే చెప్పుకోవాలి. ఎలాగైనా అఖిల్‌కి ఓ బ్లాక్‌బస్టర్ ఇవ్వాలని తండ్రి నాగార్జున చేయని ప్రయత్నాలు లేవు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కి, ఎన్నో అంచనాల నడుమ విడుదలైన 'ఏజెంట్' మూవీ కూడా అఖిల్‌కు సక్సెస్‌ని ఇవ్వలేకపోయింది. ఆ సినిమా వచ్చి సంవత్సరం పూర్తయినా.. ఇంత వరకు అఖిల్ తర్వాత సినిమాకు సంబంధించి ఎటువంటి ప్రకటనా రాలేదంటే.. అఖిల్ విషయంలో అక్కినేని ఫ్యామిలీ ఎంత డైలామాలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అసలు అఖిల్ కు ఎలాంటి సినిమా పడాలి? అఖిల్‌ని ఎలా ప్రేక్షకులలో నిలబెట్టాలి? అనే ఆలోచనలో ఉన్న అక్కినేని ఫ్యామిలీ.. చివరకు ఓ నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. అఖిల్ చేయబోయే తదుపరి సినిమా కోసం.. కింగ్ నాగార్జునతో పాటు యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య కూడా రంగంలోకి దిగబోతున్నట్లుగా టాలీవుడ్‌లో టాక్ వినబడుతోంది. నాగార్జున, నాగచైతన్యలు.. అఖిల్ తదుపరి సినిమాను నిర్మించాలనే ఆలోచనలో ఉన్నారట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి అనౌన్స్‌మెంట్ రానుందనేలా టాలీవుడ్ సర్కిల్స్‌లో వార్తలు వినబడుతున్నాయి. వాస్తవానికి 'ఏజెంట్' తర్వాత అఖిల్ చేయబోయే సినిమా యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో ఉంటుందనేలా ఏడాది కాలంగా ప్రచారం జరుగుతూనే ఉంది కానీ.. ఈ ప్రాజెక్ట్ ముందుకు వెళుతున్నట్లుగా అయితే ఎటువంటి అప్డేట్ ఇంత వరకు రాలేదు. ఆ ప్రాజెక్ట్ సంగతి ఏమోగానీ.. ఇప్పుడు ఓ యువ దర్శకుడు చెప్పిన స్టోరీ నచ్చటంతో అఖిల్‌తో సినిమా చేసేందుకు నాగార్జునతో పాటు, నాగ చైతన్య కూడా రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. కిరణ్ అబ్బవరంతో 'వినరో భాగ్యము విష్ణు కథ' వంటి హిట్టు సినిమా తీసిన మురళీ కిషోర్ చెప్పిన కథ నచ్చడంతో.. అఖిల్ నెక్స్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా ఉండబోతుందని, ఈ సినిమాకు 'లెనిన్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. అంతా సెట్టయితే.. అన్నపూర్ణ స్టూడియోస్‌కు అనుబంధంగా మనం ఎంటర్‌ప్రైజెస్ అనే బ్యానర్‌లో ఈ సినిమాను నాగార్జున, చైతన్య నిర్మించాలని చూస్తున్నారని టాక్. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## వయనాడ్ బాధితులకు ప్రభాస్ అండ

### 2కోట్ల విరాళం ప్రకటించినట్లు టీమ్ ప్రకటన

కష్టాల్లో ఉన్నవారికి చేయూత అందించడానికి నటుడు ప్రభాస్ ఎప్పుడూ ముందుంటారు. తాజాగా ఆయన మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. కేరళలోని వయనాడ్ జిల్లాలో చోటుచేసుకున్న విషాదాన్ని దృష్టిలో ఉంచుకుని భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈమేరకు కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రభాస్ రూ.2 కోట్లు విరాళం ఇస్తున్నట్లు ఆయన టీమ్ తెలిపింది. దీనిపై సినీ ప్రియులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. టాలీవుడ్ నుంచి అంత మొత్తంలో విరాళాన్ని చెల్లించిన హీరో ఆయనే కావడం విశేషమని నెటిజన్లు అనుకుంటున్నారు. ఆయన గొప్ప మనసుని మెచ్చుకుంటున్నారు. వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన అందరినీ కలచివేస్తోంది. సహాయక చర్యల కోసం పలువురు సినీతారలు ముందుకొచ్చి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఆ విషాద ఘటనపై స్పందించిన చిరంజీవి, రామ్‌చరణ్ రూ.కోటి విరాళంగా ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.25 లక్షలు కేరళ సీఎం సహాయ నిధికి అందిస్తున్నట్లు తెలిపారు. హీరో సూర్య, ఆయన భార్య జ్యోతిక, సోదరుడు కార్తి సంయుక్తంగా రూ.50 లక్షలు, నయనతార – విఘ్నేశ్ శివన్ దంపతులు రూ.20 లక్షలు మలయాళ నటులు మమ్ముట్టి, ఆయన తనయుడు దుల్కర్ సల్మాన్ కలిపి రూ.35 లక్షలు, ఫహాద్ ఫాజిల్ రూ.25 లక్షలు, కమల్ హాసన్ రూ. 25 లక్షలు, విక్రమ్ రూ.20 లక్షలు, రష్మిక రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. మరోవైపు నటుడు మోహన్‌లాల్ స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. తాను వ్యవస్థాపకుడిగా ఉన్న విశ్వశాంతి ఫౌండేషన్ ద్వారా రూ. 3 కోట్ల విరాళం బాధితుల కోసం ఇస్తున్నట్టు తెలిపారు.



## రాజ్‌తో రిలేషన్‌షిప్...త్వరలోనే పెళ్లి

### దూత వెబ్‌సిరీస్ నటి ప్రియా భవానీ శంకర్ వెల్లడి

'ధూత'వెబ్ సిరీస్‌తో తెలుగు ప్రేక్షకులకు చేరువైన నటి ప్రియా భవానీ శంకర్ తాజాగా తన పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాజ్ అనే వ్యక్తితో తాను దాదాపు పదేళ్ల నుంచి రిలేషన్‌లో ఉన్నానని తెలిపారు. వివాహ బంధంలోకి అడుగుపెట్టాలని ఎప్పటినుంచో అనుకుంటున్నామని.. వచ్చే ఏడాది తప్పకుండా పెళ్లి చేసుకుంటామన్నారు. సినీ పరిశ్రమలోకి రాక ముందునుంచే రాజ్‌తో నేను ప్రేమలో ఉన్నా. మేమిద్దరం విడిపోయామంటూ ఇప్పటికే ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. వాటిని పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పటివరకూ నేను చాలామంది నటులతో కలిసి వర్క్ చేశా. వారితో ఉన్న స్నేహం కారణంగా.. పుట్టినరోజు, లేదా ఏదైనా స్పెషల్ డే వచ్చినప్పుడు వారికి విషెస్ చెబుతూ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టేదాన్ని. అలా, పెట్టడమే ఆలస్యం.. వారితో నేను రిలేషన్‌లో ఉన్నానంటూ వార్తలు వచ్చేవి. అదృష్టంకొద్దీ ఇప్పుడు ఆ తారలకు పెళ్లి కూడా అయింది అని ఆమె నవ్వుతూ చెప్పారు. చెన్నైకు చెందిన ప్రియా భవానీశంకర్.. 'మేయాద మాన్'తో నటిగా తెరంగేట్రం చేశారు. 2023లో విడుదలైన 'కళ్యాణం కమనీయం'తో ఆమె తెలుగులోకి ఎంట్రీ ఇచ్చారు. సంతోష్ శోభన్ హీరోగా నటించిన ఆ సినిమా మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. అనంతరం ఆమె 'ధూత'లో నాగచైతన్య సతీమణిగా కనిపించి ప్రేక్షకులను అలరించారు.




## తమిళ బ్లాక్ బ్లస్టర్ సూపర్ డీలక్స్ 9న విడుదల

కోలీవుడ్‌లో ఎప్పుడో విడుదలై ఘన విజయం సాధించిన మాస్టర్ పీస్ చిత్రం.. ఇన్నాళ్ల తర్వాత తెలుగులో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైంది. మక్కల్ సెల్వన్ విజయ సేతుపతి, 'పుష్ప' ఫేమ్ ఫహద్ ఫాసిల్ , సమంత ముఖ్య పాత్రల్లో రమ్యకృష్ణ, మిస్కిన్, గాయత్రి, భగవతి పెరుమాళ్ ఇతర ముఖ్య పాత్రల్లో నటించిన మాస్టర్ పీస్ చిత్రం 'సూపర్ డీలక్స్'. ఈ సినిమా తమిళ్‌లో బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడీ మూవీ ఆగస్ట్ 9న తెలుగులో గ్రాండ్ రిలీజ్ సిద్ధమైంది. విజయ్ సేతుపతిలోని విలక్షణతను చాటిన ఈ సినిమా తమిళ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి ఈ సినిమాలో స్పెషల్ లేడీ క్యారెక్టర్ రోల్‌లో నటించారు. ఆయన చేసిన పాత్రకుగానూ ఎన్నో అవార్డ్స్ అందుకున్నారు. ఫహద్ ఫాసిల్, సమంత, రమ్యకృష్ణ పాత్రలు ఈ సినిమాకు మరో ప్రత్యేక ఆకర్షణ. యువన్ శంకర్ రాజా మ్యూజిక్ అందించారు. నాలుగు విభిన్న కథలను జోడించి చిత్రీకరించిన ఈ చిత్రం ఎన్నో అవార్డులను, క్రిటిక్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ అందుకుంది. తమిళంలో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన సూపర్ డీలక్స్ సినిమా ఇప్పుడు తెలుగులోనూ ఘన విజయం సాధిస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. ఆగస్ట్ 9న టాలీవుడ్‌లో పలు సినిమాలు రిలీజ్‌కు ఉన్నప్పటికీ.. 400కి పైగా థియేటర్లలో ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com